RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 12, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 13 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-







## రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్

## అధికారం ఎవరికీ శాశ్వతం కాదు

- అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారు
- ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెర
- అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలకు అండగా ఉంటాం
- కాంగ్రెస్‌కు వత్తాసు పలికే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు




హైదరాబాద్: తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్... ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నప్పటికీ, అక్రమంగా చైర్మన్ పదవులను దక్కించుకోవాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు సాగలేదని అన్నారు. ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఫార్మా సిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అదే భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క, సీతక్క వంటి నేతలు పాదయాత్రలు చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అదనంగా మరో 16,000 ఎకరాలను సేకరించాలని చూడటం వెనుక రేవంత్ రెడ్డి సోదరులు,

## 'దీదీ'కి మైండ్ బ్లాంక్.. బెంగాల్ బరిలో బీజేపీ బ్రహ్మాస్త్రం




కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమరంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచార హోరును మరింతగా పెంచింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా విడుదల చేసిన 'సంకల్ప్ పత్ర' (మేనిఫెస్టో)ను తృణమూల్ కాంగ్రెస్ ఓటు బ్యాంకుకు గండికొట్టేలా రూపొందించారు. ముఖ్యంగా మహిళలు, యువతను ఆకర్షించడంతో పాటు, బెంగాలీ సంస్కృతిని కాపాడేలా బీజేపీ చేసిన హామీలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా

## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ: జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు




## టీడీపీ కార్యాలయంలో శిక్షణా తరగతులు... క్రమం తప్పకుండా హాజరవుతున్న చంద్రబాబు

- చంద్రబాబు పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియకు శ్రీకారం
- గతంలో కంటే టీడీపీ ఓటు బ్యాంకు పెరగాలి,"
- కార్యకర్తల ఆర్థిక బలోపేతంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సీఎం తెలిపారు
- ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి
- 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' కార్యక్రమం చేపడతాం" అని హామీ




అమరావతి: ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, వారిలో నూతనోత్సాహం నింపుతున్నారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ఆయన క్రమం తప్పకుండా హాజరవుతూ పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అదే సమయంలో, పార్టీ శ్రేణులకు భవిష్యత్ కార్యాచరణపై స్పష్టత ఇస్తున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల ఆర్థిక స్వావలంబన కోసం 'ఈ3' (ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన ప్రకటించారు. పార్టీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణా శిబిరాల్లో చంద్రబాబు చాలా చురుగ్గా పాల్గొంటున్నారు. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కలిసి కాఫీ తాగుతూ, వారితో నేరుగా సంభాషిస్తున్నారు. ఈ సందర్భంగా రాజకీయ, పరిపాలన అంశాలపై తన సుదీర్ఘ అనుభవాన్ని పంచుకుంటున్నారు. గతానుభవాలు, ప్రస్తుత ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరుపై కార్యకర్తల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "క్లీన్ అండ్ గ్రీన్, క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్న మనం, క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం.

## అమరావతి ఖర్చు అసలు లెక్క ఇదీ..!!




### మాజీ సీఎం జగన్ తీసుకొచ్చిన మావీగన్ ప్రతిపాదన పైన రాజకీయంగా విమర్శలు

### రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్ట్‌పై వైసీపీ తప్పుడు ప్రచారం

### మే నెలాఖరు నాటికి 90 శాతం ప్రభుత్వ భవనాలు సిద్ధమవుతాయని వెల్లడి

అమరావతి: అమరావతి కేంద్రంగా కీలక చర్చ సాగుతోంది. అమరావతికి చట్ట బద్దత కల్పిస్తూ పార్లమెంట్ లో ఆమోదించారు. దీంతో, అమరావతి కేంద్రంగా నిర్మాణాలు.. పెట్టబడులు వేగం పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్ తీసుకొచ్చిన మావీగన్ ప్రతిపాదన పైన రాజకీయంగా విమర్శలు వస్తున్నాయి. అమరావతి ఖర్చు పైనా కొత్త చర్చ మొదలైంది. దీంతో, మంత్రి నారాయణ అమరావతిలో చేస్తున్న ఖర్చు గురించి స్పష్టత ఇచ్చారు. అమరావతిలో నిర్మాణాలు.. ఖర్చు గురించి మంత్రి నారాయణ కీలక అంశాలను ప్రస్తావించారు. రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్ట్‌పై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అమరావతిలో పనులు వేగంతో మూడు షిఫ్టుల్లో జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అధికారుల భవనాలు మే నెలాఖరుకు పూర్తవుతాయని చెప్పారు. మే నెలాఖరు నాటికి 90 శాతం ప్రభుత్వ భవనాలు సిద్ధమవుతాయని వెల్లడించారు.

## మీడియా రంగంలోకి విజయసాయిరెడ్డి..




అమరావతి: రాజకీయ రణక్షేత్రంలో పదునైన వ్యూహాలతో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేసిన చాణక్యుడు.. ఇప్పుడు తన రూటు మార్చారు. మైకు పట్టుకుని విమర్శలు చేయడం కాదు... ఏకంగా మైకులనే శాసించే మీడియా సామ్రాజ్యాన్ని నిర్మించేందుకు విజయసాయిరెడ్డి సిద్ధమయ్యారు. 'నమస్కారం... వార్తలు చదువుతోంది మీ విజయసాయిరెడ్డి' అని ఆయన నేరుగా అనకపోయినా.. తెలుగు మీడియా తెరపై సరికొత్త సంచలనానికి ఆయన తెరలేపారు.

## బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత

- బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె,
- గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించింది
- కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్
- ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చ




హైదరాబాద్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ మహిళలకు ఉప కోటా సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పూలే జయంతి వేడుకల సందర్భంగా

## భోగాపురం పోర్టుకు ముహూర్తం ఫిక్స్..




అమరావతి: ఉత్తరాంధ్రలోని భోగాపురం విమానాశ్రయ నిర్మాణం దాదాపు పూర్తి కావొచ్చింది. ఇంకా కేవలం రెండు శాతమే పనులు మిగిలి ఉండటంతో ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. పెండింగ్ పనులు మరో నెల రోజుల్లో పూర్తి చేసి జులైలో ప్రధాని మోదీ చేతుల మీదుగా విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు ప్రకటించారు. జూలై 5న ప్రధాని పర్యటన ఉంటుందని, ఆ రోజే భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభిస్తారని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణం కొలిక్కి రావడంతో ప్రారంభోత్సవంపై ప్రభుత్వం సన్నాహాలు మొదలుపెట్టింది.

## పశ్చిమ బెంగాల్‌లో వచ్చే మార్పు ఇదే: ప్రధాని మోదీ



- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు
- పశ్చిమ బెంగాల్‌లో మార్పును తీసుకురావడంలో విఫలమైంది

2

## 'తెలంగాణలో రేవంత్ పని అయిపోయింది'




### రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీపై సమరశంఖం పూరిస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు

### తెలంగాణలో తదుపరి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేని జీవన్‌రెడ్డి ధీమా

### ' తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలమైంది.

### ఈనెల ఏప్రిల్ 20వ తేదీన కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకుంటా.

జగిత్యాల: సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డిలపై కాంగ్రెస్ మాజీ నేత జీవన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఇక రేవంత్ పని అయిపోయిందంటూ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణలో తదుపరి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేని

## 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...




ఢిల్లీ: ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారత్ ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడును ఎదుర్కొనేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని సమకూర్చుకోవడంపై అమిత ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల

## 200కు పైగా సీట్లు గెలుచుకుంటాం.. సీఎం స్టాలిన్




చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. అన్నాడీఎంకే ఎలాంటి సిద్ధాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారిందని అన్నారు. తమ ఐదేళ్ల ద్రవిడియన్ తరహా పాలనలో లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని,

## మహమ్మద్ సమీయుద్దీన్ రిసెప్షన్ కు హాజరైన = షేక్ హాజీ బాబా



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 12:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు పోరండ్ల గ్రామ ముస్లిం సొసైటీ అధ్యక్షులు మొహమ్మద్ శంషొద్దీన్ కుమారుడు మహమ్మద్ సమీయుద్దీన్ రిసెప్షన్ ఫంక్షన్ లో హాజరైన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా మరియు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులు వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ సమీర్. నాగారం గ్రామ పంచాయతీ సభ్యులు మొహమ్మద్ షాబుద్దీన్ ఖాన్. మహమ్మద్ నయుం ఖాన్. నాగారం గ్రామ పెద్దలు మహమ్మద్ సలీం ఖాన్. యువ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ నవాజ్. తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

## కస్తూరి వారి వివాహానికి హాజరైన కాకి ఈశ్వర్ ముదిరాజ్

**తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 12:) రంగారెడ్డి జిల్లా పూప్పల్ గూడ గ్రామానికి చెందిన కస్తూరి యాదయ్య కుమారుడు కస్తూరి శ్రవణ్ కుమార్ విడ్స్ సాయిలత వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్. మహేశ్వరం మండల ముదిరాజ్ సంఘం నాయకులు కాకి రామచంద్రయ్య ముదిరాజ్. కాకి సత్యనారాయణ ముదిరాజ్. కాకి కుమార్ ముదిరాజ్. గదగుడి జంగయ్య ముదిరాజ్. కాకి నాగేష్ ముదిరాజ్. కటికల మైసయ్య ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శిగా షేక్ హాజీ బాబా



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్12:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మరియు మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్ మాట్లాడుతూ మహేశ్వరం గ్రామానికి చెందిన షేక్ హాజీ బాబా ను మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో హాజీ బాబా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ప్రధాన కార్యదర్శిగా పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ నా యొక్క బాధ్యతలు శాయశక్తుల నీతి నిజాయితీతో నిర్వహిస్తానని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బూర్గుల నవీన్ కుమార్, అమీర్పేట యాదగిరి ముదిరాజ్

**అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూరుల నవీన్ కుమార్, హనుమాన్ దేవాలయ చైర్మన్ అమీర్పేట యాదగిరి ముదిరాజ్**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామానికి చెందిన వీసులవత్ లక్ష్మీ రవి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగిందన్నారు బూర్గుల నవీన్ కుమార్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మరియు అమిర్ పేట యాదగిరి ముదిరాజ్ హనుమాన్ టెంపుల్ చేర్మెన్ లు మాట్లాడుతూ.. దాంపత్య జీవితం నిండు నూరేళ్లు కొనసాగాలని ఆయురారోగ్యాలతో భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## ఇంటర్ ఫలితాల్లో రెజొనెన్స్ విజయభేరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆదివారం రోజున ప్రకటించిన జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు నిలిచారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. ఈ సంధర్భంగా రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె. శ్రీధర్రావు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించడానికి పఠిష్టమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధనానుభవం కలిగిన మేనేజ్మెంట్ ఈ విజయానికి కారణమని తెలియజేసారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని ఈ సంధర్భంగా అభినందించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం యం.పి.సి. విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు జె.సాహితి 467/470, షేక్. మదార్ సాహెబ్ 467/470, షేక్. నుజాహత్ ఆయేషా 467/470, వి. తేజశ్రీ 467/470, షేక్. జవేదానజీరా బేగం 466/470, 466/470, 466/470, 2.2 466/470, 3. 466/470, 20. 8 2 సిహెచ్. గణేష్ 466/470, అరూబా జైనాబ్ 466/470, 460కి పైగా 98 మంది విద్యార్థులు. 400 పైగామార్కులు సాధించిన విద్యార్థులు 419 మంది పైగా ఉండటం విశేషం.ఇంటర్ ప్రథమ సంవత్సరం బై.పి.సి. విభాగంలో షేక్. ఉమ్మె సాల్మ 437/440, వి. జోషిక 437/440, 2. 8 436/440, 2, 436/440, 3.45 434/440, 4. 432/440, 2. 431/440, 3. 0 430/440, 2. 430/440, 2 430/440. 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 36 మంది.ఇంటర్ ద్వితీయ సంవత్సరం యం.పి.సి. విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు ఎం.మన్విత 8 994/1000, 2. 992/1000, 992/1000, 4. 5 990/1000,2.2 990/1000,ఎ.వర్షిణి 990/1000, వీరితో పాటు 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 196 మంది పైగా ఉండటం విశేషం.ఇంటర్ ద్వితీయ సంవత్సరం బై.పి.సి. విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు షేక్. తరున్నం 25 989/1000,3. 988/1000, 2. 977/1000, 2. 977/1000,3.2 972/1000, 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 29 మంది.ఇంతటి మంచి ఫలితాలు సాధించడానికి చక్కటి ప్రణాళికాబద్ధమైన బోధన వలన మాత్రమే ఇది సాధ్యమైనదని, జాతీయ మరియు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలలో సైతం అద్భుతమైన ఫలితాలని సాధిస్తూ ఒక విలక్షణమైన విద్యాక్షేత్రంగా వెలుగొందుతూ తన ప్రతిభను చాటుకుంటుందని, రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్రకుమార్, కె.శ్రీధర్రావులు తెలిపారు. ఈ సంధర్భంగా అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ ఆర్. వి. నాగేంద్రకుమార్ , కె. శ్రీధర్రావు , ప్రిన్సిపాల్స్ వి. సతీష్, భాస్కర్రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆరోగ్య వారోత్సవాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య.**

**డీఎం, హెచ్ ఓ తుకారాం రాథోడ్.**

**అలవాటుగా మారే మందుల దుర్వినియోగంపై సమగ్ర అవగాహన సదస్సు ర్యాలీ.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12, (నేటి శుభోదయ),తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో అలవాటుగా మారే మందుల దుర్వినియోగం పై సమగ్ర అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు.మందుల నాణ్యత, లభ్యత నిబంధనల అమలును నిర్ధారించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులు ఈ క్రింది అంశాలపై వివరణాత్మక సమాచారాన్ని అందించారు: అలవాటుగా మారే మందుల దుర్వినియోగం వాటి వల్ల కలిగే దుష్ప్రభావాల పై అవగాహన. యాంటీబయాటిక్స్ దుర్వినియోగం యాంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ (సూక్ష్మజీవుల నిరోధకత)షెడ్యూల్ హెచ్ 2 మందుల కోసం క్యూఆర్ కోడ్ వెరిఫికేషన్ను ప్రోత్సహించడం. క్యు ఆర్ కోడ్ ఆధారంగా మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను (సైడ్ ఎఫెక్ట్) రిపోర్ట్ చేయడం.లైసెన్స్ పొందిన ఫార్మసీల ఆన్లైన్ వెరిఫికేషన్. నకిలీ మందులకు సంబంధించి ఫిర్యాదుల కోసం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ హెల్ప్లైన్ (1800-599-6969) వినియోగం.ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల విద్యార్థులు, ఫార్మసిస్టులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు కలిపి సుమారు 150 మంది పాల్గొన్నారు. అవగాహన యాత్రలో భాగంగా ముందుగా ర్యాలీ నిర్వహించి, అనంతరం కూలీ లైన్ లోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ భవన్లో సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్, ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు వాడకూడదని, యాంటీబయాటిక్స్ను దుర్వినియోగం చేయకూడదని మందులను బాధ్యతాయుతంగా వాడాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య డీఎం & హెచ్ ఓ తుకారాం రాథోడ్ హాజరయ్యారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో విద్యార్థులు ఆరోగ్య రంగ భాగస్వాముల పాత్ర ఎంత కీలకమో వారు వివరించారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థుల కోసం వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించగా, విజేతలకు ప్రోహిబీషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి. విజయ్ రామ్ కుమార్, , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఈగల్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.జిల్లా కెమిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు తిరుపతి రెడ్డి, అధ్యక్షులు), రవి కార్యదర్శి లక్ష్మణచారి (కోశాధికారి) అసోసియేషన్ సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు. ఖమ్మం సర్కిల్ అసిస్టెంట్ డైరెక్టర్ అరవింద్ కుమార్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో తాము కట్టుబడి ఉన్నామని, అలవాటుగా మారే మందుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు మందుల సరైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు తెలిపారు.




## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గురుకుల విద్యార్థినులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆదివారం విడుదలైన 2025-2026 విద్యా సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలయందు ఖమ్మం రాపర్తి నగర్ నందు గల తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఖమ్మం గర్ల్స్ వన్ విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఫలితాలను సాధించారు .ఎంపీసీ గ్రూపునందు1000 మార్కులకు గాను ఎస్ కే సన్నీ, ఫర్జిన్ ఫిర్దోజ్ 985 మార్కులతో,బైపీసీలో కుసుమ 974, గ్రీష్మ 973 మార్కులతో మరియు ప్రథమ సంవత్సరం ఎం పి సి నందు 470 కు గాను రూప , రఫీక 466 మార్కులు, బైపీసీ నందు 440 మార్కుల గాను అఫ్రోజ్ సన 435 , వర్షిత 424 ,కీర్తి ,ఆఫ్రిన్ 423 మార్కులతో స్టేట్ ర్యాంకులతో పాటుగా రెండవ సంవత్సరంలో 27 మంది విద్యార్థినులు 900 పైగా మార్కులతో మొదటి సంవత్సరంలో 43 మంది విద్యార్థినులు 400 పైగా మార్కులతో విజయ కేతనం ఎగురవేశారని కళాశాల ప్రిన్సిపాల్ చుండు అఖిల తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకుల విద్యాసంస్థలలో చదువుతున్న తమ విద్యార్థినులు రాష్ట్రస్థాయిలోఅత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ఖమ్మం ఆర్ ఎల్ సి ఎం జే అరుణ కుమారి , కళాశాల ప్రిన్సిపాల్ చుండు అఖిల, అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది అభినందించారు.

## బండికి రేడియం స్టిక్కర్ ఉంటేనే ఫిట్నెస్ సర్టిఫికెట్

**- రాత్రివేళ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం నిర్ణయం**

**- అదనపు భారమని వాహనాల యజమానుల ఆవేదన**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: వాహనాలకు రేడియం స్టిక్కర్ తప్పనిసరి నిబంధన అమలు విషయంలో రవాణా శాఖ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. రాత్రిపూట ప్రధాన రహదారుల పక్కన వెహికల్స్ ను ఇష్టారీతిన నిలపడంతో ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. యాక్సిడెంట్లను తగ్గించేందుకు ప్రతి వాహనానికి రిఫ్లెక్టెడ్ స్టిక్కర్ ను తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.ఈ నిబంధనను విధిగా అమలు చేసేందుకు అధికారులు వెహికల్ ఫిట్ నెస్ సర్టిఫికెట్ కు రేడియం స్టిక్కర్ ను లింక్ చేశారు. ఇకపై ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలంటే క్యూ ఆర్ కోడ్ ఉన్న రేడియం స్టిక్కర్ లను వాహనానికి నాలుగు వైపుల వేసుకోవాల్సిందేనని అధికారులు తెలిపారు. రవాణా శాఖ జారీ చేసే రేడియం స్టిక్కర్ ను వాహనానికి అతికించి క్యూ ఆర్ కోడ్ ను ఆన్లైన్ లో అప్ డేట్ చేయాల్సి ఉంటుంది.అలా చేస్తేనే ఆన్లైన్ లో ఫిట్ నెస్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు రవాణా శాఖ లాగిన్ ఓపెన్ అవుతోంది. అయితే, ఈ రూల్ భారీ వాహన యజమానులకు ఇబ్బందిగా మారింది. ఏడాదికోసారి వాహన ఫిట్నెస్ చేయించుకోవాల్సి ఉంటుందని, దీంతో ఏటా రేడియం స్టిక్కర్ లను అంటించడం అంటే ఆర్థికంగా తమకు ఇబ్బందులు తప్పవని యజమానులు ఆరోపిస్తున్నారు. రేడియం స్టిక్కర్ కోసం రూ. 3500 వరకు చెల్లించాల్సి ఉంటుంది.వీటిని సరఫరా చేసే సంస్థలు రూ.5 వేల వరకు వాహన యజమానులకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రేడియం స్టిక్కర్ల పేరుతో తమను దోపిడీ చేస్తున్నారని, నిబంధనలను మార్చాల్సిందేనని అంటున్నారు. ఇటు ప్రతి మూడు నెలలకోసారి రోడ్డు ట్యాక్స్ చెల్లిస్తూ ఏడాదికోసారి ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ కోసం ఆర్టీఏ ఆఫీసుకు వెళ్లిన ప్రతిసారి రిఫ్లెక్టెడ్ స్టిక్కర్ లను కొనుగోలు చేయడం తమను ఆర్థికంగా దివాళా తీయిస్తుందని వాహనాల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటర్ ఫలితాలలో స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజి విద్యార్థుల సంచలన ఫలితాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో విజయ పరంపరను కొనసాగిస్తూ అత్యద్భుత ప్రతిభను కనబరిచి అత్యధిక మార్కులతో విజయ ధుందుబి మ్రోగించారు.ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ కళాశాలలో సీట్ల సాధనే లక్ష్యంగా స్థాపించిన స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ నందు ఇంటర్ జూనియర్ ఫలితాలలో విద్యార్థులు బి. ప్రతిభ (467/470), పి. శ్రావ్య (467/470), పి.యల్. శరత్ చంద్ర (467/470), జి.గణేష్ (467/470), కె.గాయత్రి తన్విష (466/470), డి. అఖిల్ (466/470), సి.హెచ్. హాసిని (466/470), జి.ధనుష్ కుమార్ (466/470), జి. అనీష్ రెడ్డి (466/470), షేక్ మహమ్మద్ ఆసిన్ (466/470), బి. విశాలాక్షి (466/470) మార్కులు సాధించి 460 పైగా 36, 450 పైగా 57 మరియు 400 పైగా 93 విద్యార్థులు తిరుగులేని ఫలితాలతో విజయధుంధుభి మ్రోగించారు. సీ ని య ర్ ఇంటర్ ఫలితాలలో వై.అక్షిత (992/1000), ఎ.భానుతేజ (989/1000), సి.హెచ్.వి.సాయి పవన్ (989/1000), సి.హెచ్.గాయత్రి (987/1000), సి.హెచ్. హిమజ (986/1000) మార్కులు సాధించి విజయానికి చిరునామాగా నిలిచిన స్టెమ్స్పార్క్ విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృదం అభినందించి ఆశీర్వదించింది. ఈ అభినందన కార్యక్రమములో కళాశాల డైరెక్టర్ కొండా శ్రీధర్రావు మాట్లాడుతూ "పోటీ పరీక్షలలో విజయమే లక్ష్యంగా" కళాశాలను స్థాపించి సామాన్య విద్యార్థులతో కూడా అసామాన్య ఫలితాలను సాధించగలిగేలా కృషి చేస్తున్నామని, వారికి భవిష్యత్తులో జరగబోయే మెయిన్స్, అడ్వాన్స్, యం.సెట్. వంటి పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరచి, ఐ.ఐ.టి., యన్.ఐ.టి. సీట్లను సాధించి తల్లిదండ్రుల ఆశయాలను సాధించడానికి స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన చేస్తుందని తెలియజేస్తూ అత్యుత్తమ మార్కులు సాధించి అది ఉత్తీర్ణులైన విద్యార్థులందరికి అభినందనలు తెలియజేసారు. పాఠశాల డైరెక్టర్ కొండా కష్ణవేణి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచిన స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ విద్యార్థులను అభినందించి ఉత్తమ ఫలితాలతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివద్దే ధ్యేయంగా నూతన ఆవిష్కరణలకు ముఖద్వారంగా ఉంటూ విద్యార్థులలో మంచి క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందిస్తుందని తెలియజేసారు. ఈ ర్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గోని విద్యార్థిని, విద్యార్థులను అభినందిచారు.

## సుప్రసిద్ధ గాయకురాలు ఆశాభోంస్లే మృతి పట్ల సంతాపం తెలిపిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



న్యూఢిల్లీ, హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: సుప్రసిద్ధ గాయకురాలు,పద్మ విభూషణ్ ఆశాభోంస్లే మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం ప్రకటించారు.c ఆమె తన మధురమైన గాత్రంతో,పాడిన పాటలతో లక్షలాదిమంది అభిమానులను సంపాదించుకున్నారని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. తెలుగు సినిమాలలో కూడా ఆమె పాడిన గీతాలు అందరి హృదయాలలో చిరస్థాయిగా మిగిలి ఉంటాయన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులకు ఎంపీ వద్దిరాజు తన సానుభూతి తెలిపారు.

## బండారి నిహారిక ఓణీల వేడుకలో పాల్గొన్న

**తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీను**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ వాస్తవ్యులు బండారి వీరభద్రం, ఇందు లోకుమార్తె నిహారిక ఓణీల వేడుకలో తెలంగాణ ఉద్యమకారులు దాసరి శ్రీను పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను మాట్లాడుతూ నిహారిక భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దాసరి శ్రీను చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ డాక్టర్ బండారి వీరబాబు, నామవరపు నాగేశ్వరరావు డైరెక్టర్ మైన్స్ అండ్ లేబర్ ఎంప్లాయిమెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, జిల్లా శంకర్ ఎలక్ట్రికల్ ఏఈ, అడపాల అశోక్ కానిస్టేబుల్, ఖమ్మం పాత్రికేయులు పాగ యోనా, నామవరపు కోటేశ్వరరావు, గుద్దటి బాబు, వెంకయ్య, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## నా గొంతు శృతిలోనా, గానాల జడివానా

**అలరించిన ప్రసన్న ఈవెంట్స్ స్వరవల్లరి**




ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: పాత,కొత్త పాటల సమాహారంగా సాగిన సినీ గీతాలు సంగీత ప్రియులను ఆద్యంతం ఆకట్టుకొంది. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో లక్ష్మీ ప్రసన్న కల్చరల్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నా గొంతు శృతిలోనా, శీర్షికన సంస్థ వ్యవస్థాపకురాలు లక్ష్మీప్రసన్న సినీ సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. గాయకులు ఎం. నాగభూషణం, లక్ష్మీనారాయణ, ఖాశీం ,గణపతిరాజు, జనార్ధన్,లక్ష్మణ్, మాలతి నాయుడు, ప్రసన్న, దేవమణి, శకుంతల, కళ్యాణి, కృష్ణశబరి తదితరులు ఆలపించిన యుగళ గీతాలు అలరించాయి.

గాయకులు పాడిన పాత పాటలు రసిక శ్రోతలను ఆకట్టుకోగా కొత్త పాటలు ప్రేక్షకుల్ని హుషారెక్కించాయి.

### చమటోడ్చిన ప్రసన్న



సొంతగా తన పేరుతో బ్యానర్ ఏర్పాటు చేసి తొలి కార్యక్రమాన్ని ఖమ్మంలో నిర్వహిస్తోన్న లక్ష్మీప్రసన్న ఈ ఈవెంట్ విజయంకోసం చాలా శ్రమించారు. నెల రోజులపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి కళాకారుడిని,కళా సంస్థల బాధ్యుల్ని వ్యక్తిగతంగా కలిసి సహకారం అందించాలని కోరారు.ఇంటింటికీ వెళ్లి ఆశీర్వదించమని అభ్యర్థించారు. కొత్తగూడెంలో




నివాసముంటూ ఖమ్మం ఈవెంట్ కి కావలసిన ఏర్పాట్లన్నీ స్వయంగా పర్యవేక్షించారు. స్థానికంగా గాయకులు ఎం.నాగభూషణం, తుంగా వెంకటేశ్వర్లు తదితరులు మద్ధతు సంపూర్ణంగా లభించడంతో సునాయాసంగా కార్యక్రమాన్ని నిర్వహించగలిగారు.ప్రసన్న కృషి స్ఫూర్తిదాయకమని పలువురు అభినందించారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# సేవా చేయడమే అంటేనే మనస్సునకు తృప్తి

– మనస్సులోని మాటను వెలిబుచ్చిన అన్నం శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని అన్నం సేవా ఫౌండేషన్ అనాధ శరణాలయంలో 200 మంది ఏ దిక్కుముక్కు లేని కళ్ళులేని కాళ్లు లేని మాటలు రాని మతి స్థిమితం లేని వయోభారంతో మంచానికి పరిమితమైన వారందరికీ సేవ చేయడమే అంటేనే తన మనస్సుకు తృప్తి ఉంటుంది అని అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఖమ్మం జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ కుమారుడు పగడాల భరత్ కుమార్ రెండవ వర్ధంతి సందర్భంగా అనాధలకు ఆదివారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆశ్రమంలో ఆశ్రమం పొందుతున్న అనాధలు అందర్నీ పలకరించి ఆశ్రమం మొత్తాన్ని కలియతిరిగి వంటగదితో సహా చూసి వారి యొక్క అభిమానాన్ని చాటుకున్నారు. ఆశ్రమ వాసులు కి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం పొందుతున్నారని అడిగి తెలుసుకుని ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం లేదని తెలుసుకున్న వీరు ప్రభుత్వం తరఫున ఈ యొక్క అనాధలకి అన్ని పథకాలు అందే విధంగా ప్రభుత్వానికి కోరతామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి ఎస్ కే జానిమియా, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగం హే మంత రావు మాట్లాడుతూ పగడాల భరత్ కుమార్ కి నివాళులర్పించి వారి ఆత్మ శాంతించాలని కోరారు. ఈ సందర్భంగా అన్నం ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావు సేవలను అభినందించి ఈ యొక్క అన్నం ఫౌండేషన్ లో ఉన్న ఏ దిక్కులేని 250 మందికి సిపిఐ పార్టీ తరఫున పూర్తి అండగా ఉండి ప్రభుత్వం పథకాలు వీళ్ళకి అందేలా ప్రభుత్వంతో మాట్లాడి చేపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.




# ఇంటర్ ఫలితాల్లో ఆర్జేసి విద్యార్థుల ప్రభంజనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంటర్మీడియట్ బోర్డు ఆదివారం విడుదల చేసిన ఫలితాల్లో ఖమ్మం ఆర్.జె.సి.విద్యార్థులు వారి సత్తా చాటి ప్రభంజనం సృష్టించారు. బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎస్.భానుమతి 975/1000 మార్కులు సాధించగా బైపీసీ మొదటి సంవత్సరం,సీ ఈ సి మొదటి సంవత్సరం విద్యార్థులు సి హెచ్ త్రిష, సి హెచ్ సాహితి లు 414/440, ఎస్.ఆకాష్ 448/500మార్కులు, సి ఈ సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కె.రమ్య900/1000 మార్కులు సాధించారు.కాగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభినందించి శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచే లా తమ అధ్యాపక బృందం శిక్షణ ను ఇస్తుందని తెలిపారు.

సాదారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించటం తమ ప్రత్యేకత అని తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధించిన తమ విద్యార్థులు భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీపతి,ఇన్చార్జి టి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మధు కాలేజీ విద్యార్థుల విజయకేతనశీ



వైరా, నేటి శుభోదయ ::: 2026 విద్యా సంవత్సరంలో ఇంటర్ పరీక్షలలో మా కాలేజీ నుండి మంచి మార్కులు సాధించిన విద్యార్థులు క్రింది విధంగా ఉన్నారు.ఎంపీసీ – : బి. సంతన్ కుమార్ 980 బైపీసీ – : కె. ప్రసన్న 918 సీఈసీ – : వి. మనసా 926 ఎంపీసీ – : చిన్నీ విజయ లక్ష్మి మౌనిక 466ఎంపీసీ – : ఎస్.కె. ఆశిక్ తేజ్ 458ఎంపీసీ – : ఎం. నాగ యశస్విని 456బైపీసీ – : ఎస్.కె. గజని మహమ్మద్ 419సీఈసీ – : కె. శ్రీ లక్ష్మి 476సీఈసీ – : ఎస్. నందిని 471 సీఈసీ – : బి. జ్ఞానద ఈ విద్యార్థుల కృషికి అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాము.

సెక్రటరీ మల్లెంపాటి వీరభద్రరావు కరెస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్ ట్రెజరర్ నర్మద మరియు ప్రసాద్ రావు ప్రిన్సిపాల్ ఎన్. రాంబాబు చారి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.




# ఇంటర్ ఫలితాలలో టాగూర్ విద్యార్థుల విజయకేతనం



వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఆదివారం విడుదల చేసిన ఫలితాలలో ఎస్సార్ క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు వివిధ గ్రూపులలో అత్యధిక మార్కులు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

మొదటి ఎంపీసీ విభాగంలో ఎస్కే సోహెల్ 470 మార్కులకు గాను 438 మార్కులు జాస్మిన్ 431 మార్కులు, వై దివ్య 4 19 మార్కులు, కామర్స్ విభాగంలో భాను తేజస్విని 394 మార్కులు వేముల అజయ్ 391 మార్కులు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్ కే రుబీనా 960 మార్కులు ఎస్ రామకోటరెడ్డి 899 మార్కులు సాధించారని, బైపీసీ విభాగంలో పి తేజశ్రీ 891 మార్కులు సాధించారని కామర్స్ విభాగంలో ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ఎస్కే అప్సాన 824 మార్కులు సాధించారని, గ్రామీణ ప్రాంత విద్యార్థుల అయినప్పటికీ రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు లింగారావు, వేణు, చైతన్య, మజీద్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్య భవిష్యత్తుకు రక్షణ కవచం

**– హెచ్.పి.వి. వ్యాక్సినేషన్‌లో ఖమ్మం అగ్రగామి**

**– హెచ్.పి.వి. టీకా తీసుకొని గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేద్దాం**

**– సర్వికల్ క్యాన్సర్ నివారణ వాక్సినేషన్ లో ఖమ్మం ముందంజ ప్రజారోగ్య రంగంలో మైలురాయి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహిళల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే వ్యాధుల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి కారణంగా ప్రతి సంవత్సరం అనేక కుటుంబాలు బాధను అనుభవిస్తున్నాయి. హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించడం ద్వారా ఈ ప్రమాదాన్ని ముందుగానే తగ్గించే దిశగా ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమం ప్రజారోగ్య రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. బాలికల ఆరోగ్య రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోంది.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమర్థ నాయకత్వం, నిరంతర పర్యవేక్షణతో ఖమ్మం జిల్లాలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రతి అర్హత కలిగిన బాలికను గుర్తించి, వారికి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం, ప్రతి దశలో పర్యవేక్షణ జరగడం వల్ల కార్యక్రమం విజయవంతమైంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే “జిల్లా ఫస్ట్”గా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఏప్రిల్ 10 నాటి నివేదిక ప్రకారం జిల్లాలో ఇప్పటి వరకు 3,040 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం ద్వారా లక్ష్య సాధన దిశగా దృఢంగా అడుగులుపడుతున్నాయి. ఒకే రోజులో 33 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం కూడా ఆరోగ్య శాఖ సిబ్బంది కృషిని ప్రతిబింబిస్తోంది. ప్రతి బాలిక ఆరోగ్య భద్రత కోసం పనిచేసిన సమిష్టి కృషి. హెచ్.పి.వి. వైరస్ వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మాత్రమే కాకుండా మరికొన్ని ప్రమాదకర క్యాన్సర్లు కూడా తగ్గుతాయి. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను మాత్రమే కాకుండా అనల్, వజైనల్, గొంతు క్యాన్సర్ వంటి సుమారు ఆరు రకాల క్యాన్సర్లు నుంచి రక్షణ పొందవచ్చు. చిన్న వయస్సు (14-15 ఏళ్లలో)లోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల శరీరంలో బలమైన యాంటీబాడీలు ఏర్పడి దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి లభిస్తుంది. దీని వల్ల భవిష్యత్‌లో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య శాఖ సమర్థవంతంగా పని చేసింది. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకున్న నేపథ్యంలో, ఇది పూర్తిగా సురక్షితమైనదని వైద్యపరంగా నిరూపితమైంది. ఈ విశ్వాసాన్ని ప్రజల్లో పెంపొందించడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ప్రారంభంలో ఉన్న సందేహాలను తొలగిస్తూ తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫలితంగా తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ బాలికలకు వ్యాక్సిన్ వేయించేందుకు ఆసక్తి చూపించారు. ఈ విశ్వాసమే ఈ కార్యక్రమ విజయానికి బలమైన పునాది అయింది. వ్యాక్సినేషన్ ప్రక్రియలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది. వ్యాక్సిన్ తీసుకునే ముందు భోజనం చేయడం తప్పనిసరి చేయడం, తల్లిదండ్రుల సమక్షంలోనే వ్యాక్సిన్ ఇవ్వడం వంటి నియమాలను ఖచ్చితంగా అమలు చేస్తున్నారు. అలాగే అర్హత ప్రమాణాలను స్పష్టంగా తెలియజేసి, అనర్హులకు వ్యాక్సిన్ ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ విధమైన కట్టుదిట్టమైన నియమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి. ఈ వ్యాక్సిన్ పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉండటం ఒక ముఖ్యమైన అంశం. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లలో, 24 గంటల వైద్య కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బాలికలు కూడా ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఈ సేవలను పొందగలుగుతున్నారు. ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా సమాజ ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కువ మంది వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ భారాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు రక్షణ కల్పించడం సాధ్యమవుతోంది. ఖమ్మం జిల్లా ఈ దిశగా తీసుకున్న చర్యలు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.“నివారణ చికిత్స కంటే మిన్న” అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ ఖమ్మం జిల్లా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. బాలికల ఆరోగ్య భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ప్రతి కుటుంబానికి నమ్మకాన్ని, భరోసాను అందిస్తోంది. తల్లిదండ్రులు తమ ఆడబిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# మేడ్చల్ గడ్డపై నూతన రాజకీయ శకం.. కందుకూరులో కదం తొక్కిన ‘పోరు గర్జన‘ బైక్ ర్యాలీ

**కవితక్క ప్రకటించబోయే నూతన పార్టీకి జన నీరాజనం.**

**ప్రశ్నించు.. పోరాడు.. పరిష్కరించు అనే నినాదమే ఊపిరిగా ముందుకు..**

**ఏప్రిల్ 25న మేడ్చల్ ఆవిర్భావ సభకు తరలిరావాలని కప్పాటి పాండురంగా రెడ్డి పిలుపు.**






( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాజకీయాల్లో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. తెలంగాణ ఆడబిడ్డ, ఉద్యమ కెరటం, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఈనెల 25వ తేదీన మేడ్చల్ వేదికగా ప్రకటించబోయే నూతన రాజకీయ ప్రస్థానానికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహం ఉరకలెత్తుతోంది. ఈ క్రమంలో మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండల కేంద్రంలో ఆదివారం నాడు తెలంగాణ జాగృతి ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయకంటి జగన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ‘పోరు గర్జన‘ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అర్చన సేనాధిపతి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా, మేడ్చల్ జిల్లా నాయకులు రామిడి వెంకట్ రెడ్డి, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి, కె. శివశంకర్ తదితరులు జెండా ఊపి ఈ భారీ ర్యాలీని ప్రారంభించారు. మోటార్ సైకిళ్లతో వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన కార్యకర్తలు కందుకూరు మండల కేంద్రం మరియు గామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ:“తెలంగాణ సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో కవితక్క పాత్ర చిరస్మరణీయం. తెలంగాణ జాగృతి ద్వారా గత 20 ఏళ్లుగా సంస్కృతిని, ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఆమె, నేడు అన్ని వర్గాల సాధికారత కోసం మరో పోరాటానికి సిద్ధమయ్యారు. సామాజిక సమానత్వం, సర్వోదయ తెలంగాణే ధ్యేయంగా మహిళలు, యువత, విద్యార్థుల పక్షాన నిలబడేందుకు కవితక్క నూతన రాజకీయ పార్టీని స్థాపించబోతున్నారు.““గత మరియు ప్రస్తుత పాలకులు‘నీళ్లు-నిధులు-నియామకాలు‘ అనే ఆకాంక్షలను సక్రమంగా నెరవేర్చడంలో విఫలమయ్యారు. అందుకే ‘ప్రశ్నించు – పోరాడు – పరిష్కరించు‘ అనే బలమైన నినాదంతో సామాజిక తెలంగాణను నిర్మించేందుకు ఇంటి పార్టీ అవసరం ఏర్పడింది. ఏప్రిల్ 25న మేడ్చల్ (మునీరాబాద్) లో జరగబోయే ఈ చారిత్రాత్మక పార్టీ ఆవిర్భావ సభకు రంగారెడ్డి జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి మహిళలు, రైతులు, విద్యార్థులు మరియు యువకులు భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలి“ అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేదభవాని సాయి, కప్పాటి శివరామకృష్ణా రెడ్డి, కార్యకర్తలు మరియు యువత పాల్గొని కవితక్క నాయకత్వానికి జై కొట్టారు.

# పీఆర్సీ నివేదిక తెప్పించుకుని వెంటనే అమలు చేయాలి

**ఏక మొత్తంగా రూ 10000 కోట్లు కేటాయించి రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలి – తక్షణమే హెల్త్ కార్డులను విడుదల చేయాలి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండో పీఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం పీఆర్సీ గడువు పొడిగించకుండా, వెంటనే నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా కమిటీ సమావేశం ఆదివారం సంఘ కార్యాలయంలో షేక్ రంజాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చావ రవి మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్ అయిన 12 వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఏక మొత్తంగా రూ 10000 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలి డిమాండ్ చేశారు. జిపిఎఫ్, సిపిఎస్ ఉపాధ్యాయుల డిఎ బకాయిలు విడుదల చేయాలని, బకాయి ఉన్న నాలుగు వాయిదాల డిఎ లను ప్రకటించాలని, హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరుతూ ఉద్యోగుల జెఎసి నాయకత్వంలో దశలవారీ పోరాటం నిర్వహించనున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ దుర్గా భవాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. టెట్ అర్హత మార్కులు తగ్గించాలని కోరితే పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరు ద్ధరించాలని, 2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని, కెజిబివి, సమగ్ర శిక్షా ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, మోడల్ స్కూల్స్, గురుకులాల ఉద్యోగులకు 010, హెల్త్ కార్డులు అమలు చేయాలని తదితర తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ముందుగా మహనీయుడు జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమలతో ఘన నివాళులర్పించనైనది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, షేక్ యూసుఫ్ సైదా, కోశాధికారి వి రాంబాబు, నర్సయ్య, నాగేశ్వరరావు, ఉద్దండ్, సురేష్, రామకృష్ణ, కోటేశ్వరరావు, విజయ్, సుధాకర్, వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మాతృమూర్తి కీర్తిశేషులుకొమ్మవరపు విశలాక్షి79 వ ఆబ్దికం జరిపిన కొడుకులు



వైరా, నేటి శుభోదయ ::: మరణానంతరం జీవులు కర్మనాసారం మళ్లీ జన్మిస్తారని చెబుతారు. అటువంటి అప్పుడు వారికి ప్రతి ఏడాది ఆబ్దికం జరపటం వారికి క్షేమమని భావిస్తారు. మరణించిన జీవుడు ఎక్కడో జన్మిస్తారని మనం ఊహించిన కర్మల ఆపనవసరం లేదు. ఆ జీవుడు వలన జన్మించిన మనం ఉన్నంతకాలం వారికి ఆర్థికలు పెట్టవలసిందేనని నిరూపించారు. కృష్ణాజిల్లా నందిగామ మండలం కొణత మాత్మకూరు చెందిన అదే 79.80 సంవత్సరాల వృద్ధవయసు కలిగిన ఆమె కన్న కొడుకులు కొమ్మవరపు సత్య ప్రకాశరావు కొమ్మవరపు విఠల్ రావు వారి మాతృమూర్తి కొమ్మవరపు విశాలాక్షి కి ఆబ్దికం పెట్టి చరితార్థులయ్యారు. ఆ జీవుడు ఏ లోకంలో ఉన్న ఏ జన్మలో ఉన్న ఆబ్దిక కర్మలను వలన వారికి ఉన్న స్థితి కంటే ఉన్నతి స్థితి లభిస్తుంది. ఈ సందర్భంగా బ్రాహ్మణోత్తములు మంత్రాచరణ రూపంలో చెబుతూ జీవుడు ఏ స్థానంలో ఉన్న వారికి అందజేసే పితృదేవత వ్యవస్థ విశ్వంలో ఉందని వారే వసురుద్ర ఆదిత్యులు అనే మాతృదేవతలని తెలిపారు తమ పితరులను తలచుకొని శ్రద్ధలు జరిపే వారికి ఆ పితృదేవతలు ఆశీర్వాదం ఇస్తారని తెలిపారు ఆ కృతజ్ఞతా ధర్మం చేత ఆ కర్మ చేసే తనయులకు క్షేమమని మరణించిన జీవులందరికీ వెంటనే జన్మించే యోగం ఉండదు కదా అని వారి వారి కర్మణాసారం తిరిగి జన్మను సేకరించడానికి సమయం పడుతుందని అటువంటి పితృ కార్యాలను జరిపిస్తున్న వారి కొడుకులైన వారు ధన్యజీవులని తెలిపారు ఈ ఈ 79వ తత్ దినం కార్యక్రమంలో పాల్గొన్నమనవళ్లు ముని మనవాళ్లు చరితార్థులేనని వారు పేర్కొన్నారు మాతృదేవత పిండాలకు మనస్ఫూర్తిగా నమస్కరించి చరితార్థులయ్యారు



## రాహుల్ కు అభినందనలు తెలిపిన పల్లెప్రపంచం ఫౌండేషన్



బోనకల్, నేటి శుభోదయ :::బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో 936 మార్కులతో కాలేజీ టాపర్ గా నిలిచిన బోయినపల్లి రాహుల్ సాయి కి పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు అభినందనలు తెలిపారు. రాహుల్ సాయి పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య కుమారుడు కావడం విశేషం. రాహుల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. చొప్పకట్లపాలెం గ్రామంలో పేద కుటుంబంలో జన్మించిన రాహుల్ ప్రభుత్వ విద్యను అభ్యసిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్ఫూర్తిదాయకంగా నిలిచాడన్నారు. చొప్పకట్లపాలెంలో త్వరలో రాహుల్ సాయి కి పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయనున్నట్లు పల్లా కొండలరావు తెలిపారు. రాహుల్ సాయి కి అభినందనలు తెలిపినవారిలో పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య, కొండేటి అప్పారావు, రచ్చా మధు సూదన్ రావు, బోయినపల్లి సురేష్, కొండేటి ప్రవీణ్, మార్కపుడి బ్రహ్మం, సిపిఎం శాఖా కార్యదర్శులు చలమల అజెయ్ కుమార్, బండి శ్రీనివాసరావు, బోయినపల్లి పున్నయ్య, వార్డు సభ్యులు బోయినపల్లి లక్ష్మి,మార్కపుడి రజిని, మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ తదితరులు ఉన్నారు.

## అద్భుత ఫలితాలతో గ్లోబల్స్ జేవీఆర్ అరంగేట్రం

**- ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన గ్లోబల్స్ జేవీఆర్ కళాశాల**

**జూనియర్ ఇంటర్ లో రాష్ట్ర స్థాయి మార్కులు- మండలంలో మొదటి స్థానం కైవసం**











ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్స్ జేవీఆర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రాష్ట్రస్థాయి మార్కులు సాధించి సత్తాచాటారు. నియోజకవర్గ లో మొదటి స్థానంలో నిలిచి విజయకేతనం ఎగరవేశారు. జూనియర్ ఇంటర్ లో 85శాతం ఉత్తీర్ణతతో విజయ దుంధుబి మోగించించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో వనం పూజిత 470 మార్కులకు గాను 466 సాధించి మండలంలో మొదటి స్థానం కైవసం చేసుకుంది.రాష్ట్ర స్థాయిలో, జిల్లాలోని మొదటి పది స్థానాల్లో నిలిచింది. కళాశాలకు చెందిన దేగల గన శ్యామ్ 459/470, వీరబోయిన లోహిత 447/470, బైపీసీలో ఎండీ అస్మా షాగుప్తా 417/440, ఎండీ అద్నాన్ 404/440 మార్కుల సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో చింతలపాటి కార్తీక్ 970/1000, వాచేపల్లి భావన 968/1000 మార్కులు సాధించారు.సెకండ్ ఇయర్ 87 శాతం ఉత్తీరణ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాడెంట్ ఎండీ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ కళాశాల నిర్వహణ బాధ్యతలు స్వీకరించిన మొదటి సంవత్సరంలో అత్యాద్భుత ఫలితాలు సాధించడండంతో పాటు రాష్ట్ర స్థాయిలో నిలవడం ఆనందంగా ఉందన్నారు. కార్పొరేట్ కళాశాలలో పనిచేసిన అధ్యాపకులు తీసుకొచ్చి కళాశాలలోని పేద,మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నామని తెలిపారు. కళాశాలను ఆదరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇదే ఒరవడితో ముమ్ముందు మంచి ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఐకాన్ అవార్డు అందుకున్న గార్లపాటి



సత్తుపల్లి , నేటి శుభోదయ ::: గ్రంధ పాలకునిగా పని చేసిన కాలంలోను ఉద్యోగ విరమణ అనంతరం తాను చేసిన సాహిత్య సేవకు గుర్తింపుగా గార్లపాటి రామకృష్ణ తెలుగు బుక్ ఆఫ్ ఐకాన్ అవార్డు-2026 అందుకొన్నారు. శనివారం రాత్రి హైదరాబాదు లోని త్యాగరాయ గాన సభలో జరిగిన వేడుకలో గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ తరపున ఈ అవార్డు అందుకున్నారు.పద్మశ్రీ అవార్డీ డాక్టర్ వేలు ఆనంద చారి,కళాబ్రహ్మ శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు,అడిషనల్ ట్రాఫిక్ డిసిపి రాందాస్ తెజావత్,తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అధినేత డాక్టర్ చింతపట్ల వెంకటా చారి చేతుల మీదుగా గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ తరపున ఈ అవార్డును స్వీకరించారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ మాతృభాష పరి రక్షణ కొరకు,ముఖ్యంగా విద్యార్థుల కొరకు ట్రస్ట్ తరపున చేస్తున్న కార్యక్రమాలే రామకృష్ణ ఈ అవార్డు ఎంపికకు మూల కారణమయ్యాయని అన్నారు.రామకృష్ణ తోపాటు ఈ కార్యక్రమంలో గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ బాధ్యులు బి.మధుసూదన రాజు,సృజన నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, సంతోష్ పాల్గొన్నారు. రామకృష్ణకు ఈ సందర్భంగా సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు, బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, విశ్రాంత ఉద్యోగ సంఘ ప్రతినిధులు అయ్యదేవరశేషగిరి, మాదిరాజు మాలతి,కేశవరెడ్డి, ప్రకాశరావు, పి.వి.యస్. మల్లికార్జునరావు, తెలుగు ఉపాధ్యాయినులు రమాదేవి,పద్మజ, సత్యనారాయణరెడ్డిలతో పాటు రియాజ్ అభినందనలు తెలిపారు.

## విదేశీ అవకాశాలకు మార్గదర్శకంగా దామోదర్ కన్సల్టెన్సీ




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం తుక్కుగూడలో నూతనంగా ప్రారంభమైన దామోదర్ ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ కార్యాలయం విదేశాలలో చదువు మరియు ఉద్యోగ అవకాశాలు కోరుకునే వారికి ఒక మంచి వేదికగా నిలవనుంది.మాజీ యూఎస్ వైట్ హౌస్ సెక్రటరీ శ్రీ కంకాళి మోసెస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి అవకాశాలను పొందేందుకు ఇలాంటి సంస్థలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.చైర్మన్ శ్రీ దామోదర్ యాదవ్ మాట్లాడుతూ, సరైన సమాచారం లేక విదేశాలకు వెళ్లడంలో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకుని, పూర్తి స్థాయి ఇమ్మిగ్రేషన్ సేవలను అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసుల సురేష్, శ్రీరాములు, రఘువీర్, మరియు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు.8639516954 ప్రతి ఒక్కరూ ఈ నెంబర్ కి సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి



## శీర్షిక: ఆడది ఆటబొమ్మ కాదు--- మంజుల పత్తిపాటి

నవ్వుతూ నీ ఇంటికి వచ్చే ఆడపిల్ల
వెనుక
నిశ్శబ్దంగా ఏడ్చిన వేల
కథలుంటాయిఁ
అవి వినే మనసున్న చెవి ఉంటేనే
తెలుస్తాయి-
ఆడది ఆటబొమ్మ కాదురా!

ఆడది జీతం లేకుండా పని చేసే
పనిమనిషి కాదు,
ఆమె హృదయం ప్రేమ కోసం
కొట్టుకునే జీవం.
తన కలలను మౌనంగా త్యాగం చేసి
నీ ఇంటి వెలుగవుతుంది
అవి వినే మనసున్న హృదయం
ఉంటేనే తెలుస్తాయి - ఆడది
ఆటబొమ్మ కాదురా!

ప్రేమతో పెంచిన కూతురిని
పెళ్లి అనే మాటతో నీ చేతిలో
పెట్టేటప్పుడు
తండ్రి గుండె చీలిపోతుందిఁ
షోరూం లో కొనుక్కొచ్చిన వస్తువు
కాదు ఆమె,
మనసున్న జీవంఁ ప్రేమతో పెరిగిన
ప్రాణం
అని ఎవరు గ్రహిస్తారు చెప్పు..

అమ్మ ఒడిలో పసిపాపగా పడుకొని
నాన్న చేతి వేళ్లను పట్టుకొని నడిచిన
అడుగులు
ఇంటంతా నవ్వులు పూయించిన
రోజులుఁ
ఒక పెళ్లి రోజుతో దూరమైపోతాయి.
బొమ్మలతో ఆడిన చిన్న చేతులు
ఇంటిపనుల భారాన్ని మోస్తుంటే,
నవ్వు వెనక దాచిన కన్నీరు
ఎవరు గమనిస్తారు చెప్పు

తన ఇంటి పేరును వదిలి
నీ ఇంటి గౌరవమవుతుంది.
నా కొడుకు నా వంశం అని
గర్వపడతావు,
కానీ ఎప్పుడైనా కూతురిలా చూసావా
కొడలి కష్టాలు ఎప్పుడైనా
గ్రహించావా..

కూతురు భవిష్యత్తు కోసం
అమ్మ కళ్లలో ఎన్నో నిద్రలేని
రాత్రులుఁ
చిట్టి తల్లిని అత్తారింటికి పంపే రోజున
నాన్న గుండె ఎన్నిసార్లు నిశ్శబ్దంగా
ఏడ్చిందో
గ్రహించావా..

ప్రేమతో పెంచిన కూతురిని
కన్నీటి హారంగా పంపే ఈ
సంప్రదాయం మనకు ఎందుకు?

సమాజ కట్టుబాటుల ఆచారాలతో
ప్రేమతో పెంచిన కూతురిని
బలి ఇచ్చే ఈ సంప్రదాయం మనకు
ఎందుకు

తండ్రి వేళ్లను పట్టుకొని నడిచిన
అడుగులు
ఇప్పుడు ఒంటరిగా ఎందుకు నడవాలి
పుట్టింట్లో కూతురు అయిన ఆమె
అత్తింట్లో ఎందుకు కేవలం కొడలు
అవుతుంది

ఒక్కసారి ఆలోచించు సమాజంలోని
కుళ్ళు ను
తొలగించి నవ సమాజ నిర్మాణానికి
నాంది పలుకు.

రచన మంజుల పత్తిపాటి( కవయిత్రి)
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్
కమిటీ డెఁరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218



## త్యాగదనుల ఆశయాలే యువతకు స్ఫూర్తి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎందరో స్వాతంత్ర సమరయోధుల రాజ్యాంగ వేత్తల ఆశయాల ఆదర్శంగా యువతను స్ఫూర్తి నిచ్చే రీతిలో అనేక సినిమాలను నిర్మించడం జరిగింది . అందులో భాగంగానే బడుగు జనుల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మేధావి చిత్రాన్ని ప్రముఖ నటుడు మమ్ముట్టి బిఆర్ అంబేద్కర్ గా నటించడం జరిగింది. దానికి అవార్డులు కూడా రావడం జరిగింది. అదే విధంగా స్వతంత్ర పోరాట యోధుడు విప్లవ వీరుడు భగత్ సింగ్ సినిమాలు యువతలో స్ఫూర్తి నింపాలని లక్ష్యంతో నిర్మించడం జరిగింది . ఈ పాత్రను అజయ్ దేవగన్ పోషించడం జరిగింది. మరాటి యోధుడు హిందూ సంస్కృతికి అద్దం పట్టి ముస్లిం అరాచకాలు ఎండగట్టిన చత్రపతి శివాజీ సినిమాలు విశాల్ కౌశిక్ ప్రధాన పాత్రలో నటించారు. బడుగు వర్గాల ఆశాజ్యోతి బడుగు వర్గాల పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను సినిమాగా జై హిండ్ గౌడ్ విక్రమించడం జరిగింది. ఆకర్షించే మార్గం ద్వారా భారతదేశానికి స్వాతంత్రాన్ని ఆపాదించి పెట్టిన మహాత్మా గాంధీ చిత్రాన్ని అతని స్ఫూర్తిగా ప్రపంచవ్యాప్తంగా అన్ని భాషలలో 1982లో సర్ రీఛార్డ్ ఆటంబర్ నిర్మించి అనేక అంతర్జాతీయ జాతీయ అవార్డులను అందుకున్నాడు. మన ఉమ్మడి రాష్ట్రానికి వస్తే ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలు గురించి విజయ చందర్ ప్రకాశం పంతులుగా నటించారు. పర్యావరణ రక్షణలో భాగంగా అనేక వేల సంఖ్యలు మొక్కలను నాటి రానున్న తరాలకు వాటి ఫలాలను అందించిన కీర్తిశేషులు వనజీవి రామయ్య. త్యాగాల రానున్న తర్వాత ఆదర్శంగా అతని జీవిత చరిత్ర డాక్యుమెంటరీ రూపంలో రూపొందించడం జరిగింది. ప్రజాసేవకే అంకితమై నిస్వార్ధంగా పేద ప్రజల కొరకు అనునిత్యం పాటుపడుతూ నేటికీ సామాన్య జీవితం గడుపుతున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జీవితాధారంగా కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ అతని పాత్రలు నటించడం ఆదర్శం. (రఘురాం, ఖమ్మం.).

### పనికెల లాలయ్యను పరామర్శించిన

## టిఇపిఏ వ్యవస్థాపకుడు దార మధు



పెద్దపల్లి/కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ -12, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామానికి చెందిన మాల సంఘం మాజీ అధ్యక్షుడు పనికెల లాలయ్యకు ఇటీవల ఆరోగ్య సమస్యల కారణంగా ఆపరేషన్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న టిఇపిఏ తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు దార మధు ఆదివారం ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని పరామర్శించాడు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాడు. ఆయన వెంట మాల సంఘం నాయకుడు చీదురు నరేందర్, మాజీ అధ్యక్షుడు కూతురు రాజేందర్, సభ్యులు దార రవి, మామిడి అశోక్ వున్నారు.

## వివాహ మహోత్సవం లో పాల్గొన్న ప్రముఖులు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:గండిపేట (శంకర్‌పల్లి) పరిధిలోని నియో కన్వెన్షన్ హాల్లో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా చిన్న సహోదరుడు కొమిరిశెట్టి వేణు కుమార్తె రిథివికా మనీష్ ధత్తా ల వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు గచ్చిబౌలి మాజీ వార్డు సభ్యుడు రాగం జంగయ్య యాదవ్ నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందోత్సాహాలతో కళకళలాడాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా దర్గుపల్లి పరమేష్, గణేశ్వర్, లక్ష్మణ్ రావు, భీమ్రాజ్, అంజమ్మ, రాణి, లక్ష్మి,రవి కుమార్, అరుణ్, నర్సింహ, అంజి, మారుతి, లావణ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఇంటర్ ఫలితాల్లో శ్రీవశిష్ట దూకుడు..

## రాష్ట్రవ్యాప్తంగా అగ్రస్థానాల వర్షం

**ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో టాప్ స్కోర్లతో వందలాది విద్యార్థుల సత్తా..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఇంటర్ మొదటి మరియు ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో శ్రీవశిష్ట విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాలు సాధిస్తూ మరోసారి తమ సత్తా చాటుకున్నారు.జూనియర్ ఎంపీసీ విభాగంలో 468, 467, 466, 465, 464, 463, 462, 461, 460 మార్కులకు పైగా వందలాది మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అలాగే జూనియర్ బైపీసీ విభాగంలో 438, 437, 436, 435, 434, 433, 432, 431, 430 మార్కులకు పైగా అనేక మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ మరియు బైపీసీ విభాగాల్లో కూడా 995, 994, 993, 992, 991, 990 మార్కులకు పైగా చాలా మంది విద్యార్థులు సాధించడం విశేషం.ఈ సందర్భంగా శ్రీవశిష్ట విద్యాసంస్థల చైర్మన్ లింగమనేని ప్రమీలారాణి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం తమ సంస్థకు కొత్తేమీ కాదని తెలిపారు. ప్రత్యేక ప్రణాళికలు, అధ్యాపకుల మరియు అధ్యాపకేతర సిబ్బంది కృషి, విద్యార్థుల క్రమశిక్షణ, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని చెప్పారు.శ్రీవశిష్ట విద్యాసంస్థలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### సామినేని విగ్రహా ఆవిష్కరణలో

## పాల్గొన్న ఎంఎల్సీ, పిఆర్టియు నేతలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: పిఆర్టియు జిల్లా సంఘ కార్యాలయంలో సంఘ వ్యవస్థాపకులు , మాజీ శాసనమండలి సభ్యులు కీర్తిశేషులు సామినేని హిమవంతరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, కొల్లు మధుసూదన్ రావు, పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు, ప్రధాన కార్యదర్శి కందుల వెంకట నరసయ్య, పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి), పిల్లల మర్రి కొండలరావు ,కొండబోలు వెంకటేశ్వరరావు, కొంగర పురుషోత్తం రావు, కొత్త శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాసరావు, జి వీరయ్య, కందుల గురవయ్య, యలమూడి రవీందర్, బండారు కోటేశ్వరరావు, ఎంఏ హమీద్, వి జగన్ మోహన్ రావు, పి .వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణమూర్తి, సామినేని జగన్మోహన్రావు, ఎం. తిరుపతిరావు, ఎం దామోదర్ రెడ్డి, కే సైదయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి లో తీన్మార్ మల్లన్న సమక్షంలో టీఆర్పీ లోకి భారీ చేరికలు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. రాజ్యాధికారమే లక్ష్యం జన చైతన్యమే మార్గం అనే నినాదంతో తెలంగాణ రాజకీయాల్లో దూసుకుపోతున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ లోకి భారీగా చేరికలు శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ ప్రశాంత్ నగర్ ప్రాంతానికి చెందిన వివిధ పార్టీల ముఖ్య నాయకులు, మహిళా నేతలు ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో పార్టీలో చేరారు.పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బందారపు నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మల్లన్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవ పోరాటమే టీఆర్పీ సిద్ధాంతం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కుల కోసం మేము చేస్తున్న పోరాటం ప్రజల్లోకి బలంగా వెళ్తోంది. అందుకే ప్రజలు స్వచ్ఛందంగా ఇతర పార్టీలను వీడి మా వెంటే నడుస్తున్నారు అని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ ప్రవాహం మరింత ఉధృతమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ లో చేరిన వారు బస్తీ నాయకులు అధ్యక్షులు యాది, ఉపాధ్యక్షుడు రాములమ్మ, లచ్చప్ప, తిమ్మయ్య, స్వామి, చిన్న తెల్లప్ప, చంద్రకాంత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ లో మౌలిక మార్పులకు ప్రక్షాళన

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా మౌలిక మార్పులను ప్రక్షాళన ఉన్నత విద్యా మండలి విద్య కార్యదర్శి ఆధ్వర్యంలో విస్తృత సమావేశాన్ని నిర్వహించి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఇందులో వివిధ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు పాల్గొన్నారు. విద్యార్థులు విధిగా తప్పనిసరిగా కళాశాలకు హాజరయ్యే చర్యలలో భాగంగా ముఖ గుర్తింపు ( ఎఫ్ ఆర్ ఎస్ ) విధానాన్ని ఈ విద్యా సంవత్సరం నుండి అమలు చేయనున్నారు. తద్వారా కళాశాలలో విద్యార్థుల హాజరు సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఇది ఒక శుభ పరిణామంగా చెప్పవచ్చు అని విద్యా విశ్లేషకులు భావిస్తున్నారు. అందులో భాగంగానే 75 శాతం పెట్టండి అటెండెన్స్ లేకపోతే ఫీజ్ రియంబర్స్మెంట్ తో పాటు పరీక్షలకు అనుమతి లేకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఇది ఒక మంచి నిర్ణయం గా చెప్పవచ్చు. విద్యా సంవత్సరంలో నూతన కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. అందులో భాగంగానే విద్యార్థులకు అనువుగా కొత్త కోర్సుల స్టడీ మెటీరియల్ వెబ్సైట్లో పెట్టడం జరిగింది. విద్యార్థుల సౌలభ్యానికి ఎంతో ఉపయోగకరం. డిగ్రీ వచ్చిన ప్రవేశానికి కూడా ఎంట్రెన్స్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఎంట్రన్స్ లో క్వాలిఫై అయిన వారికి డిగ్రీ సీట్ల లో ప్రవేశం లభిస్తుంది. డిగ్రీ కళాశాల సైతం విద్యార్థులు చేరే సంఖ్యా గణనీయంగా తగ్గిపోవడంతో సీట్లకు దింపు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ఫీజు రియంబర్స్మెంట్ భారాన్ని తగ్గించుకునే దిశగా పరుగులు వేస్తున్నట్లు విద్యార్థి సంఘాల నుండి విమర్శలు వెళ్ళు ఎత్తే లేకపోలేదు. విద్యారంగంలో సమూల మార్పుల వల్ల విద్యార్థులకు ప్రయోజన కారిగా ఉండేందుకు చేపట్టిన ఈ ప్రక్షాళన వారికి ఎంతో ప్రయోజన కారిగా ఉంటాయి. నూతన కోర్సుల ప్రవేశం వల్ల ఉపాధి అవకాశాలు పెరిగే ప్రయోజనం ఉంటుంది.

# శివరాం పల్లిలో భారీ అగ్నిప్రమాదం



రాజేంద్రనగర్,ఏప్రిల్ 12(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి సర్వారెడ్డి కాలనీ గ్రీన్ లో ఆదివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.డెకరేషన్ సామాగ్రి నిల్వ ఉంచిన గోదాములో ఒక్కసారిగా మంటలు చెలరేగి స్థానికులను భయభ్రాంతులకు గురిచేశాయి.గోదాములో ఉన్న ప్లాస్టిక్ డెకరేషన్ వస్తువులు,ఫ్లెక్సీలు,థర్మాకోల్ సామాగ్రి పెద్ద మొత్తంలో ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి.పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతూ కొద్దిసేపటికే గోదాం పక్కనే ఉన్న నివాస గృహానికి కూడా వ్యాపించడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది.ఆ గోదాములో ఉన్న ప్లాస్టిక్ సామాగ్రి కాలిపోవడంతో దట్టమైన నల్లటి పొగ కాలనీ మొత్తం వ్యాపించి స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు రావడానికి ప్రయత్నం చేస్తున్నారు.అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చకిలం ఉపేందర్ ఎన్నిక

### ఉపేందర్ ముత్తారం మండలం ఓడేడు స్వగ్రామం



మంథని/ముత్తారం, ఏప్రిల్ 12 నేటి శుభోదయ:వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన చకిలం ఉపేందర్ రెండోసారి ఎన్నికయ్యారు. చకిలం ఉపేందర్ ఓడేడు గ్రామంలో జన్మించి ఏడవ తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించారు. అనంతరం వృత్తి రీత్యా వరంగల్ కు వెళ్లి వారి కుటుంబం అక్కడే స్థిరపడ్డది. దాదాపు 40 ఏళ్లుగా అడ్వకేటుగా సేవలందిస్తున్న ఉపేందర్ గత 20 సంవత్సరాల క్రితం వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నియమితులయ్యారు. మళ్లీ ఇప్పుడు రెండోసారి జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ తన గెలుపు కృషి చేసిన అడ్వకేట్ కు తనకు అండదండగా ఉంటున్న ఓడేడు గ్రామ ప్రజలకు ఆర్యవైశ్య సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఓడేడు గ్రామం తో పాటు మండలంలో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఉపేందర్ తెలిపారు.

ఉపేందర్ ఎన్నిక పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు శుభాకాంక్షలు.

చకిలం ఉపేందర్ రెండోసారి వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు చకిలం రమణయ్య ( కలికోట) ఆర్యవైశ్య సంఘం పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు కోలేటి రమేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు తాటిపల్లి రాజన్న లు శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ముత్తారం మండలంలో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఆర్యవైశ్య సంఘం నాయకులు రమణయ్య, తాటిపల్లి రాజన్న, రమేష్ లు తెలిపారు. త్వరలోనే ముత్తారం లో ఆర్యవైశ్య సంఘం భవనాన్ని నిర్మిస్తామన్నారు.

# శ్రీరాం కాలనీలో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ దందా బహిర్గతం ఒకరు అరెస్ట్




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ నిర్వహిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. 12.04.2026 తేదీన మధ్యాహ్నం సుమారు 12:00 గంటల సమయంలో వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు, పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, బాలాపూర్ మండలం, జల్పల్లి గ్రామంలోని శ్రీరాం కాలనీ, యువన్ స్కూల్ ఎదురుగా ఉన్న గ్యాస్ రిపేరింగ్ షాప్పై దాడి నిర్వహించారు.ఈ దాడిలో, ఒక వ్యక్తి గృహ వినియోగ హ్రా+ సిలిండర్ల నుండి చిన్న సిలిండర్లకు అక్రమంగా గ్యాస్ నింపుతున్నట్లు గుర్తించారు. అతనిని మహారాష్ట్ర రాష్ట్రంలోని లాతూర్కు చెందిన, ప్రస్తుతం జల్పల్లిలో నివసిస్తున్న దత్త బాబురావ్ మానే (28 సంవత్సరాలు)గా గుర్తించారు.పోలీసుల విచారణలో, నిందితుడు గత 12 నెలలుగా అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తూ, చిన్న సిలిండర్లలో నింపి ఎక్కువ ధరకు విక్రయిస్తూ సులభంగా డబ్బు సంపాదిస్తున్నట్లు ఒప్పుకున్నాడు.నిందితుడి వద్ద నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు : ఈ క్రింది విధంగా ఉన్నాయి 02 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు (01 నిండి ఉన్నది, 01 ఖాళీ) 01 ఇండియన్ 5 కిలోల ఖాళీ సిలిండర్ 01 చిన్న 4 కిలోల ఖాళీ సిలిండర్ 01 గ్యాస్ ఫిల్లింగ్ పైప్ ఈ ఘటనపై క్రైమ్ నం. 192/2026 కింద, ఎసెన్షియల్ కమోడిటీస్ చట్టం సెక్షన్ 7 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని, స్వాధీనం చేసుకున్న వస్తువులను పోలీస్ స్టేషన్కు తరలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. పహాడీషరీఫ్ పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ, ఇలాంటి అక్రమ మరియు ప్రమాదకర కార్యకలాపాల్లో పాల్గొనవద్దని సూచించారు. ఇవి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించడమే కాకుండా చట్ట విరుద్ధమైనవని తెలిపారు.

# మహేశ్వరం మోడల్ కళాశాలలో మెరిసిన ఇంటర్ ఫలితాల = ప్రభంజనం



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో మహేశ్వరం మోడల్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరంలో కె. నిర్జల 977/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచారు.ఎంపీసీ గ్రూపులో టాపర్లుగా కె. నిర్జల (977/1000), టి. సుజాత (973/1000) ప్రతిభ కనబరిచారు. బైపీసీ గ్రూపులో పి. జగన్ (969/1000), జి. ప్రణవి (959/1000) అద్భుత ఫలితాలు సాధించారు. ఎంఈసి గ్రూపులో బి. భవ్య శ్రీ 923/1000 మార్కులు, సిఈసి గ్రూపులో ప్రియాంక 918/1000 మార్కులు సాధించారు. మొత్తం పది మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించడం విశేషం.ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో హెప్సిబా 463/470, జె. సింధు 455/470 మార్కులు సాధించగా, సిఈసి గ్రూపులో పి. భవ్య 379/500 మార్కులు సాధించారు.మొత్తంగా కళాశాల మొదటి సంవత్సరంలో 54 శాతం, ద్వితీయ సంవత్సరంలో 58 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు చేసింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఈ. గోపి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంపై సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నియోజకవర్గంలో అమలు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గృహ నిర్మాణ సంస్థ అధికారులతో కలిసి తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సవివరంగా సమీక్షించారు. ఇప్పటి వరకు మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, పనులు ఎక్కడైనా ఆలస్యం అవుతున్నట్లయితే తక్షణ చర్యలు తీసుకుని మే నెలాఖరు లోపు అన్ని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు గృహ ప్రవేశాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను స్పష్టంగా ఆదేశించారు.అలాగే, ఇండ్లు మంజూరు అయ్యి కూడా నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అటువంటి లబ్ధిదారుల స్థానంలో నిజంగా అత్యంత నిరుపేదలు, గుడిసెలలో నివసిస్తున్న అర్హులైన వారికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. పథకం ప్రయోజనం నిజమైన అర్హులకు చేరేలా పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద ప్రజలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని మంత్రి తుమ్మల హితవు పలికారు.ఈ సమావేశంలో రఘునాథపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అశోక్, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లు శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం స్టడీ సర్కిల్ కామర్స్ అకాడమీ

### ఇంటర్మీడియట్ ఫలితాలలో విశిష్ట ప్రతిభ 202426




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన 2024-26ఇంటర్మీడియట్ ఫలితాలలో మా ఖమ్మం స్టడీ సర్కిల్ కామర్స్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. గత 33 సంవత్సరాలుగా కామర్స్ విద్యలో నిరంతరం విశిష్ట ఫలితాలు సాధిస్తూ వచ్చిన మా సంస్థ, ఈ విద్యాసంవత్సరంలో కూడా అదే విజయ పరంపరను కొనసాగించడం గర్వకారణం. రాష్ట్ర స్థాయి, ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలను తెలిపారు. షేక్ షహానా 918/1000 ఖుషి యాదవ్ 843/1000 ఎడవల్లి ఆదిత్య సిద్ధార్థ 803/1000 షేక్ ఉస్మాన్ 403/500 ఈ విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సబ్జెక్ట్ వైస్ టాప్ మార్కులు: ఇంగ్లీష్ ఖుషి యాదవ్ 98/100 తెలుగు షేక్ షహానా 94/100 కామర్స్ 94/100 హిందీ ఖుషి యాదవ్ 91/100 ఎకనామిక్స్ షేక్ షహానా 99/100 ఖుషి యాదవ్ ఎకనామిక్స్ 98/100 పొలిటికల్ సైన్స్ కీర్తి 97/100 అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయానికి కారణమైన మా అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంగ్లీష్ మాధవరావు, తెలుగు పద్మ, ఎకనామిక్స్ మృత్యుంజయరావు, పొలిటికల్ సైన్స్ అనిల్, సూపరింటెండెంట్ సతీష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ విశేషాలను తెలిపారు. జీవీ నరసింహారావు (ఎం.కామ్, ఎల్.ఎల్.బి, ఎంబీఏ), గత 33 సంవత్సరాలుగా కామర్స్ బోధిస్తూ, అనేకమంది విద్యార్థులను చార్టర్డ్ అకౌంటెంట్స్, కాస్ట్ అకౌంటెంట్స్, కంపెనీ సెక్రటరీలుగా తీర్చిదిద్దిన అనుభవం కలిగి ఉన్నారు. మా సంస్థ ప్రత్యేకత ఏమిటంటే మేము ఎప్పుడూ విద్యార్థుల కోసం వెంబడించలేదు, విద్యార్థులే మా నాణ్యతను విశ్వసించి మా దగ్గరకు వచ్చారు. పరిమిత సంఖ్యలో విద్యార్థులతో, నాణ్యమైన బోధనపై దృష్టి పెట్టి, వ్యక్తిగత శ్రద్ధతో ముందుకు సాగుతున్నాము.కార్పొరేట్ కాలేజీల పోటీ మధ్య కూడా, మా అకాడమీ తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోంది అని కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ ఖమ్మం స్టడీ సర్కిల్ కామర్స్ అకాడమీ, ఖమ్మం జీవీ నరసింహారావు తెలిపారు.

# నల్లాలకు కరెంట్ మోటార్లు బిగించిన వారి ఇండ్ల పై ఆకస్మికంగా తనిఖీలు



మంథని, ఏప్రిల్ -12, నేటి శుభోదయ:వేసవి కాలం నీటి కొరత నివారణ చర్యల్లో భాగంగా మంథని మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు (ఉస్మాన్ పుర) లో నల్లాలకు మోటర్లు బిగించిన ఇండ్ల పై మున్సిపల్ సిబ్బంది ఆకస్మికంగా తనిఖీల కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రతి రోజు తనిఖీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. నల్లాలకు కరెంటు మోటర్లు బిగించిన వారి మోటార్స్ సీజ్ చేసి జరిమాన విధించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆనాడు తెలంగాణ కోసం పోరాడం ఈనాడు ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడుతున్నాం

### తెలంగాణ ఉద్యమకారులకు సముచిత గౌరవం ఇవ్వాలి

### , అందరికీ తగిన న్యాయం చేయాలి

### -- 18న హైదరాబాద్లో జరిగే సభను విజయవంతం చెయ్యండి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పాత బస్టాండ్ ఎదురుగా శ్రీధర్ హోటల్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం , ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ పాలకుర్తి కృష్ణ , రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీలం పాపారావు లు మాట్లాడారు. ఉద్యమకారుల హక్కుల సాధనకై రాజకీయ పార్టీలకు కుల సంఘ కుల సంఘాలకు అతీతంగా ఈనెల 18న హైదరాబాద్లో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు . కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులకు తీరని అన్యాయం జరిగిందని ఆనాడు సకలజనులు సమ్మెలో పాల్గొన్న ఉద్యమకారులు ఇంతవరకు ఎటువంటి ఫలాలు నోర్చుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఉద్యమకారులు ఏ పార్టీలో ఉన్నా ఏ సంఘాలలో ఉన్న అందరూ కలిసికట్టుగా వచ్చి న్యాయపరమైన తమ హక్కులను సాధించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు . గత ప్రభుత్వంలో , ప్రస్తుత ప్రభుత్వంలో అడుగడుగునా ఉద్యమకారులు అనగా దొక్క పడుతున్నారని అన్నారు . తెలంగాణ ప్రత్యేక ఏర్పాట్లు లో ముఖ్యపాత్ర వహించిన ఉద్యమకారులను విస్మరించడం తగదన్నారు . ఎన్ని ఉద్యమ సంఘాలు పుట్టకొచ్చిన ఉద్యమకారులకు న్యాయం చేయడమే ఏకైక ఏ జెండాగా (ప్రధాన లక్ష్యం ) పెట్టుకోవాలని సూచించారు . తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మీడియా కన్వీనర్ మందా వెంకటేశ్వర్లు , తెలంగాణ లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కేళోతు రవిచంద్ర చౌహాన్ , తోటపల్లి శ్రీను , సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు , యానాలి సాంబశివా రెడ్డి , ఉద్యమ కారుల ఫోరం పాలేరు కన్వీనర్ ఎదుగట్ల చిట్టిమల్లు , పుట్టభత్తిని బాలస్వామి , తెలంగాణ ఉద్యమ సాధన ప్రసంసా పత్ర గ్రహిత తెలగమళ్ళ గోవిందు , తెలంగాణ ఉద్యమకారుల ఫారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతురాజు రమాదేవి , ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు జి. మరియాకుమారి , ఖమ్మం టౌన్ అధ్యక్షురాలు బొడ్డు గ్లోరీ తదితరులు పాల్గొన్నారు .

# ఇంటర్ ఫలితాల్లో మంథని బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

### ఎంపీసీలో 987 మార్కులతో శ్రీజ, 975 మార్కులతో పెండ్యాల శ్రీనిధిల ప్రభంజనం



మంథని, ఏప్రిల్ -12,నేటి శుభోదయ: 2026 ఇంటర్ ఫలితాల్లో ప్రైవేటు కాలేజీలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సత్తా చాటాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం తగ్గినా అత్యధిక మార్కులు కైవసం చేసుకుని మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. ఇంటర్మీడియట్ సీనియర్, జూనియర్ విభాగాల్లో ఉత్తమ మార్కులు సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చారు. విద్యార్థులను ఆయా కళాశాలల అధ్యాపకులు అభినందించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కళాశాలకు చెందిన గుండోజు శ్రీజ 1000 మార్కులకు 987, పెండ్యాల శ్రీనిధి 1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించి తమ సత్తా చాటారు. బైపీసీ విభాగంలో శనిగరం సుధీష్ణ 1000 మార్కులకు గాను 961 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వేముల మహిత 470 మార్కులకు 464 మార్కులు, తోట హాసిని 458, బైపీసీ విభాగంలో కోడూరి శివాని 440 మార్కులకు గాను 434 మార్కులు, నాగుల లక్ష్మీ ప్రసన్న430 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో గన్నవరం సమవర్ధిని 500 మార్కులకు 421, హెచ్ ఈ సి విభాగంలో బోయిని శ్రీ లాలిత్య 500 మార్కులకు గాను 478 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ ఏడాది ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, సహకరించిన అధ్యాపకులు వారి తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ బాలోజీ పేర్కొన్నారు. ఇదే స్పూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని గొప్ప ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ నాగరాజు



సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో పురాతన హనుమాన్ ఆలయ పునర్నిర్మాణం,హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట,మహోత్సవాలు, వైభవంగా నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు ఆదివారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్గల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగరాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవభక్తితోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని, శ్రీ హనుమాన్ స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రాష్ట్రం సమీక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో లింగమూర్తి,జైపాల్ రెడ్డి, కె ఆంజనేయులు గౌడ్, కరుణాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ, ప్రవీణ్, వెంకటేష్, పుల్లే ప్రవీణ్, చిర్ల జనార్దన్, చెట్టమైన కనకయ్య, అరుణ్ రెడ్డి, నితిన్, భాను, ప్రశాంత్, కృష్ణ, శివయ్య, మల్లారెడ్డి పల్లి గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# బండి రమేష్ చే ఎస్ ఎస్ 4 ఏ ఎం బిర్యానీ, రెస్టారెంట్ ప్రారంభోత్సవం



కూకట్ పల్లి నేటి శుభోదయ.. :కాంగ్రెస్ పార్టీ నాయకుడు కె శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ 4 ఏఎం బిర్యానీ అండ్ రెస్టారెంట్ ను ఆదివారం టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచి మేరకు వ్యాపార నిర్వహణ కొనసాగాలని వారి ఆదరణ పొందితే వ్యాపారం విజయవంతమైనట్లేనని అన్నారు .నిర్వాహకులను రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, అరవింద్ రెడ్డి, రంగమోహన్ ,సుజాత, నారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి

**- ఇవే మనమిచ్చే వనజీవి రామయ్య కి నిజమేనా నివాళులు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పద్మశ్రీ వనజీవి రామయ్య వర్ధంతి సందర్భంగా మున్సిపల్ ఫ్రీడమ్ పార్క్ 53వ డివిజన్ లో డా.కడవెండి వేణుగోపాల్ప్రముఖ సామాజికవేత్తపర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాలుష్యం లేని వాతావరణంగా చేయాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు బొడ్ల నారాయణ రావు , పెద్దినేని కృష్ణమూర్తి , ఎర్రగుంట మధుసూదన్ రావు , మాధవరపు సీతారామచంద్రమూర్తి , ఎడ్ల నాగేశ్వరరావు , ఆర్ జె వెంకటేశ్వర్లు , కంది నాగాచారి , కోట రామకృష్ణ, చిన్నారులు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని మొక్కలు వేయడం జరిగింది.



## మల్లారెడ్డి పల్లి హనుమాన్ విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి

**ఘనంగా శ్రీ హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు**



సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ హనుమాన్ స్వామి, నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి లు మాట్లాడుతూ హనుమాన్ దయతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలోని పురాతన హనుమాన్ ఆలయం పునర్నిర్మాణం, స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, గత నాలుగు రోజులుగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు కన్నుల పండుగగా గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, స్వామివారి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులు, పురోహితులు రవీంద్ర శర్మ,గురుస్వామి అంజా గౌడ్, దాతలు, గ్రామస్థులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాలలో మరోసారి సాహితీ అద్భుత విజయం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ ఫలితాలలో సాహితీ జూనియర్ కాలేజ్ ఖమ్మం మరోసారి అద్భుత విజయాన్ని సాధించిందని కళాశాల చైర్మన్ కె. నాగేశ్వరరావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం తమ కాలేజి విద్యార్థులు అన్ని గ్రూపులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష ఫలితాలు నమోదు చేశారని, మా కాలేజీ విద్యార్థులు ప్రతి విభాగంలోనూ మంచి ఫలితాలు సాధించడం, మా బోధనా విధానం, అనుభవజ్ఞులైన అధ్యాపకులు , క్రమశిక్షణకు నిదర్శనమని అన్నారు . జూనియర్ ఎంపిసి లో 470 మార్కులకు గాను సుమశ్రీ 464, బైపిసి లో 440 మార్కులకు గాను ఏ. నీతుశ్రీ 432, సిఈసి లో 500 మార్కులకు గాను ఎస్కే. సుహాన 464, హెచ్ఈసి లో 500 మార్కులకు గాను జి. హర్షిత 453, ఎంఈసి 500 మార్కులకు గాను టి.అభిరామ్ 442, సీనియర్ ఎంపిసి లో 1000 మార్కులకు గాను కె. జాగృతి 957, బైపిసి లో 1000 మార్కులకు గాను వి.ప్రసన్న 990, సిఈసి లో 1000 మార్కులకు గాను బి. అనూష 921, హెచ్ఈసి లో 1000 మార్కులకు గాను కె.జెస్సిక 744. సాధించారని తెలిపారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల అంకితభావం వల్లే ఈ విజయాన్ని సాధించాగాలిగామని, భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ కె. వెంకన్న, డైరెక్టర్ ఎన్. తిరుపత్తయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని అభినందించారు.

## ఇంటర్ ఫలితాల లో ఏన్కూర్ కాలేజీ విజయ దుందభి




ఏన్కూర్, నేటి శుభోదయ::తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఏన్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల దుందుభి ని మోగించారు. ప్రథమ సంవత్సరంలో 78 మంది కి 33 మంది (42%), ద్వితీయ సంవత్సరం 72 విద్యార్థిని, విద్యార్థుల లో 46 మంది (63% ) పాసైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మీటికోటి సింహాచలం తెలిపారు.. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు స్వీట్లు పంచి అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఇంతకుమించిన ఫలితాలను సాధించి చూపిస్తామని ,వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నామని అందుకు తగ్గట్లుగా బోధన కూడా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణ ప్రసాద్, రామారావు , బాబు లాల్, వెంకటేశ్వరరావు, లక్ష్మీనరసింహారావు, రమాదేవి ,కిషోర్ బాబు, రాజన్న ,సాంబశివరావు, విజయలక్ష్మి ,నవీన్, కవిత, బోధనేతర,సిబ్బంది, లావణ్య,సుహాసిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సి వి రామన్ లో స్టేట్ టాప్ ఫలితాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంటర్ ఫలితాలలో ఖమ్మం సి వి రామన్ జూనియర్ కాలేజ్ స్టేట్ టాప్ ఫలితాలు సాధించారని రవికుమార్ ఆళ్ళ తెలిపారు . మొదటి సంవత్సరం ఎంపీసీ లో 467/470, 465/470, 465/470, బైపిసి లో 438/440, 436/440, 435/440, సిఈసి లో 479/500, 477/500, రెండో సంవత్సరం ఎంపిసి లో 992 /1000, 990/1000, బైపిసి లో 991/1000, 990/1000, సిఈసి లో 956/1000 సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.

# ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన శ్రీపాద

**శ్రీపాద ఆశయ సాధనలో తనయుల ప్రయాణం**

**నేడు శ్రీపాదరావు 27వ వర్ధంతి**



మంథని, ఏప్రిల్-12,నేటి శుభోదయ:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో దివంగత శాసనసభాధిపతి దుద్దిళ్ళ శ్రీపాదరావు ప్రత్యేక స్థానం సంపాదించారు. ఆయన వ్యక్తిత్వమే ఆయనను ప్రజలకు దగ్గర చేసింది. ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా చేసింది. శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా మనందరం ఆయన సేవలను గుర్తుంచుకోవాలి. 13 ఏప్రిల్ 1999 న ఒక కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామ సమీపంలో ఆయనను నక్సలైట్లు అకారణంగా హతమార్చడం యావత్ రాష్ట్ర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసింది. కొందరు నాయకులు పదవుల వల్ల కాదు, తమ వ్యక్తిత్వం వల్ల గుర్తుండిపోతారు. వారు అందించిన విలువల వెలుగులు మాత్రం చిరస్థాయిగా నిలుస్థాయి. తెలుగు నేలపై అలాంటి వెలుగులు పంచిన నాయకుడు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు. మార్చి 2, 1935న కాటారం మండలం ధన్వాడ గ్రామంలో జన్మించిన ఆయన సర్పంచ్ నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి వరకు ఎదిగారు. న్యాయవాదిగానూ సేవలందించారు. ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన శ్రీపాదరావు బాల్యమంతా పల్లెటూరులోనే గడిపారు. తల్లిదండ్రులు రాధాకృష్ణయ్య, కమలాబాయి విలువలతో కూడిన పెంపకం ఆయన ప్రజా ప్రస్థానానికి పునాదిరాళ్లయ్యాయి. చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉండే ఆయన ధన్వాడలో ప్రాథమిక విద్య, మంథనిలో ఎస్ఎస్సీ పూర్తి చేశారు. ఉన్నత విద్య కోసం హైదరాబాద్ ఆ తర్వాత ఆదిలాబాద్లో పంచాయతీ ఇన్స్పెక్టర్గా పనిచేశారు. పంచాయతీ ఇన్స్పెక్టర్గా పని చేసిన అనుభవం ఆయనకు గ్రామ పరిపాలనపై స్పష్టమైన అవగాహన ఇచ్చింది. అనంతరం నాగ్పూర్లో న్యాయశాస్త్రం చదివి న్యాయవాదిగా సేవలందించారు.వ్యవసాయం చేస్తూ రాజకీయాల్లోకి తండ్రి మరణం తర్వాత శ్రీపాదరావు తన స్వగ్రామానికి తిరిగి వచ్చి వ్యవసాయం చేశారు. ఆ వ్యవసాయమే ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది. రైతు కష్టాలు, పల్లె ప్రజల ఆవేదనలు ఆయనకు ప్రత్యక్ష అనుభవాలయ్యాయి. రాజకీయాల్లోకి రావడానికి ఆయనకు పెద్ద వేదికలు అవసరం కాలేదు. ప్రజలే ఆయనను ముందుకు నడిపించారు. వరుసగా రెండు సార్లు గ్రామ సర్పంచ్గా ఎన్నికై, మహదేవపూర్ సమితి అధ్యక్షుడిగా, మంథని ల్యాండ్ మార్టేజ్ బ్యాంక్ ఛైర్మన్గా పనిచేశారు. ఈ దశలోనే ఆయన ప్రజానాయకుడిగా ఒక్కో మెట్టు పైకెదిగారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు దూరమయ్యే రాజకీయ సంస్కృతికి భిన్నంగా, ఆయన ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండేవారు. నాయకత్వం అంటే హోదా కాదని, బాధ్యత అని ఆయన చెప్పేవారు. 1983లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం మధ్య కాంగ్రెస్ అభ్యర్థిగా మంథని నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ప్రజల విశ్వాసం ఆయనకు రాజకీయ బలాన్ని ఇచ్చింది. మూడు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికై, మంథని నియోజకవర్గ అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేశారు. రహదారులు, సాగునీటి సదుపాయాలు, విద్యా సంస్థలు, సంక్షేమ పథకాలు ఇలా ఆయన రాకతో మంథని రూపురేఖలు మారిపోయాయి. 1990-94 మధ్య ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయనకు లభించిన అత్యున్నత గౌరవం.స్పీకర్ పదవి అంటే కేవలం సభను నడపడం కాదు అందరికీ మాట్లాడే అవకాశం ఇచ్చేవారు. అది ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత. పొలిటికల్ హీట్ ఎక్కువగా ఉన్న కాలంలో కూడా ఆయన నిష్పక్షపాత వైఖరి పాటించారు. పార్టీ భావజాలాన్ని పక్కన పెట్టి, సభను సమతుల్యంగా నడిపి, అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల ప్రశంసలు పొందారు. శ్రీపాదరావు స్పీకర్గా ఉన్న కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సభ్యులు క్రమశిక్షణగా మెలిగేవారు. ప్రజలకు ఉపయోగపడే చర్చలన్నీ గౌరవప్రదంగా జరిగేలా చూసేవారు శ్రీపాద. సభాపతి పీఠం పట్ల ప్రజల్లో ఉన్న గౌరవాన్ని నిలబెట్టారు. అలాగే తన నియోజకవర్గాన్ని మరువలేదు. మంథని అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.నక్సలైట్ల చేతిలో 1994 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజాసేవలో మాత్రం శ్రీపాదరావు వెనకడుగు వేయలేదు. నక్సలిజం ప్రభావం ఉన్న ప్రాంతంలోనూ ప్రజల మధ్యే తిరిగేవారు. హింసకు బదులుగా ప్రజాస్వామ్య మార్గాన్ని విశ్వసించారు. ప్రజల కోసం జీవించిన నాయకుడి జీవితం ఇలా బలవడం తెలంగాణ రాజకీయ చరిత్రలో విషాదం నింపింది. శ్రీపాద మరణానంతరం అవే విలువలతో రాజకీయాల్లో శ్రీధర్ బాబు తండ్రి ఆశయ సాధనకు త్రికరణ శుద్ధితో ప్రజా సేవలో ముందుకు వెళుతున్నారు. తండ్రి స్ఫూర్తితో ఆయన కుమారులు దుద్దిళ్ళ శ్రీధర్బాబు, శ్రీనుబాబులు ముందుకు తీసుకెళు న్నారు. 1999 నుంచి శ్రీధర్ బాబు వరుసగా ఐదుసార్లు మంథని ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల గుండెల్లో చెదరని ముద్ర వేసుకున్నారు. నేటి రాజకీయ వాతావరణంలో విభజన, విమర్శలు, ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్న వేళ, శ్రీపాదరావు జీవితం ఒక స్పష్టమైన సందేశం ఇస్తుంది. అధికారాన్ని సంపాదించడం సులభమే కానీ, విశ్వాసాన్ని సంపాదించడం కష్టమని గ్రహించిన శ్రీధర్ బాబు తనపై కొందరు కావాలని పని కట్టుకొని చేస్తున్న విమర్శలపై ఏనాడు ఘాటుగా స్పందించక పోవడం ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం.

# సామినేని హిమవంతరావు నిబద్ధత , నిజాయితీ కలిగిన ఆదర్శ మూర్తి

**వారి ఆశయాలను, ఆలోచనలు ముందుకు తీసుకెళదాం**

**రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పిఆర్టియు ఖమ్మం జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లా సంఘ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పిఆర్టియు సంఘ వ్యవస్థాపకులు సామినేని హిమంతరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు . పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులు గర్వంగా తలెత్తుకొని తిరిగేలా చేసిన గొప్ప నాయకుడు . సామినేని హిమవంతరావు పిఆర్టియ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు . పిఆర్టియు సంఘ వ్యవస్థాపకులు సామినేని హిమవంతరావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ముందుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు . అనంతరం జిల్లా శాఖ అధ్యక్షులు కట్టా శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ సామినేని హిమవంత రావు తో గత నాలుగు దశాబ్దాల కాలంలో వారితో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు . సామినేని హిమవంత రావు నిబద్ధత నిజాయితీకి నిలువుటద్దమని ఈనాటి తరం వారి నుంచి ఎంతో నేర్చుకోవాల్సింది ఉందని పేర్కొన్నారు . నల్గొండ- ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు సంఘాన్ని స్థాపించి రాష్ట్రం లోని ఉపాధ్యాయ సంక్షేమానికి విద్యారంగ అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని శాసనమండలిలో తొలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పనిచేసి ఉపాధ్యాయులకు ఎన్నో రాయితీలు , ప్రయోజనాలు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు . వారి జీవితం మనందరికీ ఆదర్శమని సంఘస్థాపన నుండి పిఆర్టియు ఎదుగుదలకు అభివృద్ధికి ఎంతో కృషి చేసారని వారి కృషి ఫలితంగానే క్రమశిక్షణ విలువలతో కూడిన పెద్ద ఉపాధ్యాయ సంఘం గా పిఆర్టియు ఎదిగిందని పేర్కొన్నారు . రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నడిబొడ్డున ఇంత పెద్ద సంఘ కార్యాలయాన్ని నిర్మించుకున్న పిఆర్టియు ఖమ్మం జిల్లా కుటుంబ సభ్యులందరికీ రాష్ట్ర శాఖ పక్షాన పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నామని సంఘ కార్యాలయానికి పెద్ద ఎత్తున విరాళాలు అందజేసిన సామినేని హిమవంతరావు కుమారులు రమేష్ కి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్ , ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , నగర మేయర్ నీరజ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ ,హిమవంత రావు , సమకాలీకులు ఉపాధ్యాయ మాస పత్రిక మాజీ ఎడిటర్ కొల్లు మధు సూదన్ రావు , కాంగ్రెస్ నాయకులు పువ్వాల్ల దుర్గా ప్రసాద్ , హిమవంత రావు , కుమారుదు రమేష్ , పిఆర్టియు జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రంగారావు , మాజీ జిల్లా అధ్యక్షులు పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు , ప్రధాన కార్యదర్శి కందుల వెంకట నర్సయ్య , పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు , ఏఐఎఫ్టీవో ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాదరావు , మహబూబాబాద్ నల్గొండ , సూర్యాపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు , రాష్ట్ర , జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు , వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు , కార్యకర్తలు హిమవంత రావు కుటుంబ సభ్యులు , బంధు మిత్రులు పాల్గొన్నారు .

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో డిఎంఏ హవా




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంటర్మీడియట్ ఫలితాల్లో డాక్టర్స్ మెడికల్ జూనియర్ కాలేజీ చెందిన విద్యార్థులు విజయ కేతనం ఎగుర వేశారు. బైపిసి ప్రథమ సంవత్సరం ఫలితాలలో అత్యధికంగా సుజల సాయి శ్రీ 438, మాన్వీ భూదాత 437, ఎన్ స్వాతి 437, ఎం దీప్తి 436, జి. లక్ష్మి తరుణి 434, కె.సాత్విక 433, కె. అశ్విత 433, బి. కీర్తి స్నేహా 432, పి.విద్యాభారతి 432, ఈ. పూజా 431, బి. జెస్విత 431, సిహెచ్. సింధూజా 430 వంటి అద్భుతమైన మార్కులు సాధించారు. అంతే కాకుండా మొత్తం 400 పైన 59 మంది విద్యార్థులు సాధించారు. కేవలం నీట్ కోచింగ్ కి డాక్టర్ మెడికల్ అకాడమీ డిఎన్ఏ నెట్ కోచింగ్ ని ఇస్తూ ఐపిఈ లో కూడా చివరి కొద్ది రోజుల్లో మాత్రమే ఐపిఈ కి కేటాయించి అత్యుత్తమ ఫలితాలు సాధించిందని, దీనికి కృషిచేసిన విద్యార్థిని, విద్యార్థులకు అధ్యాపకులకు ,తల్లిదండ్రులకీ, ఏర్పాటు చేసిన అభినందన సభలో అభినందనలు తెలిపారు. గత సంవత్సరం టి. వెన్నల తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద నీట్ లో 3వ ర్యాంకు తెచ్చిన విషయం విధితమే అంతే కాకుండా ప్రతి సంవత్సరం నీట్లో 100 కు పైగా ఉచితం ఎంబిబిఎస్ సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ డిఎంఏ మాత్రమే. వారం రోజులు మాత్రమే ఇంటర్ సిలబస్కి ప్రిపేర్ అయి ఈ ఘనమైన ఫలితాలు సాధించడం హర్షదాయకం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను యాజమాన్యం, అధ్యాపక , అధ్యాపేకతర సిబ్బందిని అభినందించారు.

# ఇంటర్ పరీక్షా ఫలితాల్లో 'హార్వెస్ట్' విద్యార్థుల విజయ భేరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంటర్ ప్రథమ , ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో తమ విద్యార్థినీ విద్యార్థులు అగ్రశ్రేణి ఫలితాలు సాధించినట్లు 'హార్వెస్ట్' జూనియర్ కళాశాల విద్యాసంస్థల కరస్పాడెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికిగానూ తమ కళాశాల నుండి ప్రథమ సంవత్సర విద్యార్థులు 282 మంది , ద్వితీయ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులు 129 మంది పరీక్షకు హాజరయ్యారన్నారుని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో తమ విద్యార్థి ఎం.పి.సి గ్రూపు నుండి బి. నీరజ్ 467, ఎస్.కె. లాల్బి 467, బి. సాత్వికప్రియ 466, ఎమ్.సాయిదుర్గ 466, ఎస్.కె. మనా తస్నీర్ 465, ఎ. అక్షయ్ 465, టి.బి. నరసింహ 465, బి. కార్తికారెడ్డి 464, ఒ. రిషిలక్ష్మణ్ 464, ఎమ్. రేవంత్ కుమార్ 464, ఎ. కుమార్ నాయక్ 464, టి. హారిక 464, కె. తనుష్క 464, మార్కులు సాధించినట్లు వారు వివరించారు. మొదటి సంవత్సరం ఎం.పి.సి గ్రూపులో గణితం 1ఎ లో 36 మంది, గణితం 1బిలో 55 మంది. భౌతిక శాస్త్రంలో 112. మంది, రసాయన శాస్త్రంలో - 75 మంది వందశాతం మార్కులు సాధించినట్లు వారు తెలిపారు.అదేవిధంగా తమ ద్వితీయ సంవత్సర విదార్థులు ఎం.పి.సి గ్రూపు నుండి కె. రుచిత 993 మార్కులు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఎ. యామిని 992, ఎ.శ్రీకళ 991, జి.కౌసల్య 989, వి. కీర్తిరెడ్డి 988, జి.ప్రణతి 987, జి.శ్రావణ్ కుమార్ 986, ఎన్. సిరిసాన్వి 985, షేక్ మహబూబ్ పాషా 985, వై. యశ్వంత్ 984, పి.సంజయ్ రామస్వామి 984, జి.సమిత్ 982, జి. యశ్మిత 982, పి.కె. రాఘవ చౌదరి 982 మార్కులతో ఎం.పి.సి గ్రూపు నుండి అత్యున్నత మార్కులు సాధించినట్లు వారు వివరించారు. ద్వితీయ సంవత్సరం లో తమ విద్యార్థినీ, విద్యార్థులు గణితం 2ఎ లో 33 మంది, గణితం 2బి లో 34 మంది, వందశాతం మార్కులు, భౌతిక శాస్త్రంలో 39 మంది వందశాతం మార్కులు, రసాయన శాస్త్రంలో - 33 మంది వందశాతం మార్కులు సాధించారన్నారు. తమ కళాశాల నుండి ఇంటర్ మొదటి సంవత్సరం ఎమ్.పి.సి గ్రూప్ నుండి పరీక్ష రాసిన విద్యార్థినీ విద్యార్థులలో 460 మార్కులకు పైగా సాధించినటువంటి వారు 27 మంది విద్యార్థినీ విద్యార్థులు, అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరం ఎమ్.పి.సి గ్రూప్ నుండి పరీక్ష రాసిన విద్యార్థినీ విద్యార్థులలో 900 మార్కులకు పైగా సాధించినటువంటి వారు 69 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండటం హర్షనీయమన్నారు.

ఆదివారం కళాశాల ఆవరణలో 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాడెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి విద్యార్థిని, విద్యార్థులను అభినందించి, భవిష్యత్లో మరిన్ని విజయాలు సాదించాలని అభిలషించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జ్లను, అధ్యాపక బృందాన్ని వారు అభినందించారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


## ఇంటర్ ఫలితాల్లో సర్వజ్ఞ ప్రభంజనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంటర్ ఫలితాల్లో జూనియర్ ఇంటర్ స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాలలో సర్వజ్ఞ కళాశాల విద్యార్థులు నిలిచారని కళాశాల చైర్మన్ ఆర్.వి నాగేంద్ర కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయంలో రాష్ట్ర స్థాయిలోని అత్యున్నత స్థాయి గల అధ్యాపక బృందం, అన్ అకాడమీ ప్రోగ్రాం , ఆహ్లాదకరమైన కళాశాల వాతావరణం, నిరంతర పర్యవేక్షణ పరిమిత సంఖ్యలో విద్యార్థులు అని తెలిపారు. ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో జూనియర్ ఇంటర్ స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాలలో సర్వజ్ఞ కళాశాల విద్యార్థులు నిలిచారని, స్థాపించిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్ర స్థాయి. మార్కులను సాధించిన సర్వజ్ఞ జూనియర్ కాలేజీ ఐఐటీ , జేఈఈ నీట్ లలో సీట్లు సాధనే ధ్యేయంగా స్థాపించిన సర్వజ్ఞ జూనియర్ కాలేజీ లో అతి తక్కువ సమయం ఇచ్చి పరీక్షలకు సన్నద్ధం చేసినప్పటికీ, విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగం లో వై. వెన్నెల 468/470, ఎస్. సాయి మణికంఠ 467/470, బి. తరుణ్ 467/470, వై. అనితర 467/470, జి. అనన్య వెంకట్ 466/470, జి. జ్ఞాన దీప్తి 466/470, వై. గీతా మాధురి 466/470, పి. ఆదిత్య 464/470, బి. హాశ్వంత్ 463/470, ఏ. భవ్య 463/470, ఆర్. సాయితేజ 463/470 మరెందరో విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో ఐ.సాయివిశ్వనద్ 437/440, జ్ఞాన ప్రసూనంబ 435/440, ఎన్. ఆబినందిత 434/440, బి. అశ్విత 433/440 మరెందరో విద్యార్థులు 400కి పైగా మార్కులు సాధించారని తెలిపారు .ఈ విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు అధ్యాపక బృందాన్ని యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నీలిమ , అకడమిక్ డీన్ , ఫిజిక్స్ అధ్యాపకులు జనార్ధన్ , విద్యార్థులను కళాశాల ప్రాంగణంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సీనియర్ , జూనియర్ ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటీశ్వరావు , యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు .సీనియర్ ఇంటర్ ఎంపిటిసి లో విభాగంలో 1000 మార్పులకు గాను కె. కావ్య కళ-995, ఎస్. చందన - 995, ఎస్. నవదీప్- 994, వీ గణేష్- 994, బైపిసి లో విభాగంలో 1000 మార్పులకు గాను జి.ప్రహర్ష 994, బి సాయి కీర్తన - 992, జెఎల్ఎస్ మైత్రేయి -990, జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను బి. ఉదయ్ కిరణ్- 468, సిహెచ్ భావన 468, యు వి ప్రణవి- 468, లోహిత శ్రీ 457, ఎం. శ్రావ్య సాత్విక -467, పి నావిల-467, కి జోష్నా -467, ఆర్ మనీషా- 467, ఎస్ నందిని-467,కె పల్లవి శ్రీ దుర్గ-467, జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 440 మార్కులు గాను ఎల్ లోకేష్- 437, సిహెచ్ ప్రశాంత్ 437, బి సమత-436, 8 అబిల 436, బి జెప్పికా 436, ఎండీ నౌషీన్- 435, బి శ్రావణి-435, ఈ నిహారిక-435, సీ రిత్విక్ రెడ్డి- 435, ఎంఈసి విభాగంలో 500 మార్కులు గాను ఆర్. దీపేక శరణ్య 496, సీఈసీ విభాగంలో 500 మార్కులు గాను ఈ. గీతిక 489 జయేని-488, మార్కులు సాధించారని తెలిపారు. ప్రతి ఏడాది రాష్ట్రస్థాయి అత్యధిక మార్కులు సాధించడం వెనక నిరంతర కృషి విద్యార్థుల సహకారం అధ్యాపకులు ,తల్లిదండ్రుల తోడ్పాటు ప్రధాన కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డిన్. ఏలూరి వంశీకృష్ణ , ఏవో నిరంజన్ , హెచ్ డీలు లక్ష్మణ్ , రాజ శేఖర్ రెడ్డి , అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం ఎస్ఆర్ విద్యార్థుల ప్రభంజనం




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో ఖమ్మంలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అసాధారణమైన మార్కులతో స్టేట్ లెవల్ ర్యాంకులను కైవసం చేసుకున్నారని కళాశాల చైర్మన్ వరదారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రథమ సంవత్సరం జూనియర్ ఇంటర్ విద్యార్థులు ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఏ ఊహిత 467, ఎన్ గీత 467, కే రేణుక 467, ఓ జోష్ణ 467, షేక్ అస్మ 467, ఎం వర్షిత 467, ఇ లిఖిన్ 467 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను పి హేమబిందు 438, డి యోగిత 437, పి ప్రియాంక 437, ఎం వరూధిని 436, షేక్ ఖాజిమ్ థౌసిఫ్ 436, జీ వర్షిత 435, మార్కులు సాధించి స్టేట్ ర్యాంకులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం సీనియర్ ఇంటర్ సెకండియర్ ఫలితాల్లోనూ 1000 మార్కులకు గాను ఎంపీసీ విభాగం లో కె రోహిణి 996, బి ప్రశాంతిక రమ్య 995, సిహెచ్ సాత్విక్ 994,డి పూజిత 994, బైపీసీ విభాగంలో ఎన్ మేధా 990, పి అనన్య 990 మార్కులు సాధించి, విద్యార్థులు సత్తా చాటారని అన్నారు. ముఖ్యంగా ఎంపిసి , బైపిసి విభాగాల్లో అత్యధిక మంది విద్యార్థులు 990 పైచిలుకు మార్కులు సాధించడం విశేషమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో చైర్మన్ వరదారెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, మరియు పక్కా ప్రణాళికతో చదవడం వల్లే తమ విద్యార్థులు ఈ ఘనవిజయం సాధించారని కొనియాడారు. విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో ఎస్ఆర్ గ్రూప్ తన ప్రత్యేకతను చాటుకుందని ఆయన పేర్కొన్నారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, ముఖ్యంగా ఐఐటీ, జేఈఈ , ఎంసెట్ , నీట్ వంటి పరీక్షలకు సిద్ధం చేస్తూనే ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి , సంతోష్ రెడ్డి , సీఈవో సురేందర్ రెడ్డి , డీజీఎం గోవర్ధన్ రెడ్డి , చీఫ్ జోనల్ సదన్ రావు , జోనల్ ఇంచార్జ్ విజయభాస్కర్ రెడ్డి , డీన్ శ్రీనివాస్ రెడ్డి , ప్రిన్సిపల్స్ అశోక్,శ్రీనివాస్,సుధాకర్,బ్రహ్మం , అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## నేడు శ్రీపాద కాలనీలో శ్రీపాద విగ్రహావిష్కరణ

. హాజరుకానున్న మంత్రి శ్రీధర్ బాబు



మంథని, ఏప్రిల్-12,నేటి శుభోదయ:మంథని పట్టణంలో సువిశాలమైన స్థలంలో పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించుకోవడానికి పూర్తిగా సహకరించిన దివంగత శాసనసభాధిపతి దుద్దిళ్ళ శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా శ్రీపాద కాలనీలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కౌన్సిలర్ కుర్ర లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల సరోజన పురుషోత్తం రెడ్డి, బెజ్జంకి డిగంబర్, ఆకుల శ్రీనివాస్, గుండా పాపారావు సిద్ధం రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని విభాగాల కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని వారు కోరారు.

## ఇంటర్ ఫలితాల్లో రెజొనెన్స్ విజయభేరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు నిలిచారని రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్ , కె.శ్రీధర్రావు తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించడానికి పరిష్టమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధనానుభవం కలిగిన మేనేజ్మెంట్ ఈ విజయానికి కారణమని అన్నారు . ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం యం.పి.సి. విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు జె. సాహితి 467/470, షేక్. మదార్ సాహెబ్ 467/470, షేక్. సుజాహత్ అయేషా 467/470, వి. తేజశ్రీ 467/470, షేక్.జవేదానజీరా బేగం 466/470, బి. క్రాంతి చరిత 466/470, వై. హాసిని 466/470, కె. జోషిత 466/470, ఎం. తీర్థ శ్రీ వెన్నెల 466/470, సిహెచ్. గణేష్ 466/470, అరూబా జైనాబ్ 466/470, 460 కి పైగా 98 మంది విద్యార్థులు. 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 419 మంది పైగా ఉండటం విశేషమ అన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బై.పి.సి. విభాగంలో షేక్. ఉమ్మె సాల్మ 437/440, వి.జోషిక 437/440, వి.గీతిక శ్రీ 436/440, ఎండి. అబెద్ 436/440, కె. తేజిత 434/440, డి. తరుణ్ 432/440, పి. భరత్ సంజయ్ 431/440, కె.నవ్య శ్రీ దుర్గేశ్వరి 430/440, వి. శివ నాగేశ్వరి 430/440, ఎండీ సుహానా 430/440, 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 36 మంది అని అన్నారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం యం.పి.సి. విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు ఎం. మన్విత శ్రీ 994/1000, వి. తన్మయి 992/1000, బి. వెంకట శ్రీ వర్షిత 992/1000, డి.హారిక 990/1000, ఎం హాసిని 990/1000,ఎ. వర్షిణి 990/1000, వీరితో పాటు 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 196 మంది పైగా ఉండటం విశేషమని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బై.పి.సి. విభాగంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు షేక్. తరున్నం ఫర్హాన్ 989/1000, కె. హారిక రెడ్డి 988/1000, బి. దివ్యశ్రీ 977/1000, ఎం ధరణి 977/1000,కె. వర్షిత 972/1000, 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 29 మంది ఉన్నారు. ఇంతటి మంచి ఫలితాలు సాధించడానికి చక్కటి ప్రణాళికాబద్ధమైన బోధన వలన మాత్రమే ఇది సాధ్యమైనదని, జాతీయ , రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలలో సైతం అద్భుతమైన ఫలితాలని సాధిస్తూ ఒక విలక్షణమైన విద్యాక్షేత్రంగా వెలుగొందుతూ తన ప్రతిభను చాటుకుంటుందని, రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్రకుమార్ కె.శ్రీధర్రావులు తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ వి. సతీష్, భాస్కరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజి విద్యార్థుల సంచలన ఫలితాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో విజయ పరంపరను కొనసాగిస్తూ అత్యద్భుత ప్రతిభను కనబరిచి అత్యధిక మార్కులతో విజయ ధుందుబి మ్రోగించారని కళాశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు తెలిపారు. ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ కళాశాలలో సీట్ల సాధనే లక్ష్యంగా స్థాపించిన స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ లో ఇంటర్ జూనియర్ ఫలితాలలో విద్యార్థులు బి. ప్రతిభ 467/470, పి. శ్రావ్య 467/470, పి.యల్. శరత్ చంద్ర 467/470, జి.గణేష్ 467/470, కె.గాయత్రి తన్విష 466/470, డి. అఖిల్ 466/470, సి.హెచ్. హాసిని 466/470, జి.ధనుష్ కుమార్ 466/470, జి. అనీష్ రెడ్డి 466/470, షేక్ మహమ్మద్ ఆసిన్ 466/470, బి. విశాలాక్షి 466/470 మార్కులు సాధించారని, 460 పైగా 36, 450 పైగా 57 , 400 పైగా 93 విద్యార్థులు తిరుగులేని ఫలితాలతో విజయధుంధుభి మ్రోగించారని అన్నారు.సీనియర్ ఇంటర్ ఫలితాలలో వై.అక్షిత 992/1000, ఎ.భానుతేజ 989/1000, సి.హెచ్.వి.సాయి పవన్ 989/1000, సి.హెచ్.గాయత్రి 987/1000, సి.హెచ్. హిమజ 986/1000 మార్కులు సాధించి విజయానికి చిరునామాగా నిలిచిన స్టెమ్‌స్పార్క్ విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృదం అభినందించి ఆశీర్వదించారు. ఈసందర్భంగా కళాశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ పోటీ పరీక్షలలో విజయమే లక్ష్యంగా కళాశాలను స్థాపించి సామాన్య విద్యార్థులతో కూడా అసామాన్య ఫలితాలను సాధించగలిగేలా కృషి చేస్తున్నామని, వారికి భవిష్యత్తులో జరగబోయే మెయిన్స్, అడ్వాన్స్, యం.సెట్. వంటి పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరచి, ఐ.ఐ.టి., యన్.ఐ.టి. సీట్లను సాధించి తల్లిదండ్రుల ఆశయాలను సాధించడానికి స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన చేస్తుందని , అత్యుత్తమ మార్కులు సాధించి అది ఉత్తీర్ణులైన విద్యార్థులందరికి అభినందనలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచిన స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ విద్యార్థులను అభినందించి ఉత్తమ ఫలితాలతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా నూతన ఆవిష్కరణలకు ముఖద్వారంగా ఉంటు విద్యార్థులలో మంచి క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు , ఉపాధ్యాయేతర సిబ్బంది , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తం

- పార్కింగ్ ప్లేసులు లేక ప్రజలకు నరకయాతన
- వైరా రోడ్, కస్బా బజార్‌లో తీవ్ర రద్దీ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. నగరంలోని ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ పెరుగుతుండగా సరైన పార్కింగ్ సదుపాయాలు లేకపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ముఖ్యంగా వైరా రోడ్, కస్బా బజార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు దినచర్యగా మారాయి.వైరా రోడ్, కస్బా బజార్ ప్రాంతాలు ప్రధాన వ్యాపార కేంద్రాలుగా ఉండటంతో రోజంతా రద్దీ నెలకొంటోంది. షాపుల ముందు వాహనాలను పార్క్ చేయడం వల్ల రోడ్లు ఇరుకు రోడ్లుగా మారుతున్నాయి.

దీంతో తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో అత్యవసర వాహనాలు కూడా ట్రాఫిక్‌లో నిలిచిపోవడం ఆందోళన కలిగిస్తోంది.వైరా రోడ్‌లో ఆసుపత్రులు అధికంగా ఉండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. రోగులు, వారి బంధువులు వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ పూర్తిగా స్థంభించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అంబులెన్స్‌లకు కూడా సరైన మార్గం దొరకని పరిస్థితులు తరచూ కనిపిస్తున్నాయి. ఇక నగరంలోని పలు ప్రాంతాల్లో తోపుడు బండ్లు, చిన్న వ్యాపారులు రోడ్లను ఆక్రమించుకుని వ్యాపారం నిర్వహించడం కూడా ట్రాఫిక్ సమస్యను మరింత పెంచుతోంది. ఫుట్‌పాత్‌లు ఆక్రమించబడటంతో పాదచారులు రోడ్లపైనే నడవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఇంతటి సమస్య ఉన్నప్పటికీ ట్రాఫిక్ నియంత్రణలో అధికారుల వైఖరిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పీక్ అవర్స్‌లో సరైన ట్రాఫిక్ నిర్వహణ లేకపోవడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం, అక్రమ పార్కింగ్‌పై నిర్లక్ష్యం వహించడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. మత్తు పదార్థాలకు అలవాటే అలవాటు పడ్డ యువత తమ పండ్లకు సైలెన్సర్ తీసివేసి రైల్వే అంటూ విచ్చలవిడిగా డ్రైవింగ్ చేస్తున్నప్పటికీ పట్టించుకోని ట్రాఫిక్ సిబ్బంది దీంతో వారితో పాటు ఏమీ ఎరగని బాటసారి సైతం తమ అమూల్యమైన ప్రాణాలను బలిగా పెట్టవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రధానంగా ముస్తాఫానగర్ మమతా రోడ్, పాత బస్టాండ్ వరకు వైపు, కొత్త బస్టాండ్ త్రీ టౌన్ ప్రాంతం సారథి నగర్, ప్రకాష్ నగర్ తదితర ప్రాంతాలలో గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించి అర్ధరాత్రి వరకు రోడ్లు పై వారు చేస్తున్న ఆగడాలు లెక్కలేనన్ని. రోడ్డుమీదికి మహిళలు చిన్నారులతో పాటు పురుషులు సైతం వారికి ఎదురు చెప్పాలంటేనే భయపడుతున్నారు. తమ వైపు ఏ తప్పు లేనప్పటికీ వారిని ప్రశ్నించాలంటే వారు ఏ విధంగా స్పందిస్తారో తమకు తమ కుటుంబ సభ్యులకు ఎప్పుడైనా హాని తలబెడతారన్న ఆందోళనతో ఏమీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి.

వీటన్నిటికీ అడ్డుకట్ట వేయాలంటే ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరించి అల్లరి మోకపై చట్టరిచ్చ చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. అల్లరి మూకల ఆగడాలను అరికట్టేందుకు, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ప్రధాన ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు, రోడ్లపై ఆక్రమణల తొలగింపు, ట్రాఫిక్ పోలీసుల సంఖ్య పెంపు, వైరా రోడ్, కస్బా బజార్ తదితర ప్రాంతాలలో ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక అమలు చేయాలని సూచిస్తున్నారు. ఖమ్మం నగర అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య ప్రధాన అడ్డంకిగా మారుతున్న నేపథ్యంలో, ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి కార్మికుడు కార్మిక శాఖ అందజేసే గుర్తింపు కార్డులు తీసుకోవాలి

**సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమీషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగ్ రావు**

**తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి నర్సింహ్మారెడ్డి**




రాజేంద్రనగర్,ఏప్రిల్12(ఏంటి శుభోదయ):ఏఐటియుసి,తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాజేంద్రనగర్ మండలం సమితి ఆధ్వర్యంలో లేబర్ కార్డులు,ఈ శ్రమ కార్డుల పంపిణీ చేయడం జరిగింది.సిపిఐ రాజేంద్రనగర్ మండలం కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన మండల కార్యాలయం ఎఆర్ దేవరాజ్ భవన్ లో జరిగిందిఈ కార్యక్రమనికి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని వారు మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ..

భవన నిర్మాణ కార్మికులు రాజేంద్రనగర్ మండలంలో వివిధ లేబర్ అడ్డాలో లేబర్ కార్డు లేకుండా చాలా మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని,భవన నిర్మాణ కార్మికులు అందరూ లేబర్ కార్డులు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులు ఎలా లబ్ధి పొందాలో వారు వివరించారు.

భవన నిర్మాణం కార్మికులు లేబర్ అడ్డాలు మండలంలో రాజేంద్రనగర్ లేబర్ అడ్డా హైదర్గూడా లేబర్ అడ్డా చింతల్ మెట్ లేబర్ అడ్డా బుద్వేల్ లేబర్ అడ్డాల నుంచి భవన నిర్మాణ కార్మికులకు రాజేంద్రనగర్ మండల సిపిఐ మరియు బిఓసి తరఫున 100 మందికి లేబర్ కార్డులు ఇప్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి జె విజయ ఆనంద్ గౌడ్,మండల కౌన్సిల్ సభ్యులు కృష్ణ,గంగారావు,మధు,నరసింహ,భవన నిర్మాణ కార్మికులు అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ మండల నాయకుడు ఎం ఎన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలి

**శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులకు ఆహ్వాన పత్రిక అందజేసిన కోరిన నిర్వాహకులు.**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 12(నేటి శుభోదయ):హిందూ ఐక్యతను బలోపేతం చేయడం,సాంప్రదాయ విలువలను కాపాడడం లక్ష్యంగా రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్‌లో ఈ నెల 19న సాయంత్రం 5:30 గంటలకు శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు సమ్మేళన కమిటీ అధ్యక్షులు బి.కుమార్,ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు సి.చంద్రమౌళి గౌడ్,బండారి బాలకృష్ణ,తెలిపారు.ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులకు హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో హిందూ భక్తుల,ప్రజలు హాజరుకావాలని కోరుతున్నారు.గ్రామస్థుల్లో ఇప్పటికే ఈ కార్యక్రమంపై విశేష ఆసక్తి నెలకొంది.హిందూ సమాజంలో ఐక్యత,పరస్పర సహకారం,సాంస్కృతిక పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగాశ్రీశ్రీశ్రీ శంకర్ స్వామీజీ శ్రీమాణికేశ మహాసంస్థానం దామర్చేడ్,తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు,బ్రహ్మర్షి రేవల్లి రాజుశర్మ చండీ ఉపాసకులు భక్తిటీవీ కోటి దీపోత్సవ ప్రధాన పురోహితులు,ముఖ్య వక్త డాక్టర్.వేద ప్రకాష్,మహిళ వక్తలు జి.ప్రసన్నలక్ష్మి,ప్రముఖులు పాల్గొని హిందూ ధర్మ పరిరక్షణ,సంస్కృతి గొప్పతనం,యువత బాధ్యతలపై ప్రసంగాలు చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.భద్రతా చర్యలు,పార్కింగ్ సదుపాయాలు,తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించేందుకు నిర్వాహకులు చర్యలు చేపడుతున్నారు.సమ్మేళనం శాంతియుతంగా,విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నారు.ఈ నేపథ్యంలో బుద్వేల్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కోరని శ్యామ్,కోరని నరేందర్,దేవులపల్లి భాస్కరరావు,ఓగిరాల హరికిషన్,ఎం.సురేష్,రమేష్,రిపోర్టర్ రామకృష్ణ,రాజేందర్,నర్సింగ్ రావు,దయానంద్,సమ్మేళనం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## నేడే మూసి బాధితుల నిరసన

రాజేంద్రనగర్,ఏప్రిల్ 12(నేటి శుభోదయ):గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరిట మూసి నది వెంట ఉన్న రైతుల భూములను,ప్రభుత్వం గుంజుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ నేడు 13 సోమవారం ఉదయం 10గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుంది.ఈ నిరసన కార్యక్రమంలో స్థానికులు రైతులు,బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.ఈ నిరసన కార్యక్రమాన్ని కవర్ చేయడానికి మీడియాను స్థానికులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం.ఈ నిరసనలో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పి.కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొంటున్నారు.స్థానికుల పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా ఎమ్మెల్యే.



ఏన్కూర్, నేటి శుభోదయ:::ఏన్కూర్ మండల పరిధిలోని గార్లొడ్డు గ్రామ సర్పంచ్ భూక్యా సర్ని, లాలు దంపతుల కుమారుడు చందులాల్- సక్కుబాయి వివాహ వేడుకకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ ఎస్సై సంధ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లే ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, జిల్లా సెక్రెటరీ లు తంబళ్ల సామేల్, కొప్పుల ప్రభావతి రెడ్డి,మేడ ధర్మారావు, గాలి బ్, చందమామ నరసింహారావు, వివిధ గ్రామ సర్పంచులు, మండల అధికారులు, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టానికి కిరీటం ఎంపిసి లో మెరిసిన సోదరీమణులు





కేశంపేట, నేటి శుభోదయ : కేశంపేట మండలం కాకునూరు గ్రామానికి చెందిన ఎల్లయ్య-భూదేవి దంపతులు కూలి పనులు చేస్తూ తమ కుటుంబాన్ని పోషిస్తూ, పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలని కృషి చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, తమ కుమార్తెల చదువుపై ఎప్పుడూ రాజీ పడలేదు. వారి కష్టం, పట్టుదలతో పెరిగిన కుమార్తెలు అక్షిత శ్రీ మరియు జ్యోత్స్న శ్రీ ఇంటర్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు పొందారు.అక్షిత శ్రీ ఎంపిసి విభాగంలో 454/470 మార్కులు సాధించగా, జ్యోత్స్న శ్రీ ఎంపిసి లో 946/1000 మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు. కమ్మదనం గురుకులంలో చదువుకున్న ఈ సోదరీమణులు తమ కృషితోనే ఈ విజయాన్ని అందుకున్నారు. వారి విజయం కుటుంబానికే కాకుండా మొత్తం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఈ సోదరీమణులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు మరింత ఉజ్వాలంగ ఉండాలని ఆకాంక్షించారు. పేదరికాన్ని లెక్కచేయకుండా లక్ష్యసాధన కోసం కష్టపడితే ఏదైనా సాధ్యమేనని ఈ సోదరీమణులు నిరూపించారు. వారి కథ అనేక మందికి ప్రేరణగా నిలుస్తోంది.

## కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే

**ఎస్. జీకంపెనీని మూసివేసి మా 5 గ్రామాల ప్రజలను కాపాడండి.**

**బంటారం సులోచన గణేష్ గౌడ్ , ఈదులపల్లి గ్రామ సర్పంచ్.**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 12: ఈదులపల్లి గ్రామ సర్పంచ్గా, నా గ్రామ ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు కోసం కలెక్టర్ గారిని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డును , ప్రభుత్వ అధికారులను స్పందించమని వెంటనే +జీ కంపెనీని మూసివేసి మా 5 గ్రామాల ప్రజలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాను అని బంటారం సులోచన గణేష్ గౌడ్ అన్నారు. ఇంతకుముందు ఉన్న మాజీ రాజకీయ నాయకుల స్వార్థం వల్లనే ఈ కంపెనీ మన ఊరిలోకి వచ్చింది. అని ఆనాటి తప్పిదానికి ఈరోజు ఐదు గ్రామాల ప్రజలు ఈ దుస్థితిని అనుభవిస్తున్నారు. ఆ దుస్థితి మాకు వద్దు అన్నారు. ఈ కంపెనీ పొగ గొట్టాల నుండి 24 గంటలూ వస్తున్న నల్లటి విషపు పొగతో మా ప్రజలు ఊపిరి పీల్చుకోలేకపోతున్నారు అని, ఈ కాలుష్యం వల్ల మన ఊరే కాదు, చుట్టుపక్కల ఉన్న 5గ్రామాల ప్రజలు క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్నారు అని, ఇంతకుముందు ఈ విష వాయువులు పీల్చి మా పశువులు, మూగజీవాలు చనిపోయిన ఘటనలు కోకొల్లలు అన్నారు, కనుక ఈ పరిశ్రమను తక్షణమే మూసి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలారా, ఇది రాజకీయ సమస్య కాదు - మన ప్రాణాల సమస్య. మాజీ నాయకులు చేసిన తప్పును సరిదిద్దుకుందాం. పార్టీలకు అతీతంగా మనమంతా ఏకమై, ఈ కంపెనీని మన గడ్డ మీద నుండి తరిమికొడదాం., ఏకమవుదాం - పోరాడుదాం - మన ఊరిని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు..

## హైదరాబాద్‌లో మెరిసిన కొండారెడ్డిపల్లి విద్యార్థి



కేశంపేట, నేటి శుభోదయ: హైదరాబాద్ హస్తినపురంలోని శ్రీ మేధా కాలేజీలో కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి వలకొండ అఖిల్ ప్రతిభతో మెరిశాడు. వలకొండ రాఘవేంద్ర కుమారుడైన అఖిల్, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచాడు.అఖిల్ సాధించిన ఈ అద్భుత విజయంపై కాలేజీ యాజమాన్యం,అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే ఎవరైనా విజయాన్ని అందుకోవచ్చని అఖిల్ తన ఫలితాలతో నిరూపించాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు నగరంలో విద్యలో రాణించడం పట్ల కొండారెడ్డిపల్లి గ్రామ ప్రజలు గర్వం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో అఖిల్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నారు.ఈ విజయానికి తాతయ్య, నానమ్మ, బాబాయ్‌ల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వమే కారణమని అఖిల్ వినయంగా తెలిపాడు.

## బోనకల్ స్టడీ సర్కిల్లో ఆదివారం పాఠాలు

**సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి**



- మదుపల్లి గోపాలరావు బోనకల్, ఏప్రిల్ 12 :: బోనకల్ మండల కేంద్రంలో ఆదివారం స్టడీ సర్కిల్ సమావేశం జరిగింది. సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ముఖ్య అతిథిగా పాల్గొని పాఠాలు బోధించారు. "దళిత క్రిస్టియన్లకు రిజర్వేషన్లు వర్తించవు సుప్రీంకోర్టు తీర్పు" అనే అంశంపై విశ్లేషణాత్మకంగా వివరణ ఇచ్చారు. అలాగే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఆయన జీవిత విశేషాలు, సేవలను వివరించారు.ఈ స్టడీ సర్కిల్‌లో పాల్గొన్నవారు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, చలమల హరి కిషన్ రావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, గుగులోతు నరేష్, గండు సైదులు, ఉప్పర శ్రీను, చేపూరి వెంకటేశ్వర్లు, గద్ద రామారావు, సుందర్ రావు తదితరులు హాజరయ్యారు.



# ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**12వ వార్డులో 3 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం**

**వార్డులో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందేలా చూస్తాం**

**కౌన్సిలర్ కళ్యాణ్ కార్ దిలీప్ కుమార్**

**హాజరైన మున్సిపల్ చైర్మన్ బస్వం, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, సీనియర్ నేత ఎం. డి. ఇబ్రహీం, కౌన్సిలర్లు పెంటయ్య, ప్రవీణ్ కుమార్, అప్పి, ముబారక్, తదితరులు.**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 12 :అర్హులైన ప్రతి పేదవాడికి సొంత గూడు కల్పించి, వారి ముఖాల్లో చిరునవ్వులు చూడటమే ప్రజా ప్రభుత్వ అసలు లక్ష్యమని షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో నూతనంగా నిర్మించిన మూడు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి సామూహిక గృహప్రవేశాలు చేయించారు. అనంతరం ఇంట్లో పూజా కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. గతంలో నిలిచిపోయిన పేదల సొంతింటి కలను ఇందిరమ్మ రాజ్యంలోనే సాకారం చేస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ పథకం వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు, ప్రస్తుతం ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలతో పేద ప్రజల మోములో చిరునవ్వులు చూస్తుంటే తమకు చాలా సంతోషకరంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యేగా పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

**వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : కౌన్సిలర్ కళ్యాణ్ కార్ దిలీప్ కుమార్**

స్థానిక కౌన్సిలర్ కళ్యాణ్ కార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. 12వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని అన్నారు. వార్డులో ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు చేరేలా క్షేత్రస్థాయిలో పని చేస్తామని, ముఖ్యంగా గృహనిర్మాణం, డ్రైనేజీ, తాగునీరు వంటి కనీస సౌకర్యాల కల్పనలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. నేడు మూడు కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అట్టహాసంగా జరిగిన గృహప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక నేతలు రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే అండతో మా వార్డు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి. ఇబ్రహీం, కౌన్సిలర్లు పెంటయ్య, ప్రవీణ్ కుమార్, అప్పి, నాయకులు ముబారక్, సీనియర్ కార్యకర్త సత్తయ్య, మల్లేష్, అఫ్సర్, రమేష్, రాహుల్, జయంత్, మణికంఠ తదితరులు పాల్గొని లబ్ధిదారులను అభినందించారు.

# సమస్యలున్నాయి సారు.. పరిష్కరించాలి మీరు

**కమ్మదనం గురుకుల కళాశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు..**

**సమస్యలు వివరించిన ప్రిన్సిపల్ శారద..**

**ఎమ్మెల్యే ద్వారా పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే హామీ.. ఇదే నెలలో చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకొని గురుకులాన్నీ సందర్శించిన టిడిపి బృందం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 12:కళాశాలలో ఏ సమస్య ఉన్న ముందుకు వచ్చి పరిష్కరిస్తారు.. ఎప్పుడు సమస్యలు ముందుంచినా తక్షణమే స్పందిస్తారు.. మరికొన్ని సమస్యలు మీ ముందు ఉంచుతున్నాం.. పరిష్కరించాలి సార్.. అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కమ్మదనం గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శారద మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులుకు మొరపెట్టుకున్నారు. దివారం మాజీ ఎమ్మెల్యే కమ్మదనం పరిధిలోని గురుకుల కళాశాలను సందర్శించారు. ఏప్రిల్ 20న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన ఉండడంతో ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ నియోజకవర్గంలో జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ముఖ్యంగా గురుకుల పాఠశాల ఏర్పాటు తదిత అంశాలను ఆయన ప్రజలకు గుర్తు చేసే విధంగా గురుకులాన్ని టిడిపి, మీడియా బృందంతో కలిసి సందర్శించారు. ఆనాటి ఆనవాళ్లను చూసి ఆయన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో కుక్కలు బెడద ఎక్కువగా ఉందని, మున్సిపాలిటీకి సమాచారం ఇచ్చినా స్పందన లేదని వివరించారు. ఇప్పటికీ ఇద్దరిని కుక్కలు కరిచాయని గుర్తు చేశారు. అదేవిధంగా కళాశాలకు 9 సీసీ కెమెరాలు అవసరం ఉండగా, ప్రస్తుతం నాలుగు మాత్రమే పనిచేస్తున్నాయని తెలిపారు. కళాశాలలో ఉన్న విద్యార్థులకు కనీసం 30 కంప్యూటర్లు అవసరం అని, ఇక్కడ 6 కంప్యూటర్లు మాత్రమే పనిచేస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా గ్రంథాలయ గదిలో పెచ్చులు ఊడిపోయి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని గుర్తు చేశారు. దీనిపై మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు స్పందిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ద్వారా కళాశాలలో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**నిజాయితీగా ఉండండి..**

ప్రభుత్వం ఎంతో కష్టపడి ఖర్చులను భరిస్తూ విద్యార్థులను చదివిస్తుంది. విద్యార్థులు చక్కగా చదువుకొని తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు విద్యార్థులకు సూచించారు. పదవ తరగతిలో శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల గౌరవం, ఉపాధ్యాయుల పట్ల భయం ఉన్నవాళ్లే చక్కగా చదువుకుంటారని అన్నారు. ఇంట్లో నాన్నమ్మలను, తాతయ్యలను బాగా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అవసరం ఉన్న తాను ముందుండి సహకరిస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. పదవ తరగతి విద్యార్థులు కూడా నూటికి నూరు శాతం ఫలితాలను సాధించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మాజీ ఎంపీపీ చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, గంధం ఆనంద్, అంజయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..



## వదిలేదు లేదు, ప్రతి బొగ్గు గనిలో మళ్లీ అగ్ని మండిస్తాం

**-- సీఎం రేవంత్ కు కేటీఆర్ వార్నింగ్**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సీఎం రేవంత్ ఫ్యామిలీ రాష్ట్రాన్ని దోచుకుంటోందని ఆరోపించారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామన్న సీఎం రేవంత్, 30 నెలలు అయినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆదిలాబాద్ లో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోతే బొగ్గు గనిలో అగ్గి మండిస్తామని హెచ్చరించారు కేటీఆర్.రేవంత్ రెడ్డి నికృష్టమైన రాజకీయం చేస్తున్నారు. మంత్రి, ఎంపీ కౌన్సిల్ హాల్ లోనే ఉన్నారు. బీఆర్ఎస్ మహిళా కౌన్సిలర్లతో కాంగ్రెస్ కౌన్సిలర్లు వచ్చి అసభ్యంగా ప్రవర్తిస్తే చిరు కనవ్వులు చిందిస్తూ కూర్చున్నారు తప్ప మంత్రి కానీ, ఎంపీ కానీ కనీసం వారిని ఆపే ప్రయత్నం కూడా చేయలేదు. ఇంత గలీజు రాజకీయం చూడలేదు. ఇంత నికృష్టమైన రాజకీయం చేసి వారు ఏం సాధిద్దామని అనుకుంటున్నారో తెలియడం లేదు.నాడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, సీఎల్పీ లీడర్ గా ఉన్న భట్టి విక్రమార్క, మీరిద్దరే సంతకాలు పెట్టారు, మీరిద్దరూ గ్యారెంటీ కార్డులు అంటూ ఇంటింటికి వచ్చారు. మీరిద్దరే కదా జేమ్స్ బాండ్ లెక్క బాండ్ పేపర్ల మీద సంతకాలు పెట్టింది. నూరు రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. 30 నెలలు అవుతున్నా ఎందుకు అమలు చేయలేదు? 30 నెలలు అవుతున్నా 6 గ్యారెంటీలు అమలు కాకపోతే మిమ్మల్ని ఏమనాలి? ముఖ్యమంత్రి ముఖ్యమంత్రిలా లేరు. మంత్రి మంత్రిలా లేరు. ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేల లెక్క లేరు. మొత్తం అంతా ఒకే దుకాణం పెట్టారు.దోచుకో, దాచుకో స్కీమ్ నడుస్తోంది. ఏది దొరికితే అది దోచుకోవడం, తీసుకెళ్లి దాచుకోవడం. చాలా సిగ్గుచేటు. ముఖ్యమంత్రి మొత్తం కుటుంబం రాష్ట్రంలో దోపిడీకి పాల్పడుతోంది. దమ్ముంటే నీ బావమరిది సృజన్ రెడ్డి మీద వెంటనే ఒక సిట్, ఏసీబీ విచారణ వేయ్. ఎవరు దొంగనో, ఎవరు దొంగతనం చేశారో బయటకు వస్తుంది. మీరు వేయాల్సిన విచారణలు మేము ఇచ్చిన 16వేల ఉద్యోగాల మీద కాదు. ముందు ఇక్కడ మెడికల్ బోర్డు పెట్టింది. లేదంటే సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తాం. ప్రతి బొగ్గు గనిలో మళ్లీ అగ్ని మండిస్తాం వదిలేది లేదు" అని సీఎం రేవంత్ ని హెచ్చరించారు కేటీఆర్.

## ఇంటర్ లో సత్తా చాటిన విద్యార్థినిలను సన్మానించిన విద్యార్థి సంఘం నాయకుడు డిగంబర్



మంథని, ఏప్రిల్-12, నేటి శుభోదయ: ఇంటర్ ఫలితాల్లో ప్రైవేటు కాలేజీలకుఏమాత్రం తీసిపోని విధంగా మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న ఎంపీసీలో అత్యధిక మార్కులు సాధించిన గుండోజు శ్రీజ, పెండ్యాల శ్రీనిధి లను విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆదివారం ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను గుండోజు శ్రీజ 987, పెండ్యాల శ్రీనిధి 975 మార్కులు సాధించి బాలికల పాఠశాలలో ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించగా డిగంబర్ సన్మానించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చదివి ఇలాంటి ర్యాంకులు సాధించడం స్ఫూర్తిదాయకమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని బీసీ, ఎస్సీ విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని ఆయన కోరారు. ఈ విద్యార్థుల తల్లిదండ్రులను, అధ్యాపకులను ఆయన అభినందించారు.

## మల్లారెడ్డి పల్లి లో ఘనంగా శ్రీ హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



గజ్వేల్ నియోజకవర్గం 12 ఆదివారం ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ హనుమాన్ స్వామి, నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ విజయలక్ష్మి - యాదగిరి మాట్లాడుతూ గ్రామంలోని పురాతన హనుమాన్ ఆలయం పునర్నిర్మాణం, స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, గత నాలుగు రోజులుగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు కన్నుల పండుగగా గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, స్వామివారి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులు, పురోహితులు రవీంద్ర శర్మ,గురుస్వామి అంజా గౌడ్, దాతలు, గ్రామస్థులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## ప్రసన్నంగా స్వర వల్లరి



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: లక్ష్మీప్రసన్న కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నా గొంతు శృతిలోనా ..శీర్షికన సినీ స్వర వల్లరి ఉత్సాహభరితంగా జరిగింది.సంస్థ వ్యవస్థాపకురాలు వి.లక్ష్మీప్రసన్న స్వీయ పర్యవేక్షణలో జరిగిన ఈ సినీ సంగీత గాన వల్లరిలో గాయకులు లక్ష్మీప్రసన్నతో పాటు పున్నయ్య,శేఖర్ బాబు, లక్ష్మీనారాయణ, ఖాశీం, గణపతిరాజు, ఎస్వీ రమణ, ఎం.నాగభూషణం, తుంగ వెంకటేశ్వర్లు, ఇశ్రాయేలు,వంజా మాలతి, దేవమణి, శ్రీదేవి, శకుంతల, కృష్ణశబరి తదితరులు ఆలపించిన గీతాలు ప్రేక్షకులను అలరించాయి.సభా కార్యక్రమం అనంతరం తిరిగి స్వర వల్లరి ప్రారంభమై ప్రేక్షకులను రంజింపజేసింది.

## రాంసాగర్ లో సీతారామచంద్ర ఆలయ వార్షికోత్సవ వేడుకలు



గజ్వేల్, 12 ఆదివారం ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రామ్ సాగర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు ఆదివారం స్వామివారి కల్యాణం, రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, ఆలయ వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామివారి కృప ఉంటుందని అన్నారు, స్వామివారి కల్యాణం, రథోత్సవం భారీ భక్త జనసంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహణ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ , పాలకవర్గం, ముదిరాజ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో
## జాగృతి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



జహీరాబాద్ 12 ఏప్రిల్ నేటి శుభోదయ వికారాబాద్ :ఇంటర్ పరీక్షల ఫలితాల్లో జహీరాబాద్ పట్టణంలోని జాగృతి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట ఫలితాలు సాధించారు. కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాలు సాధించడం ద్వారా కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు.ఎంఈసీ విభాగంలో బెజుగం సింధు 500 మార్కులకు గాను 496 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం దక్కించుకుంది. ఎంపీసీ విభాగంలో సాదియా నౌషీన్ 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడవ స్థానం మరియు పట్టణంలో మొదటి స్థానం సాధించింది. బీపీసీ విభాగంలో శివాని 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడవ స్థానం, మధురిక 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించి రాష్ట్రంలో నాల్గవ స్థానం సాధించారు.ఇతర విద్యార్థుల్లో నవ్య ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించగా, స్నేహ సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను 480 మార్కులు సాధించి ప్రతిభ చాటుకున్నారు.ఈ విజయ సందర్భంగా కళాశాల చైర్మన్ ముద్దడి సుభాష్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ ఉదయభాను, నవీన్ కుమార్, డైరెక్టర్లు అనిల్, రాకేష్, క్రాంతి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం, విద్యార్థుల పట్టుదల ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

# కొన్ని చోట్ల దేవుళ్ల ఫొటోలతో మాయం

**- మరికొన్ని చోట్ల పిల్లల ఫొటోలతో సెట్ మెంట్**

**- మరో చోట ఎడమ చేయి ఎత్తితే ఆడపిల్ల అని అర్థం, కోడ్ భాషతో అక్రమాలు**

**గైనకాలజిస్ట్ సిఫార్స్ లేకున్నా స్కానింగ్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ టెస్టులు చేయొద్దని ఆఫీసర్లు హెచ్చరిస్తున్నా, సెంటర్లను సీజ్ చేస్తున్నా నిర్వాహకులు మాత్రం మారడం లేదు. ఇది ఇప్పుడు ప్రతి చోటా వ్యాపారం కావడంతో వారి సంపాదన మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. డబ్బుల కోసం, హాస్పిటల్స్ ఇచ్చే కమిషన్ల కోసం కడుపులో ఉన్నది అమ్మాయో, అబ్బాయో చెప్పేస్తున్నారు. స్కానింగ్ సెంటర్లలో ఫొటోలు సహా ఎలాంటి చిహ్నాలు ఉండకూడదు. కానీ చాలా సెంటర్లలో సీతారాములు, పార్వతీపరమేశ్వరులు, బాల బాలికల ఫొటోలు పెడుతున్నారు. గైనకాలజిస్ట్ సూచించిన స్కాన్ మాత్రమే తీయాల్సి ఉండగా సెంటర్ల నిర్వాహకులు డబ్బుల కోసం లింగ నిర్ధారణ పరీక్షలు సైతం చేస్తున్నారు. కడుపులో ఉన్నది అమ్మాయో, అబ్బాయో చెప్పేందుకు ప్రత్యేక సైగలు, కోడ్ లాంగ్వేజ్ వాడుతున్నారు. కడుపులో ఉన్నది అమ్మాయి అయితే హిందువులకు 'సీత' ఫొటో, ఇతర మతస్తులైతే వారి మతాలకు చెందిన ఆడవారి ఫొటోలను చూపుతున్నట్లు ఇటీవల ఖమ్మం జిల్లా లో అక్కడి డీఎంహెచ్‌వో అధికారులు గుర్తించారు. మరికొన్ని చోట్ల బాలికల ఫొటో చూపుతుండగా, ఇంకా కొన్ని చోట్ల లెఫ్ట్ హ్యాండ్‌ను చూపిస్తున్నట్లు తెలిసి షాక్ అయ్యారు. ఈ కోడ్ విషయాన్ని గర్భిణికి ముందుగానే చెప్పేస్తుండడంతో సెంటర్ల నిర్వాహకులు చూపిన ఫొటోలు, సైగల ఆధారంగా కడుపులో ఉన్నది ఎవరో తెలిసిపోతోందని పసిగట్టారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని అవసరం ఎంతైనా ఉంది మరి.

# వివాహ వేడుకలో ఆశీర్వాదాలు ఆర్గానిక్ దావా చాయ్ ప్రారంభోత్సవంలో అర్ధ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు





వికారాబాద్ 12 ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు మునిసిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి సామాజిక కార్యక్రమాలలో భాగంగా పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా కొండ బాలకృష్ణా రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వివాహ శుభకార్యానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వారి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వికారాబాద్‌లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ప్రారంభమైన "ఆర్గానిక్ దావా చాయ్" దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడం చాలా అవసరమని పేర్కొంటూ, ఆరోగ్యానికి మేలు చేసే ఆర్గానిక్ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ ఎస్ ప్లీనరిని విజయ వంతం చేయాలి



ఖమ్మం, నేటి శుభోదయ ఈనెల 19న ఖమ్మం మమత గ్రౌండ్స్ నందు జరుగు బీఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీ విజయవంతం చేయాలని కోరుతూ రఘునాథపాలెం మండలం ముఖ్యనాయకుల సమావేశం మంచుకొండ నందు మండల అధ్యక్షుడు వీరు నాయక్ అధ్యక్షతన ఆదివారం జరిగింది.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లక్షణ్ నాయక్ తదితరులు మాట్లాడుతూ రఘునాథపాలెం మండలం నుండి అత్యధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ బలోపేతం కోసం ఈ ప్లీనరి కార్యకర్తల్లో ఉత్సాహన్ని నింపుతుందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్లు శంకర్,రవీందర్,మూర్తి,ప్రేమ్





కుమార్,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసి భద్రయ్య,వైస్ సర్పంచ్ రవి,మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు దొంతు సత్యనారాయణ,తాత వెంకటేశ్వర్లు,చెన్నబోయిన సైదులు,సూర్య,డేవిడ్,దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల దందా ఆగేదెప్పుడు..




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం తెలంగాణలో వైద్య సేవల పరంగా హైదరాబాద్ తర్వాత ముఖ్య కేంద్రంగా ఎదిగినప్పటికీ, ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రుల అక్రమాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా మాత్రమే కాకుండా నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి కూడా రోగులు భారీగా ఖమ్మంకు వస్తున్నారు.ఈ నేపథ్యంలో నగరంలో పుట్టగొడుగుల్లా ప్రైవేట్ ఆసుపత్రులు పెరిగిపోయాయి. అయితే వీటిలో చాలావరకు కనీస ప్రమాణాలు కూడా పాటించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న స్థాయి ఆసుపత్రులే సూపర్ స్పెషాలిటీ పేర్లు పెట్టుకుని ప్రజలను ఆకర్షిస్తూ, అవసరం లేని పరీక్షలు, చికిత్సలు సూచించి భారీ మొత్తంలో బిల్లులు వేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.కొన్ని ఆసుపత్రుల్లో ఆపరేషన్ థియేటర్ల పరిస్థితి కూడా ఆందోళన కలిగించే స్థాయిలో ఉందని సమాచారం. శుభ్రత లోపం, పాత పరికరాల వినియోగం, ఇన్ఫెక్షన్లకు దారితీసే పరిస్థితులు ఉండటంతో రోగుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇంకా ఆసుపత్రి గదుల్లో బూజు పట్టి అనుచిత వాతావరణం ఉండటం రోగుల మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతోందని స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైద్య శాఖ అధికారుల పనితీరుపై కూడా ప్రజల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని ఆసుపత్రులపై దాడులు జరిగినప్పటికీ, అవే ఆసుపత్రులు తిరిగి యథావిధిగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అరకొర దాడులతో ఆసుపత్రులను మూసివేసినప్పటికీ లోపాకార ఒప్పందాలతో మళ్లీ వాటినే తెరుస్తూ యథావిధిగా నడిపిస్తున్నారు. పేరుకే వైద్యాధికారులు దాడులు చేస్తున్నప్పటికీ వాటిని యాజమాన్యాలు అసలు పట్టించుకోవడమే లేదనీ తిరిగి వాటిని తెరిచి నడిపిస్తున్నారని అందుకు అధికారులు కుమ్మక్కై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమేనని తెలుస్తోంది. ప్రైవేట్ ఆసుపత్రుల దందాను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అనుమతి లేని ఆసుపత్రులను మూసివేయడం, నిబంధనలు కఠినంగా అమలు చేయడం, అధిక వసూళ్లపై నియంత్రణ తీసుకురావడం వంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.వైద్య రంగంలో నియంత్రణ లేకపోతే ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ప్రాణాలను కాపాడాల్సిన ఆసుపత్రులు ఇప్పుడు ద్రప్రాణాలతో వ్యాపారం చేస్తున్నాయా అనే ప్రశ్న కలగక మానదు. ఖమ్మంలో కార్పొరేట్ వైద్యంపై పెరుగుతున్న ఈ వివాదం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతోంది. ప్రైవేట్ ఆసుపత్రుల దందాను కట్టడి చేయడానికి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, వైద్య చార్జీల నియంత్రణ, అవసరం లేని టెస్టులపై విచారణ, ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు, రోగుల హక్కుల పరిరక్షణకు తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైద్యం సేవగా ఉండాలే తప్పా వ్యాపారంగా మారకూడదని ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థినుల ప్రభంజనం

**హర్షం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపల్ టి సంగీత సిబ్బంది**

అశ్వారావుపేట ఏప్రిల్ 12 (నేటి శుభోదయ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ఇంటర్మీడియట్ ఫలితాల్లో అశ్వా రావుపేటలోని తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ గురుకుల బాలికల కళా శాల విద్యార్థినులు రికార్డు స్థాయి మార్కులతో సంచలనం సృష్టించా రు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలను సాధించి, రాష్ట్ర స్థా యి ర్యాంకులతో తమ ప్రతిభను చాటుకున్నారు.

### రాష్ట్ర స్థాయిలో మెరిసిన ఆణిముత్యాలు

ఈ ఫలితాల్లో కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి కళాశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు:ఎస్. ఉష బైపిసి ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి 4వ ర్యాంకును కైవసం చేసు కుం ది. ఆర్. అపర్ణ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి 6వ ర్యాంకును దక్కించుకుంది.

### విభాగాల వారీగా టాపర్లు

ద్వితీయ మరియు ప్రథమ సంవ త్సరం విద్యార్థినులు పోటాపోటీగా మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం



ఎంపీసీలో అపర్ణ (991) ప్రథమ స్థానంలో నిలవగా, వి. శ్రావ్య (983) ద్వితీయ స్థానం లో నిలిచింది. ద్వితీయ సంవ త్స రం బైపిసి లో ఉష (992) ప్రథమ స్థానంలో నిలవగా, పి. వాణి (985) ద్వితీయ స్థానంలో నిలి చింది. ప్రథమ సంవత్సరం ఎంపీ సీలో ఎం. సంజన (461/470) ప్రథమ, ఆర్. నవ్య (458/470) ద్వితీయ స్థానం సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో ఎం. వర్షిత (436/440) ప్రథమ, బి. షైమని (420/440) ద్వితీయ స్థానంలో నిలిచారు.

### మెరుగైన ఉత్తీర్ణత శాతం

మొత్తం ఫలితాలను విశ్లేషిస్తే, ద్వితీయ సంవత్సరంలో 92 శాతం, ప్రథమ సంవత్సరంలో 82 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో 18 మంది విద్యార్థినులు 900 పైచిలుకు మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరంలో 21 మంది విద్యార్థులు 400 పైచిలుకు మార్కులు సాధించడం విశేషం.

### అభినందనల జల్లు

విద్యార్థినుల అద్భుత ప్రతిభపై పట్టణ ప్రముఖులు, విద్యావేత్తలు ప్రశంసలు కురిపిస్తున్నారు. కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల విజయానికి నిరంతరం కృషి చేసిన ప్రిన్సిపాల్ టి. సంగీత ను, అధ్యాపక బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి.

# ఇంటర్ ఫలితాల్లో వికేడివిఎస్ రాజు జూనియర్ కళాశాల విజయదుందుభి

### ప్రిన్సిపాల్ వెలుగోటి శేషుబాబు

అశ్వారావుపేట ఏప్రిల్ 12 (నేటి శుభోదయ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ఇంటర్మీడియట్ ఫలితాల్లో అశ్వా రావుపేటలోని ప్రఖ్యాత వి.కె.డి వి.ఎస్ రాజు జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కన బరిచి, రాష్ట్ర స్థాయి ర్యాంకులతో కళాశాల కీర్తిని మరోసారి చాటిచె ప్పారు. నాణ్యమైన విద్యతో పాటు అత్యంత క్రమశిక్షణకు మారుపేరు గా నిలిచిన ఈ కళాశాల, ఈ ఏడా ది ఫలితాల్లోనూ తన ఆధిపత్యా న్ని నిలబెట్టుకుంది.

### రాష్ట్ర స్థాయి లో మెరిసిన మేటి విద్యార్థులు

ద్వితీయ మరియు ప్రథమ సంవ త్సరం ఫలితాల్లో విద్యార్థులు రికా ర్డు స్థాయి మార్కులతో సంచలనం సృష్టించారు: ద్వితీయ సంవత్స రంలో తోట గీతాంజలి ఎంపీసీ 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించి అత్యున్నత ప్రతిభ కనబరిచింది. బెండలం సాయి శరణ్య ఎంపీసీ లో 993 మార్కులతో విజయకేతనం ఎగురవేసింది. అజ్మీర రజిత బైపీసీలో 993 మార్కులతో సత్తా చాటింది. మట్టే శుభశ్రీ నిష్మిత బైపీసీలో 993 మార్కులు సాధించి కళాశాల పేరును నిలబెట్టింది.




### ప్రథమ సంవత్సరంలో

శెట్టిపల్లి మోక్షిత ఎంపీసీలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. మల్లిశెట్టి ధన తేజశ్రీ బైపీసీలో 440 మార్కులకు గాను 438 మార్కులతో టాపర్‌గా నిలిచింది.

### అభినందనల జల్లు

ఈ అద్భుత విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ వెలుగోటి శేషుబాబు గారు స్పందిస్తూ విద్యార్థుల కఠోర శ్రమ, అధ్యాపకుల అంకితభావం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఉన్నతమైన బోధనా పద్ధతులతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ప్రిన్సిపాల్ శేషుబాబును, అధ్యాపక బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు మరియు విద్యావేత్తలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. అశ్వారావుపేటలో విద్యారంగంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును వి.కె.డి.వి.ఎస్ రాజు జూనియర్ కళాశాల మరోసారి సుస్థిరం చేసుకుంది.

# "వెక్టార్ " విద్యార్థుల హవా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 12 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలోని వెక్టార్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగానే ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులు విరివిగా సాధించి విజయఢంకా మోగించారు.మొదటి సంవత్సరం ఎంపిసి ఫలితాల్లో జొర్రీగల సాత్విక్ 470 మార్కులకు గాను 468 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాంధించగా,బుట్టు హేమశ్రీ 470 మార్కులకు గాను 467మార్కులు,జి.వీణ,సూర్యవంశి 470 మార్కులకు గాను 466 మార్కులు,భానుశ్రీ,మణిరాజ్, రక్షిత,శర్వాణి ఈ నలుగురు 470 కి గాను 465 మార్కులు సాధించారు.ఇలా 43 మంది విద్యార్థులు 460 కి పైగా మార్కులు సాధించారు.బైపిసి మొదటి సంవత్సరంలో బండి శరత్ చంద్రిక 440 మార్కులకు గాను 437 మార్కులలతో రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించారు.ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీలో ఎస్.మనస్విని 1000 మార్కులకు గాను 991 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించగా, 989 మార్కులతో జి.శ్రీనిధి,988 మార్కులతో నలుగురు వంశి,యశ్వంత్,సమిత్ కుమార్,మోర శ్రీవాస్తవలు ప్రతిభ చాటారని మధుసూదన్ జోషీ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ఛైర్మెన్ మధు సూధన్ జోషి,డైరెక్టర్లు సంగం సంతోష్,గజానక్,కార్తిక్ విద్యార్థులను సన్మానించారు.

# బిఆర్ ఎస్ గ్రామ కార్యదర్శిగా కోటేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: మంచుకొండ గ్రామంలోలి బిఆర్ఎస్ పార్టీ మండల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వి.వి. పాలెం గ్రామానికి చెందిన ఆనంగుల కోటేశ్వరరావుని బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా మండల పార్టీ అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్ ప్రకటించడం జరిగింది. గతంలో ఉన్న కార్యదర్శి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున అతనిని తొలగించడం జరిగింది. కొత్తగా నియమించిన ఆనంగుల కోటేశ్వరరావు మాట్లాడుతూ తనపై పార్టీ అధిష్టానం పెట్టిన బాధ్యతను నేను నిర్వర్తిస్తానని పార్టీ బలోపేతానికి నా శక్తి మేరకు కృషి చేస్తానని, నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను నాకు అప్పగించినందుకు మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ కి, మండల ప్రెసిడెంట్ వీరు నాయక్ కి, పి ఏ రవికిరణ కి గ్రామ శాఖ అధ్యక్షులు తోలుపునూరి దానయ్య కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని తెలిపారు.

# పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వనమా, కొండబాల



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలుగుదేశం పార్టీ నాయకులు రావెళ్ల అనంతరామయ్య సతీమణి లక్ష్మీ మరణించారు. ఈ విషయం తెలిసి వారి స్వగృహం కవిరాజ్ నగర్లో వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన తెలుగుదేశం జిల్లా నాయకులు వనమా వాసు, కొండబాల కరుణాకర్ , గడిపూడి వెంకటేశ్వరరావు , పాలడుగు క్రిష్ణప్రసాద్ , కర్ణాటి అశ్వనీకుమార్ మల్లెంపాటి లహరిన్ తదితరులు ఉన్నారు.

# కష్టాల కడలిలో విరిసిన విద్యా కుసుమం

**తండ్రి లేకపోయినా బైపీసీలో పావని ప్రభంజనం**

**కూలి పనులు చేస్తూ చదివిస్తు న్న తల్లి.. 1000కి 956 మార్కు లతో సత్తా చాటిన కుమార్తె**



అశ్వారావుపేట ఏప్రిల్ 12 (నేటి శుభోదయ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం నిరుపేద కుటుంబం, తోడుగా ఉం డాల్సిన తండ్రి అకాల మరణం.. చుట్టూ అలుముకున్న చీకట్లు. కానీ ఆ బాలిక గుండె నిండా ఏదైనా సా ధించాలనే పట్టుదల, తనను చది వించేందుకు తల్లి పడుతున్న కష్టం కళ్లముందు కదలాడింది.అదే ఆమె ను లక్ష్యం వైపు నడిపించింది. ఇం టర్మీడియట్ ఫలితాల్లో భద్రాచలం ఎంజేపీటీ (వీజీూ) గురుకుల కళా శాల విద్యార్థిని, అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామాని కి చెందిన జుజ్జురి పావని శ్రీ అద్భు త ప్రతిభ కనబరిచింది.వివరాల్లోకి వెళ్తే..అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామానికి చెందిన జుజ్జురి శ్రీనివాసరావు (లేటు), విజ య దంపతుల పెద్ద కుమార్తె పావ ని శ్రీ. తండ్రి మరణంతో ఆ కుటుం బం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడిం ది. అయినప్పటికీ, తన కుమార్తె చదువుకు పేదరికం అడ్డుకాకూడ దని తల్లి విజయ కూలి పనులు చేస్తూ పావనిని చదివిస్తోంది. తల్లి కష్టాన్ని గుర్తించిన పావని, బైపీసీ (దీఱ్రా.జ) ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గానూ 956 మార్కులు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది.తల్లి కష్టానికి ప్రతిఫలం: నాన్న లేని లోటు ఉ న్నా, అమ్మ పడుతున్న శ్రమను చూసి ఎలాగైనా మంచి మార్కులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా ను. గురుకుల కళాశాల ఉపాధ్యా యుల ప్రోత్సాహం, అమ్మ ఇచ్చిన ధైర్యంతోనే ఈ మార్కులు సాధిం చాను" అని పావని శ్రీ భావోద్వేగం తో తెలిపింది. తండ్రి లేకపోయినా, పేదరికాన్ని జయించి పావని సాధిం చిన ఈ విజయం అటు కళాశాల విద్యార్థులకు, ఇటు గ్రామస్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.గ్రామ పెద్దలు మరియు కళాశాల సిబ్బంది పావని శ్రీని, ఆమె తల్లి విజయను ప్రత్యేకంగా అభినం దించారు.

# డాక్టర్ అన్నా బహు సాఠే విగ్రహావిష్కరణ

**సామాజిక విప్లవకారుల స్ఫూర్తిని కొనసాగిద్దాం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 12 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలోని చంద్రశేఖర్ కాలనీ చౌరస్తాలో ఆదివారం నాడు డాక్టర్ అన్నా బహు సాఠే విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్,నాయకులు పిడమర్తి రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు మెంబర్లు,కౌన్సిలర్లను,కార్పొరేటర్లను ఘనంగా సన్మానించారు. మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.... డాక్టర్ అన్నా బహు సాఠే కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదు,ఆయన అణగారిన వర్గాల గొంతుక. తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయం జరగాలన్నదే మన ప్రభుత్వ సంకల్పం. నిజామాబాద్ జిల్లా అభివృద్ధిలో మాదిగ సోదరుల పాత్ర మరువలేనిది. ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల ప్రతినిధులే కీలకం. ఇవాళ సన్మానం పొందిన ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో,వార్డుల్లో అంబేద్కర్,సాఠే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని,ప్రభుత్వం ఎప్పుడూ మీ వెంటే ఉంటుంది అని ఆయన అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ....సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుల విగ్రహాలను ప్రతిష్ఠించుకోవడం మన బాధ్యత. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బహుజన పక్షపాతిగానే ఉంటుంది. ఇవాళ ఇక్కడ ఇంతమంది మాదిగ ప్రజాప్రతినిధులను సన్మానించుకోవడం గర్వకారణం. రాజకీయాల్లో ఎదిగిన మాదిగ సోదరులు తమ అధికారాన్ని పేదల సంక్షేమం కోసం ఉపయోగించాలి. బలహీన వర్గాల సాధికారత కోసమే ఇవాళ కులగణన వంటి కీలక నిర్ణయాలను మనం ముందుకు తీసుకెళ్తున్నాం అని ఆయన అన్నారు. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.... సాఠే విగ్రహం మనకు నిరంతరం పోరాట పటిమను గుర్తుచేస్తుంది. ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గం నుంచి గెలుపొందిన సర్పంచులు,కౌన్సిలర్లు తమ ప్రాంత అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలి. దళిత సమాజం ఆర్థికంగా,రాజకీయంగా ఎదిగినప్పుడే నిజమైన సామాజిక మార్పు సాధ్యం. నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందేలా చూడటమే మన లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్ ఎస్ సి సిజిఎల్ లో ట్రాన్స్కో సీఐ కుమారుడికి ఆల్ ఇండియా 102వ ర్యాంక్.. కష్టానికి ఫలితం

**ఆల్ ఇండియా 102వ ర్యాంక్ సాధించిన ప్రణయ్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 12 నేటి శుభోదయ :జాతీయ స్థాయిలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించిన ఎస్ ఎస్ సి సిజిఎల్ పరీక్షలో నిజామాబాద్ ట్రాన్స్కో విజిలెన్స్ సీఐ జక్కుల శంకర్‌రావు పెద్ద కుమారుడు ప్రణయ్ ప్రతిభ చాటాడు. ఆల్ ఇండియా స్థాయిలో 102వ ర్యాంక్ సాధించి కస్టమ్స్ ఇన్స్పెక్టర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ప్రణయ్ తండ్రి శంకర్‌రావు స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఇల్లెందు మండలం లలితపురం గ్రామం. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ప్రణయ్ తన కృషి,పట్టుదలతో ఈ విజయాన్ని సాధించాడు. ఇంతకుముందు కూడా ప్రణయ్ ఎస్ ఎస్ సి ద్వారా పోస్టల్ విభాగం సహా వివిధ బ్యాంకుల్లో మొత్తం 6 ప్రభుత్వ ఉద్యోగాలను సంపాదించడం విశేషం. తాజా ఫలితాల్లో జాతీయ స్థాయిలో 102వ ర్యాంక్ సాధించడం అతని ప్రతిభకు నిదర్శనం. ప్రణయ్ సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు,స్నేహితులు,స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అతను యువతకు ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు.



# ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగుతాయి : నెతన్యాహు

అలెప్పో: ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగుతాయని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అన్నారు. ఇంకా చేయాల్సింది చాలా ఉందని నెతన్యాహు ఒక వీడియో సందేశంలో తెలిపారు. ప్రత్యక్ష శాంతి చర్చలు ప్రారంభించేందుకు లెబనాన్ ఇటీవలి వారాల్లో వివిధ పక్షాలతో సంప్రదింపులు జరిపిందని కూడా నెతన్యాహు వెల్లడించారు. పోరాటం ఇంకా ముగియలేదని బెంజమిన్ నెతన్యాహు శనివారం రాత్రి అన్నారు. “వారు మమ్మల్ని ఉక్కిరిబిక్కిరి చేయాలనుకున్నారు, ఇప్పుడు మేము వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాము,” అని ఇరాన్ మరియు దాని మిత్రదేశాల ప్రకటనలను ఉద్దేశిస్తూ నెతన్యాహు వ్యాఖ్యానించారు. ఇరాన్ వద్ద ఉన్న సుసంపన్నం చేసిన యురేనియంను తొలగించాలని కూడా నెతన్యాహు డిమాండ్ చేశారు. చర్చలకు ముందస్తు షరతుగా హిజ్బుల్లాను నిరాయుధపరచాలని, ఈ ఒప్పందం తరతరాలుగా నిలిచి ఉండే నిజమైన శాంతి ఒప్పందంగా ఉండాలని డిమాండ్ చేశారు.

# యుపిలో 2.04 కోట్ల ఓట్లు తొలగింపు



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (ఎస్ఐఆర్. 2.0) ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాల్లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో 2.04 కోట్ల పేర్లు తొలగించడంతో రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 13.39 కోట్లకు తగ్గింది. ఇది సవరింపు ప్రక్రియకు ముందు ఉన్న 15.44 కోట్లతో పోలిస్తే సుమారు 13.24% తగ్గుదలగా నమోదైంది. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జరిగిన ఎస్ఐఆర్ రెండో దశలో మొత్తం 5.38 కోట్లకు పైగా ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయి. ఇది మొత్తం ఓటర్లలో 10.56% తగ్గుదలగా నిలిచింది. ఉత్తర ప్రదేశ్‌లోనే అత్యధికంగా 2.04 కోట్ల తొలగింపులు జరగగా, పశ్చిమ బెంగాల్‌లో సుమారు 91 లక్షల పేర్లు తొలగించబడ్డాయి. శాతం పరంగా చూస్తే అండమాన్ ఽ నికోబార్ దీవుల్లో 16.9% తగ్గుదలతో అగ్రస్థానం ఉండగా, ఉత్తర ప్రదేశ్ మరియు గుజరాత్ రాష్ట్రాల్లో సుమారు 13% తగ్గుదల నమోదైంది. ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో వరుసగా 12% మరియు 11.5% తొలగింపులు నమోదయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఇది 11.7% కాగా, కేరళలో కేవలం 2.7% మాత్రమే తగ్గుదల కనిపించింది. ఎస్ఐఆర్ 2.0 ప్రకారం ఈ తొలగింపులకు ప్రధాన కారణాలుగా 1.46 కోట్ల మంది ఓటర్లు మరణించినట్లు గుర్తించడం, 4.6 కోట్లకు పైగా నివాసం మారడం, 44 లక్షల మంది ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాల్లో నమోదు కావడం వంటి అంశాలు పేర్కొన్నారు. తొలగింపుల్లో అధిక భాగం పట్టణ ప్రాంతాల్లోనే నమోదవగా, గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన (ఎఎస్డీ) వర్గాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నారు. ఉత్తర ప్రదేశ్ తుది జాబితాలో ప్రస్తుతం 13.39 కోట్ల మంది ఓటర్లు ఉండగా, అందులో 7.3 కోట్ల మంది పురుషులు, 6.09 కోట్ల మంది మహిళలు, 4,206 మంది తృతీయ లింగ ఓటర్లు ఉన్నారు. అలాగే 18--19 ఏళ్ల వయస్సు గల 17 లక్షల కొత్త ఓటర్లు జాబితాలో చేరారు. జనవరిలో విడుదలైన ముసాయిదా జాబితాలో 2.89 కోట్ల పేర్లు తొలగించడంతో భారీ తగ్గుదల కనిపించినప్పటికీ, ప్రజల అభ్యంతరాలు, ఫిర్యాదుల మేరకు 84.28 లక్షల పేర్లు తిరిగి చేర్చడంతో తుది తగ్గుదల కొంత తగ్గింది. అయితే సాంకేతిక సమస్యలు కూడా వెలుగుచూశాయి. సుమారు 1.04 కోట్ల మంది ఓటర్ల వివరాలు పాత జాబితాలతో సరిపోలకపోవడం, 2.22 కోట్ల కేసుల్లో పత్రాల తనిఖీలో తార్కిక వ్యత్యాసాలు గుర్తించడం జరిగింది. పశ్చిమ బెంగాల్‌లో 2002 నాటి జాబితాలతో అనుసంధానం లేకపోవడం వల్ల సుమారు 27 లక్షల మంది ఓటర్లు అగమ్యగోచరంగా ఉన్నారు. ఈ ప్రక్రియ దేశవ్యాప్తంగా వివాదాస్పదంగా మారింది. రెండో దశపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో మైక్రో అబ్జర్వర్లు, ధృవీకరణ ప్రక్రియలతో ఇది మరింత సంక్లిష్టమైంది. ఉత్తర ప్రదేశ్‌లో ప్రక్రియ పూర్తి చేయడంలో ఆలస్యం జరిగి, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, విచారణలు పూర్తి కాకముందే గడువులు నాలుగు సార్లు పొడిగించాల్సి వచ్చింది. మొత్తం మీద, భారీ స్థాయిలో ఓటర్ల తొలగింపులు, సాంకేతిక లోపాలు, న్యాయపరమైన వివాదాలు ఎన్నికల ప్రక్రియపై చర్చలకు దారితీశాయి.

# రూ.1,856 కోట్ల నిఘా డ్రోన్ కనిపించుట లేదు

## హార్మూజ్‌పై సీక్రెట్ ఆపరేషన్ సందర్భంగా అదృశ్యం అమెరికాకు మరో భారీ ఎదురుదెబ్బ



ఇరాన్‌పై యుద్ధంలో అమెరికాకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. నావికాదళానికి చెందిన అత్యంత ఖరీదైన నిఘా డ్రోన్‌ను అగ్రరాజ్యం కోల్పోయినట్టు సమాచారం. గురువారం హార్మూజ్ జలసంధి సమీపంలో గగనతలంలో సీక్రెట్ మిషన్ సందర్భంగా ఉదంతం చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. ఎంక్యూ--4సీ ట్రైటాన్‌గా పిలిచే ఈ డ్రోన్ ఖరీదు ఏకంగా 20 కోట్ల డాలర్లు (రూ.1,856 కోట్లు) కావడం గమనార్హం. రాడార్ల నుంచి హఠాత్తుగా అదృశ్యం కావడం సంచలనాత్మకంగా మారింది. ప్రస్తుతానికి కనిపించడం లేదు. ఎంక్యూ-4సీ ప్రమాదవశాత్తూ డ్రోన్ కూలిపోయిందా? లేక ఇరాన్ సైన్యం కూల్చివేసిందా? అనేది నిర్ధారణ కాలేదు. ఈ నిఘా డ్రోన్‌ను 2018లో అమెరికా సైన్యంలో ప్రవేశపెట్టారు. యుద్ధంలో కోల్పోవడం ఇదే మొదటిసారి. పశ్చిమాసియా యుద్ధంలో అమెరికా ఇప్పటికే భారీగా నష్టపోయింది. ఎఫ్--15ఇ, ఎ--10 వంటి ఆధునిక యుద్ధ విమానాలు నేలకూలాయి. ఎంక్యూ--4సీను కోల్పోవడంతో ఆ నష్టం మరింత పెరుగుతోంది. తొమ్మిది ఎంక్యూ--9 రీపర్ డ్రోన్లను కూడా అమెరికా నష్టపోయింది. మొత్తానికి పశ్చిమాసియా యుద్ధం అమెరికాకు అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిపోయింది.



### డ్రోన్ నుంచి అత్యవసర సంకేతం

ఎంక్యూ-4సీ డ్రోన్ ఆచూకీ కోసం అమెరికా సైన్యం గాలిస్తున్నప్పటికీ ఆశించిన ఫలితం కనిపించడం లేదు. హార్మూజ్ జలసంధిపై మూడు గంటల మిషన్ తర్వాత ఈ డ్రోన్ ఇటలీ దేశం సిగోనెల్లాలోని తన స్థావరానికి తిరిగి వస్తుండగా కనిపించకుండా పోయింది. అదృశ్యమయ్యే ముందు అత్యంత వేగంగా కిందికి దిగినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ డేటా చూపుతోంది. కేవలం కొన్ని సెకండ్ల వ్యవధిలోనే 50 వేల అడుగుల ఎత్తు నుంచి 10 వేల అడుగుల ఎత్తుకు దిగినట్లు చెబుతోంది. అత్యంత అధునాతనమైన మానవరహిత నిఘా డ్రోన్లలో ఒకటైన ఎంక్యూ-4సీ ట్రైటాన్ తొలుత సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించి ఆకస్మికంగా ఇరాన్ వైపు మళ్లింది. రాడార్ నుంచి అదృశ్యమయ్యే ముందు 7700 అనే కోడ్‌ను పంపించింది. ఇది ఒక అత్యవసర సంకేతం. అయితే, ఆ అత్యవసర పరిస్థితి ఏమిటన్నదానిపై ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. అసలు హార్మూజ్ గగనతలంలోకి నిఘా డ్రోన్ ఎందుకు వెళ్లిందన్నది తెలియరాలేదు. పర్షియల్ గల్ఫ్ చుట్టుపక్కల పర్యవేక్షణ కోసం అమెరికా నావికాదళం గత నెల రోజులుగా ఎంక్యూ-4సీ ట్రైటాన్‌ను ఉపయోగిస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందానికి ఒకరోజు ముందు ఈ నెల 7వ తేదీన ఈ డ్రోన్ ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్‌పై చక్కర్లు కొట్టిందని చెబుతున్నారు. గతవారం ఎఫ్--15ఇ ఫైటర్ జెట్‌ను ఇరాన్ కూల్చివేసిన తర్వాత సహాయక చర్యల్లో డ్రోన్ పాలుపంచుకుంది. ఇది సాధారణ డ్రోన్ కాదు. సుదీర్ఘ కాలంపాటు సముద్ర నిఘా, పర్యవేక్షణ కోసం రూపొందించారు. 24 గంటలపాటు గాల్లో ఆగకుండా ఎగరగలదు. అమెరికా సైన్యానికి తురుపుముక్క లాంటి డ్రోన్ అదృశ్యం కావడం, ఇప్పటికీ ఆచూకీ లేకపోవడం మిస్టరీగా మారింది.

# బెంగాలీలను మైనార్టీలు కానివ్వం

**అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి అమలు చేస్తాం**

**బుజ్జగింపు రాజకీయాలను అంతం చేస్తాం..**

**ఓటు బ్యాంకు రాజకీయాలను సహించే ప్రసక్తే లేదు**

**చొరబాటుదార్లు తట్టాబుట్టా సర్దుకొని వెళ్లిపోవాల్సిందే**

**ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ స్పష్టీకరణ**

జాంగీపూర్/కత్వా/కుష్మాండీ: పశ్చిమ బెంగాల్‌లో బుజ్జగింపు రాజకీయాలను అంతం చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి అమలు చేస్తామని, బెంగాల్ ప్రజలను సొంత రాష్ట్రంలో మైనార్టీలు కానివ్వబోమని తేల్చిచెప్పారు. శనివారం బెంగాల్‌లోని జాంగీపూర్, కత్వా, కుష్మాండీలో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ అసెంబ్లీ ఎన్నికలను బెంగాల్ గుర్తింపు, భవిష్యత్తు పరిరక్షణ కోసం జరుగుతున్న యుద్ధంగా అభివర్ణించారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని, చొరబాటుదార్లకు మద్దతు ఇస్తోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే చొరబాటుదార్లను బయటకు పంపిస్తామని పునరుద్ఘాటించారు. జాతీయ భద్రతే తమకు ముఖ్యమని తేల్చిచెప్పారు. అక్రమ వలసల కారణంగా బెంగాల్‌లో చాలా ప్రాంతాల్లో జనాభా నిష్పత్తి మారిపోయిందని ఆందోళన వ్యక్తంచేశారు. ‘మా, మాటీ, మనుష్’నినాదాన్ని తృణమూల్ కాంగ్రెస్ వదిలేసిందని, అధికారం నిలబెట్టుకోవడానికి చొరబాటుదార్లపై ఆధారపడుతోందని ధ్వజమెత్తారు. వారి ఓట్లతో వారి కోసం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నదే తృణమూల్ కాంగ్రెస్ ఉద్దేశమని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలను ఇకపై సహించే ప్రసక్తే లేదన్నారు. ప్రజలంతా ఏకమై ప్రభుత్వాన్ని మార్చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు వేసే ప్రతి ఓటు బీజేపీకి ఆశీర్వాదంగా మారాలని చెప్పారు. ప్రధానమంత్రి ప్రసంగం ఆయన మాటల్లోనే..



### కమ్యూనిస్టులకు కార్బన్ కాపీగా తృణమూల్

“బెంగాల్‌లో మార్పు తీసుకొస్తాం. రాష్ట్రాన్ని కాపాడుతాం. మార్పును ఎవరూ అడ్డుకోలేరు. బెంగాల్‌లో అహంకారం ప్రదర్శించిన ఎంతోమంది అడ్రస్ లేకుండాపోయారు. బ్రిటిష్ పాలకులతోపాటు కాంగ్రెస్, వామపక్షాలు గతంలో ఏమైందో చూశాం. ఇప్పుడు అదే పరిస్థితి తృణమూల్ కాంగ్రెస్‌కు ఎదురవుతుంది. బెంగాల్‌లో శ్రీరామనవమి వేడుకల్లో హింస జరిగితే మమతా బెనర్జీ ప్రభుత్వం నిందితులను కాపాడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని తేలడంతో తృణమూల్ కాంగ్రెస్ నాయకులు అది సహించలేక తప్పుడు వీడియోలు, అబద్ధాలను పోస్టు చేస్తున్నారు. అస్సాం, పుదుచ్చేరిలోనూ ఇలాంటి కుతంత్రాలు సాగించారు. అబద్ధాలను నమ్మొద్దని ప్రజలను కోరుతున్నా. ఎన్నికల్లో ఉత్సాహంగా పాలుపంచుకోవాలి. బీజేపీని గెలిపించుకోవాలి. మా, మాటీ, మనుష్ నినాదంతో అధికారంలోకి వచ్చిన తృణమూల్ కాంగ్రెస్ చివరకు కమ్యూనిస్టు పార్టీలకు కార్బన్ కాపీగా మారిపోయింది. కమ్యూనిస్టు శక్తులు, సిండికేట్లు తృణమూల్ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయి. కమ్యూనిస్టుల పాలనలో జరిగినట్లుగానే వేధింపులు, అరాచకాలు, అవినీతి అక్రమాలు కొనసాగుతున్నాయి. వామపక్ష కార్యకర్తలు ఓట్ల కోసం ప్రజలను బెదిరించేవారు. నేడు టీఎంసీ రౌడీలు సైతం అదే పని చేస్తున్నారు. అక్రమ ఆయుధా లు, డ్రగ్స్, పశువుల అక్రమ రవాణా, కట్ మనీ, కమీషన్లు.. ఇలా అన్నింటినీ తృణమూల్ కాంగ్రెస్ కాంట్రాక్టు తీసుకుంది. బీజేపీ అధికారంలోకి వచ్చాక అవినీతిపరులను కచ్చితంగా శిక్షిస్తాం. ప్రజలను వేధించినవారి కోసం జైలు తలుపులు తెరుచుకుంటాయి” అని అన్నారు.

### శరణార్థులకు భారత పౌరసత్వం

“బీజేపీ అధికారంలోకి రాగానే మతువా, నామశూద్ర వర్గాలతోపాటు ఇతర శరణార్థులకు సీఏఏ కింద భారత పౌరసత్వం కల్పించే ప్రక్రియను వేగవంతం చేస్తాం. చొరబాటుదార్లు తట్టాబుట్టా సర్దుకొని వెళ్లిపోవాల్సిందే. వారు వెనక్కి వెళ్లిపోవాల్సిన సమయం వచ్చింది. చొరబాటుదార్లను కాపాడేవారికి కూడా శిక్ష తప్పదు. బెంగాల్‌లో మా నినాదం సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ ఒక్కటే కాదు. మరొకటి కూడా ఉంది. అదే సబ్‌కా హిసాబ్. ప్రతి అరాచకవాదిని, అవినీతిపరుడిని శిక్షిస్తాం. శరణార్థులకు రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుంది. అలాగే బీజేపీ పాలనలో బెంగాల్‌ను ఉన్నత శిఖరాలకు చేరుస్తాం. ఓటింగ్‌లో మహిళల భాగస్వామ్యం అధికంగా ఉన్నచోట బీజేపీ విజయం సాధిస్తోంది. బెంగాల్‌లోనూ మహిళల ఓట్లతో అధికారంలోకి రాబోతున్నాం. ప్రజలంతా కలిసి తృణమూల్ కాంగ్రెస్ పాలనను అంతం చేయాలి. బీజేపీ పాలన వచ్చాక.. తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, సిండికేట్ల అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తాం. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. బెంగాల్‌లో అమలవుతున్న పథకాలను కొనసాగిస్తాం. వాటిని ఆపబోం”అని మోదీ స్పష్టం చేశారు.

### మహిళల భద్రతే మా ధ్యేయం

“మహిళల భద్రతకు బీజేపీ సర్కార్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో మహిళలపై లెక్కలేనన్ని నేరాలు జరిగాయి. వారిని దారుణంగా వేధించారు. మా ప్రభుత్వం వచ్చాక నేరగాళ్లను కఠినంగా శిక్షిస్తాం. పాత కేసులను మళ్లీ తెరుస్తాం. ఇది మోదీ గ్యారంటీ. మహిళల భద్రతే మా ధ్యేయం. తృణమూల్ ప్రభుత్వం ఫుట్‌బాల్ ఆటను కూడా సిండికేట్లకు అప్పగించింది. గత డిసెంబర్‌లో అర్జెంటీనా ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీ కోల్‌కతా పర్యటన సందర్భంగా గందరగోళం జరిగింది. ఆ సిగ్గుచేటైన చిత్రాలను ప్రపంచమంతా చూసింది. బెంగాల్‌లో ప్రభుత్వం అంటే సిండికేట్, సిండికేట్ అంటే ప్రభుత్వం అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. చట్టవిరుద్ధమైన పాలనకు పర్యాయపదం తృణమూల్ సర్కార్. మమతా బెనర్జీ పార్టీకి సిద్ధాంతాలు, విలువలు లేవు. అందుకే అది ఇతర రాష్ట్రాల్లో అడుగుపెట్టలేకపోయింది”అని మోదీ అన్నారు.

# ‘తొలగింపుల’ జాతర!




పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 23న జరగబోయే తొలి దశ పోలింగ్‌కు సంబంధించి తాజాగా 27 లక్షల 17 వేలమంది ఓటర్లు జాబితాల నుంచి కనుమరుగైనట్టు సోమవారం అర్ధరాత్రి దాటాక ఎన్నికల సంఘం (ఈసీ) విడుదల చేసిన తుది జాబితా వెల్లడిస్తోంది. దీంతో ఇప్పటివరకూ జాబితాల్లో పేర్లు లేనివారి సంఖ్య దాదాపు 91 లక్షలకు చేరింది. రెండో దశకు సంబంధించి తొలగింపులు కూడా కలుపుకొంటే ఇది కోటికన్నా ఎక్కువే ఉండొచ్చు. న్యాయ నిర్ణయ పరిధి (అజ్యుడికేషన్) ప్రక్రియ గత నెలలో మొదలయ్యాక ఈసీ విడుదల చేసిన అనుబంధ జాబితా ఇది. సహజంగానే ముస్లిం మెజారిటీ ఉన్న ముర్షిదాబాద్‌లో అత్యధికుల పేర్లు తొలగించారు. అక్కడ అజ్యుడికేషన్ పరిధిలోకెళ్లిన 11,01,145 మందిలో 4,55,137 మంది అనర్హులుగా తేలారు. ‘స్వచ్ఛమైన’ జాబితాతోనే ఎన్నికలు నిర్వహించాలన్న దృఢ నిశ్చయంతోనే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)కు శ్రీకారం చుట్టామని బిహార్‌లో ఏరివేతలు మొదలెట్టినప్పుడే ఈసీ చెప్పింది. ఉద్దేశం మంచిదే కావొచ్చు. కానీ బిహార్ అనుభవం తర్వాతైనా ఆ ప్రక్రియకు పట్టే సమయంపై అంచనా ఉండాలి. అది లేకపోబట్టే లక్షలాదిమంది ఓటర్లు ఈసారి ఓటింగ్‌కు దూరం కాబోతున్నారు. వారి అప్పీళ్లపై ట్రిబ్యునళ్ల విచారణ జరుగు తోంది. వారిలో విశ్వసనీయమైన ఓటర్లుగా నిర్ధారణయ్యేవారు కూడా ఉండొచ్చు. కానీ 2031 అసెంబ్లీ ఎన్నికలకు తప్ప వారు ఓట్లేయటం సాధ్యపడదు. న్యాయ నిర్ణయ ప్రక్రియకు సమయం పడుతుంది గనుక అంతవరకూ ఓటర్ల జాబితాలను ఆపటం సాధ్యపడదని సోమవారం సుప్రీంకోర్టు చెప్పటంతో అలాంటి ఓటర్లకు ప్రస్తుతానికి తలుపులు మూసుకుపోయాయి. ఈ నెల 23న పోలింగ్ జరగబోయే 152 నియోజక వర్గాలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితా సోమవారం విడుదలైంది. 29న రెండో దశలో 142 నియోజకవర్గాల్లో జరగబోయే పోలింగ్‌కు సంబంధించిన జాబితా బుధవారం అర్ధరాత్రి విడుదలవుతుంది. వ్యవధి తక్కువున్న తరుణంలో సుదీర్ఘ సమయం పట్టే ఇంత పెద్ద ప్రక్రియను ఒక అంచనా లేకుండా ఈసీ చేపట్టడాన్ని ధర్మాసనం తప్పుబట్టకపోవచ్చు గానీ, సాధారణ పౌరుల దృష్టిలో ఈసీది దోషమే అవుతుంది. ఎందుకంటే వారు బాధితులు. నిజానికి బిహార్ ‘సర్’ బెంగాల్‌తో పోలిస్తే ఎంతో మెరుగు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే తొలగింపులు పూర్తికావటం వల్ల ఫామ్--6 ద్వారా తిరిగి జాబితాలోకెక్కడానికి చాలామందికి అవకాశం వచ్చింది. బెంగాల్‌లో ఆ అదృష్టం దక్కలేదు. తమ పేరుందనుకునే లోగానే ఎవరో ఫామ్--7 కింద ఫిర్యాదు చేశారన్న కారణంతో ఓటర్లకు తాఖీదులు పోయాయి. పనులన్నీ మానుకుని కార్యాలయాల చుట్టూ తిరిగి అవసరమైన పత్రాలు తీసుకెళ్లినా సమస్య పరిష్కారం అనుమానమే. నిబంధనల ప్రకారం 2002 రికార్డులతో లింక్ లేని (అన్‌మ్యాప్డ్) సంగతి బయటపడినా, పేర్లలో అక్షర క్రమంలో స్వల్ప తేడాలొచ్చినా అనర్హులుగా జమవేయటం పెను సమస్యగా మారింది. తాజా జాబితాలో పేర్లు లేని వారిలో అనేకులు అడిగిన పత్రాలన్నీ ఇచ్చినా ఫలితం లేకపోయిందని బావురు మంటున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పెద్దయెత్తున అందజేసే ఫామ్--7 పత్రాలను తీసుకుని, వాటి ఆధారంగా తొలగింపులు చేపడుతున్నారన్న ఆరోపణలు వాస్తవం అనటానికి ఒక బీజేపీ నాయకురాలి పేరిట దాఖలైన ఫిర్యాదులే తార్కాణం. ఆ సంగతే తనకు తెలియదని ఆమె చెప్పటం గమనించదగ్గ అంశం. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారి సమస్య ఎన్నికల్లో ఓటేయలేకపోవటం మాత్రమే అయితే ఎవరూ పెద్దగా పట్టించుకునేవారు కాదు. రెండేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన దొంగ ఓటర్ల జాతర మాదిరి ఉదంతాల్లో తప్ప చాలా సందర్భాల్లో పోలింగ్ 65 శాతానికి మించదు. కానీ ఈ ‘సర్’ వల్ల గల్లంతైన వారికి భవిష్యత్తులో కష్టాలు చుట్టుముడతాయి. వారి పౌరసత్వమే సంశయాస్పదంగా మారి దేశం నుంచి గెంటేసే ప్రమాదం ఏర్పడుతుంది. బెంగాల్‌లో పార్టీల మధ్య ఉన్న కలహాలు సాధారణ ఓటర్ల భవితవ్యాన్ని అగమ్యగోచరం చేస్తున్నాయి. ఈసీ సక్రమంగా వ్యవహ రించివుంటే, ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ఈ ప్రక్రియ పూర్తయ్యేలా ఏర్పాట్లు చేసుకుంటే సమస్యలు తలెత్తేవి కాదు. ఆ సంస్థ చేతగానితనం సామాన్యుల బతుకుల్ని అయోమయంలోకి నెట్టింది.

నేటి శుభోదయ
సోమవారం - 13 - ఏప్రిల్ - 2026

# హంగామా..ఆర్భాటం లేని తెలుగు హీరోయిన్!



హీరోయిన్లు అయ్యారంటే? వాళ్ల బ్యాక్ గ్రౌండ్ స్ట్రాంగ్ గానే ఉంటుంది. ఆ మాత్రం సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి రారుబిజినెస్ మెన్ కుమార్తెలు..ఆర్మీ ఆఫీసర్ల కూతుళ్లు..రాజకీయ నాయకుల కూతుళ్లు కనిపిస్తుంటారు. దాదాపు అంతా హైఫై ఫ్యామిలీ నుంచి వచ్చిన వారే ఉంటారు. వారి కెరీర్ ఎలా ఉండాలి? అన్నది స్కూల్ డేస్ లోనే డిసైడ్ అయిపోతుంది. అందుకు తగ్గట్టు ప్రణాళిక సిద్ధం చేసుకుని తాము అనుకున్న రంగంవైపు వెళ్తుంటారు.అలాంటి కుటుంబాల నుంచి వచ్చిన వారంతా దాదాపు గోల్డ్ స్పూన్ అన్నట్లే ఉంటారు. చిన్నప్పటి నుంచి కష్టాలనేవి లేకుండా పెరుగుతారు.

**శ్రీలీల వాళ్లకి భిన్నంగా:**

కార్పోరేట్ స్కూల్స్.. కాలేజీల్లో చదువులు ముగిస్తారు. అటుపై మోడలింగ్, యాడ్స్ అంటూ మెల్లగా సినిమాల్లోకి వస్తారు. నటిగా సక్సెస్ అవుతారా? లేదా? అన్నది తర్వాత సంగతి. హీరోయిన్ గా మ్యాకప్ వేసుకోవడం మాత్రం తప్పనిసరి. దాదాపు నార్త్ సహా సౌత్ లో తమిళ నాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే వారు ఎక్కువగా కనిపిస్తుంటారు. ఆ ప్రాంతాల నుంచి హీరోయిన్లగా దిగుమతి అయ్యేవారు..ప్రత్యేకించి నార్త్ నుంచి వచ్చే వారు కాస్త ఆర్భాటంగానే కనిపిస్తారు. కానీ తెలుగు హీరోయిన్ శ్రీలీల మాత్రం అలాంటి వారికి భిన్నం అంటుంది.

**నలుగురిలో కలిసే నటి:**

చిన్నప్పటి నుంచి తాను ఎలాంటి కష్టాలు.. సమస్యలు..ఇబ్బందులు లేకుండా పెరిగినా? గోల్డ్ స్పూన్ లా ఉండటం మాత్రం తనకు ఎంత మాత్రం నచ్చదంది. చాలా సింపుల్ గా లైఫ్ లీడ్ చేయడం ఇష్టమంది. హంగామా, ఆర్భాటం చేయడం...ఇంగ్లీష్ లో పుట్టి పెరిగిన అమ్మాయిలా రకరకాల స్లాంగ్స్ లో మాట్లాడటం ఇలాంటివి చేయడం తనకు నచ్చవంది. ఇంట్లో సాధారణ తెలుగు అమ్మాయిలా ఉంటానంది. తల్లిదండ్రులతో నడుచుకునే విధానం గానీ...ఇతర కుటుంబ సభ్యులతో మెలిగే విధానం అంతా చాలా సింపుల్ గా ఉంటుందని తెలిపింది.

**శ్రీలీల డౌన్ టూ ఎర్త్:**

చుట్టు పక్కల వారితోనూ..తెలిసిన వారిన ఆప్యాయంగా పలకరించడం వంటివి చిన్న నాటి నుంచి తనకున్న అలవాటు గా పేర్కొంది. తానేదో సినిమా నటిని అని మూతి బిగించుకుని మూల కూర్చోవడం...బిల్డప్ లు కొట్టడం తనకు అస్సలు అలవాటు లేవంది. తానెంత సరదాగా ఉంటాను అన్నది సోషల్ మీడియాలో తన పోస్ట్ చేసిన వీడియోలు చూస్తే అర్థమవుతుందని తెలిపింది. శ్రీలీల చెప్పిందంతా అక్షర సత్యం. ఈ తెలుగు నటి ఎంతో డౌటన్ ఎర్త్ ఉంటుంది.






## ప్యారడైజ్ నుంచి కాయదు లోహర్ లుక్ విడుదల




నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాయదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కాయదు రెట్రో లుక్‌లో అలరిస్తుంది. ఇక 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ÷ూఒ÷ఎ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ స్లమ్ ఏరియా నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది.

# స్వయంభు టీజర్‌కు భారీ స్పందన




టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' ఏప్రిల్ 16న విడుదల కాబోతున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.




# థాయ్ అందాల నడుమ నైరా స్కిన్ షో



తెలుగు సినిమా 'ఆ ఒక్కడు'తో 2009లో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నైరా బెనర్జీ. మొదటి సినిమా పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. అయినా కూడా ప్రయత్నాలు ఆపలేదు. తదుపరి ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలుగు సినిమాలతో పాటు హిందీ సినిమాల్లోనూ నటించింది. కానీ అక్కడ, ఇక్కడ ఆశించిన స్థాయిలో విజయాలను దక్కించుకోలేక పోయింది. రామ్ చరణ్ హీరోగా నటించిన ఆరంజ్ సినిమాలో స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చింది. అది కూడా ఈమెకు ఆఫర్లు తెచ్చి పెట్టడంలో విఫలం అయింది. తెలుగులో ఈమె చేసిన సినిమాలు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఇప్పటికీ ఈమెకు తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు లేదని చెప్పాలి.

మలయాళం, కన్నడం, తమిళ్ భాషల సినిమాల్లోనూ ఈమెకు ఆఫర్లు వచ్చాయి. కానీ అవేవి ఈమె కెరీర్‌కి టర్న్ తీసుకు రాలేక పోయాయి. దాంతో 2017 నుంచి సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. కన్నడంలో ఈమె నటించి పులి సినిమా చివరిది. వెండి తెరకు దూరంగా ఉంటున్న నైరా బెనర్జీ బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చింది. బుల్లి తెరపై ఈమెకు మంచి స్పందన లభించింది. 2019 నుంచి బుల్లి తెరపై ఈమె సందడి కొనసాగుతోంది. హిందీ టీవీ షోలు, రియాల్టీ షో ల్లో ఈమె పాల్గొనడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఉన్నప్పటికీ ఈ అమ్మడికి అదృష్టం కలిసి రాకపోవడంతో ఇప్పటి సినిమాల్లో సక్సెస్ దక్కించుకోలేదు. కరోనా సమయం నుంచి సినిమాలకు దూరంగా ఉంటున్న ఈమెకు చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరిస్తుందని తెలుస్తోంది. అయితే సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా థాయ్‌లాండ్‌లో సెయిలింగ్‌కు వెళ్లాను అంటూ కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అక్కడి అందాలను పంచుకున్న నైరా తన అందాల విందును చేసింది. నైరా అందాలకు నెటిజన్స్ చూపు తిప్పుకోలేక పోతున్నారు. ఈ మధ్య కాలంలో నైరా బెనర్జీ సోషల్ మీడియాలో ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తోంది. అందమైన పింక్ బికినీలో ఈమె చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందమైన థాయిలాండ్‌లో అంతకు మించిన అందమైన నైరా బెనర్జీ అందాల ఆరబోత ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి. ఇంత అందంగా ఉంటే ఎలా అమ్మడు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. ఏకంగా ఆరు మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటిది ఇప్పుడు ఈ ఫోటోలతో మరోసారి ఆమె వైరల్ అవుతోంది. నైరా ఇంత అందంగా ఉన్నా సినిమా ఇండస్ట్రీలో రావాల్సిన గుర్తింపు దక్కక పోవడం నిరాశను కలిగిస్తుందని చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నాలుగు పదుల వయసుకు చేరువ అవుతున్నా కూడా ఈ అమ్మడి యొక్క అందాల జోరు మాత్రం తగ్గడం లేదు.

## సూపర్ హిట్ ఫ్రాంచైజీ

# హీరోయిన్ బిగ్ ట్విస్ట్..!




బాలీవుడ్‌లో హిట్ సినిమాల ఫ్రాంచైజీల జోరు నడుస్తోంది. ఈ మధ్య కాలంలో పలు ఫ్రాంచైజీ సినిమాలు వచ్చి పాజిటివ్ రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అందుకే ముందు ముందు రాబోతున్న ఫ్రాంచైజీ సినిమాల కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్' ఫ్రాంచైజీ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దాంతో డాన్ 3 సినిమా కోసం చాలా కాలంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. డాన్ 2 వచ్చి దశాబ్ద కాలం దాటిన నేపథ్యంలో ఈ ఫ్రాంచైజీలో మూడో పార్ట్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ మధ్య డాన్ 3 అధికారిక ప్రకటన వచ్చిన విషయం తెల్సిందే. డాన్ 3 లో షారుఖ్ ఖాన్ కాకుండా రణ్వీర్ సింగ్ నటించబోతున్నాడు. ఇప్పటికే ఆ విషయమై అధికారిక ప్రకటన వచ్చింది. అయితే సినిమాలో కీలక పాత్రలో బాలీవుడ్ స్టార్స్ పలువురు కనిపించబోతు న్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. డాన్ 3 సినిమాను ప్రకటించిన సమయంలో రణ్వీర్ సింగ్‌కు జోడీగా ముద్దుగుమ్మ కియారా అద్వానీని ఎంపిక చేయడం జరిగింది. దాదాపు ఏడాది క్రితమే టాక్స్ నడిచాయి. ఆ సమయంలో కియారా అద్వానీ డాన్ 3 లో నటించేందుకు ఆసక్తి కనబర్చింది, అంతే కాకుండా ఆ సినిమా షూటింగ్ కోసం ఎదురు చూస్తున్నట్లు సన్నిహితులతో చెబుతూ ఉండేది. డాన్ 3 షూటింగ్ ప్రారంభంలో జాప్యం జరగడంతో పాటు, కియారా అద్వానీ గర్భవతి కావడంతో సందిగ్ధం నెలకొంది. డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ నటించాలంటే సినిమా మరో ఏడాదిన్నర నుంచి రెండేళ్ల సమయం వెయిట్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే కియారా అద్వానీ ప్రస్తుతం గర్భవతి కావడంతో, ఆమె బిడ్డకు జన్మనిచ్చి, కొన్నాళ్ల విశ్రాంతి తీసుకునే వరకు వెయిట్ చేయాల్సి ఉంటుంది. అందుకే కియారా అద్వానీ స్థానంలో మరో హీరోయిన్‌ను ఎంపిక చేసే విషయమై మేకర్స్ చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ స్థానంను కృతి సనన్ భర్తీ చేసే



అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఆరంభం నుంచి ప్రారంభం కాబోతున్న డాన్ 3 షూటింగ్‌కి కియారా అద్వానీ పాల్గొనే అవకాశాలు లేవు. అందుకే ఈ సినిమాలో ఆమెకు బదులుగా బాలీవుడ్‌లో ఈ మధ్య ఫుల్ బిజీగా ఉన్న ముద్దుగుమ్మ కృతి సనన్ ని ఎంపిక చేయడం జరిగిందని తెలుస్తోంది. ఈమధ్య కాలంలో కియారా అద్వానీ పలు సినిమాలను గర్భం దాల్చడం వల్ల వదులుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాటన్నింటిలో డాన్ 3 ఖచ్చితంగా చాలా పెద్ద ప్రాజెక్ట్‌గా చెప్పుకోవాలి. వార్ 2 సినిమాతో రాబోతున్న కియారా అద్వానీకి డాన్ 3 మిస్ కావడం కెరీర్‌లోనే బిగ్ పాయింట్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి. కియారా అద్వానీ 2027 వరకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేవని ఆమె సన్నిహితులు అంటున్నారు. కియారా అద్వానీ మాత్రం ఎప్పుడు రీ ఎంట్రీ అనే విషయాన్ని క్లారిటీ ఇవ్వలేదు.

# తమ్ముడు టైటిల్ కోసం నాగార్జున పెద్దమనసు




సినీ పరిశ్రమలో సినిమా టైటిల్స్ మారడం, ఒకరి దగ్గరున్న టైటిల్ మరొకరు తీసుకోవడం చాలా సాధారణ విషయం. ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ అయిన టైటిల్‌ను అవసరమైతే రిక్వెస్ట్ ద్వారా లేదా పరస్పర అంగీకారంతో మార్పిడి చేసుకోవడం తరచూ జరుగుతూనే ఉంటుంది. అలాంటి అరుదైన, ఆసక్తికర సంఘటనల్లో ఒకటి పవన్ కళ్యాణ్ మరియు నాగార్జున మధ్య జరిగిన 'తమ్ముడు' టైటిల్ వ్యవహారం. 'తొలిప్రేమ' భారీ విజయంతో పవన్ కళ్యాణ్ కెరీర్ ఒక్కసారిగా టాప్ గేర్‌లోకి వెళ్లింది. ఆ వెంటనే దర్శకుడు అరుణ్ ప్రసాద్ తో కలిసి ఆయన చేసిన సినిమా 'తమ్ముడు'. ఈ చిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, పవన్‌ను యూత్ ఐకాన్‌గా మరింత బలపరిచింది. ముఖ్యంగా పాటలు, స్టైల్, యాక్షన్, కామెడీ అన్నీ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 'తమ్ముడు' అనే టైటిల్ మొదట నాగార్జున వద్దే ఉంది.

ఆయన, హరికృష్ణ కలిసి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ఒక సినిమా చేయాలని ప్లాన్ చేశారు. ఆ కథకు 'తమ్ముడు' అనే టైటిల్‌ను నిర్ణయించి ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ కూడా చేయించారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ సినిమా కోసం నిర్మాత శివ రామకృష్ణ ఆ టైటిల్‌ను నాగార్జునను అభ్యర్థించగా, ఆయన సానుకూలంగా స్పందించి 'తమ్ముడు' టైటిల్‌ను ఇచ్చేశారు. తరువాత నాగార్జున తన సినిమాకు 'సీతారామరాజు' అనే టైటిల్ పెట్టుకున్నారు. ఆ చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించింది. ఇదే సమయంలో పవన్ నటించిన 'తమ్ముడు' కూడా భారీ హిట్ అయింది. ఇది టాలీవుడ్‌లోని సానుకూల వాతావరణాన్ని, కళాకారుల మధ్య ఉన్న పరస్పర గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది.

# 'పుష్ప' జోడీ మరోసారి?



పుష్పరాజ్‌గా అల్లు అర్జున్... శ్రీవల్లిగా రష్మిక కలిసి 'పుష్ప' సినిమాలతో చేసిన సందడి అంతా ఇంతా కాదు. మరొకరిని ఊహించుకోలేం అనేంతగా ఆ పాత్రల్లో ఒదిగిపోయారు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకి హైలెట్‌గా నిలిచింది. విజయవంతమైన ఆ జోడీ మరోసారి తెరపై సందడి చేయనున్నట్టు సమాచారం. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ కథానాయకుడిగా ఓ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో ముగ్గురు కథానాయికలకి చోటుందని సమాచారం. ఓ కథానాయిక దీపికా పదుకొణే ఎంపికయ్యారు. మరో పాత్ర కోసం మృణాల్ ఠాకూర్ దాదాపుగా ఎంపికైనట్టు సమాచారం. మరో కథానాయికగా రష్మిక నటించనున్నట్టు సమాచారం. ఇదివరకు జాన్వీ కపూర్ పేరు వినిపించింది. అయితే చిత్రబృందం రష్మిక మందన్నతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. అన్నీ కుదిరితే ఈ జోడీ మరోసారి తెరపై సందడి చేయడం ఖాయం. అల్లు అర్జున్ – అట్లీ కలయికలో సినిమాపై రోజుకొక ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. హాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరోని ఇందులో ఓ కీలక పాత్ర కోసం సంప్రదించినట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సాగుతోంది. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న ఈ సినిమాని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.

‹Editor,Printer,Publisher,Owner By:Kotlapalli Fouziya,Printed At by M/s Fouziya Publication,Door No:26-4-1273/3
,Melapuram,Hindupur.Sri Sathya Sai district, Andrapradesh -515201, bharathreporter@gmail.com,Cell: 9059679786 RNI No.APTEL/ 2023/88573.